ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార  నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము,  మార్చి 20,  2006

12 వ శా.స. VI  స. వాల్యూం -- IV  నంబరు --5

శక సంవత్సరము - 1927,  ఫాల్గుణం - 29

## MONDAY, THE 20th MARCH, 2006

**12 L.A.  VI S. VOL-- IV No. - 5**

**29 - Phalgun, 1927 - S.E.**

#

శాసనసభ  సచివాలయము

పబ్లిక్  గార్డెన్స్

హైదరాబాదు  -  500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఇరవైమూడవరోజు )
సోమవారము, మార్చి **20, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగలప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
6. కమిటి నివేదికల సమర్పణ
7. 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పన్నెండవరోజు

    అభ్యర్థన నెం. **XXXI (31)** - పంచాయితీరాజ్,దేవాదాయ శాఖ

    అభ్యర్థన నెం. **XVII (17)** - పురపాలన, పట్టణాభివృద్ధి

    అభ్యర్థన నెం. **XXXII (32)** - గ్రామీణాభివృద్ధి

    (ప్రతిపాదించబడినవి)

8. సభా కార్యక్రమము
9. ప్రభుత్వ బిల్లులు
    1. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల మరియు సాంకేతిక విద్యా ఉద్యోగుల

       (వేతనక్రమబద్ధీకరణ)బిల్లు
    2. 2006, ఆంధ్రప్రదేశ్ పబి?క్ పరీక్షల (దురాచరణలు మరియు అనుచిత పద్ధతుల నివారణ)(సవరణ)బిల్లు

    (ప్రతిపాదించబడినవి)

10. జీరో అవర్
11. ప్రత్యేక ప్రస్తావన
12. జీరో అవర్
13. అర్జీల సమర్పణ
14. ప్రకటన
15. సభా కార్యక్రమము
16. లఘు చర్చ

    శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై (కొనసాగింపు)


-----------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Let me first read out the notices given for Adjournment Motions. I have received six notices in this regard. They are :

1. Adjournment Motion given notice of by Dr. N. Janardhana Reddy Garu and others regarding " Functioning of Micro Finance Institutions with the support of Chief Minister's Office and Ministers leading to suicides of common people."

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding " Loss of crops due to hailstorm in Telangana Districts and payment of compensation of the affected farmers."

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding " Agitation of the unemployed youth for filling up of all vacant posts in Government Departments and revival of industries."

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding " Provision of employment to the youth by the revival of sick industries, conducting DSC and implementation of Employment Guarantee Scheme."

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding " The action taken on the reports of Ramalinga Reddy Committee and Jayanthi Ghosh Commission in view of the suicides of farmers and Agricultural Workers."

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding "Implementation of Hon'ble Chief Minister's Assurances during Rajiv Nagara Bata and sanctioning of Metpalli Revenue Division."

All the Six Adjournment Motions have been Disallowed.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, 60 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి,

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, లక్షా 75 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, మైక్రో ఫైనాన్సు పేరుతో మహిళలను దగా చేస్తున్నారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు దా..... రుణాలు అని ఈనాడు పేపర్‌ను ప్రదర్శించారు)

(టి.ఆర్.ఎస్.శాసన సభ్యులు వడగళ్ల వాన వల్ల తెలంగాణా ప్రాంతంలో దెబ్బతిన్న రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని ప్లయికార్డ్స్ ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు ప్రభుత్వం వద్ద స్టేట్‌మెంటు రెడీగా వున్నది, షార్టు డిస్కషన్ పూర్తి చేయాలి.
లక్షా, 75 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దానికి డైరక్షన్ ఇవ్వమంటారా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: షార్టు డిస్కషన్‌కు సమాధానం ఇచ్చిన తరువాత, స్టేట్‌మెంటు ఇస్తారు. ఈ విధంగా అయితే డిస్కషన్ రావాలంటారు, సభకు ముందుకు వెళ్లాలి, చర్చలు ప్రారంభం అవుతాయి. ఈ రోజు చాలా ఏజెండా వున్నది. అవునండి మీరు... Kindly give notice under a different rule, I will examine it. You got different options. You have to utilize them. మార్నింగ్ అవర్ సమయం లూజ్ అయిపోతారు, మిగతా అంశాలు రాకుండా పోతావుంటాయి. ఇప్పుడు ఇస్యూ మాట్లాడడానికి అవకాశాలు ఉన్నాయి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కలిగం నుండి అంగూరు వరకు నాసిరకంగా ఉన్న ఆర్ & బి రోడ్డు

ప్రశ్న నెం .210 (5425-ఎ)

శ్రీ కె.మోహనరావు (పాతపట్నం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రూ.1.02 కోట్ల నాబార్డు నిధులతో శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలంలో ఎబి రోడ్డుకు ఆనుకొని కళింగం నుండి అంగూరు వరకు వేస్తున్న ఆర్ &బి రోడ్డు పనులు నాసిరకంగావున్నట్లు, అంచనాలలో సూచించిన నిబంధనలను అనుసరించిలేవన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామమోహనరావు)ః**

అ) లేదండీ,
ఆ) అయితే, రెండు ప్రదేశాలలో మందం విషయంలో 1.5 ఎంఎండబ్ల్యుబిఎం మేరకు తగ్గుదలవున్నట్లు ఆర్ &బి శాఖకు చెందిన నాణ్యత నియంత్రణ విభాగం గుర్తించింది. ఇందు నిమిత్తం రూ.10,523/- మొత్తాన్ని తిరిగి రాబట్టడమయింది.
ఉ.8.40

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వం స్వచ్ఛందంగా ముందుకురావాలి.

మిస్టర్ స్పీకర్: మీరు చెప్పిన అంశాలు డిస్ఎలౌ చేశాను. మీరు చర్చ కావాలంటే ఏ రూల్‌క్రింద ఏ అంశం చర్చించాలో మార్గం కూడా చూపించాను. Kindly take your seats.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): మీ డైరెక్షన్స్‌తో ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR. SPEAKER: You give me a notice under different rule, I will examine it. క్వశ్చన్ కూడా మీదే ఉన్నది. Yes, Mohanarao garu, any supplementaries?

(అంతరాయం)

శ్రీమతి పి. సుజాత (ఆచంట): మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నప్పుడు లేదా?

శ్రీ పి. కేశవ్: గవర్నమెంట్‌ను ఒక్కసారి అడగండి సర్. Are you prepared అని గవర్నమెంట్‌ను అడగండి సర్. వారు స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రొవిజన్ ఉన్నది.

MR. SPEAKER: You have provisions. Please utilise them.

శ్రీ పి. కేశవ్: స్పెషల్ మెన్షన్ అయినా ఇప్పించండి సర్.

మిస్టర్ స్పీకర్: Today I am closing the Question Hour at 10.00 clock. మీరు ఈవిధంగా చేస్తే you will be losing your time. మీరు సమయం కోల్పోతున్నారు, మాట్లాడే అవకాశాలు కోల్పోతున్నారు.

(అంతరాయం)

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం): కనీసం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సర్.

మిస్టర్ స్పీకర్: మీరు నోటీసు ఇవ్వండి. నోటీస్ ఇవ్వటానికి రూల్స్‌లో ప్రొవిజన్స్ ఉన్నాయి. అవి ఉపయోగించుకోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు లేవనెత్తిన ఈ మైక్రో ఫైనాన్స్ విషయంలో జరుగుతున్న అక్రమాలపట్ల ప్రభుత్వం కూడా తీవ్రమైన ఆందోళనలో ఉన్నది. దానిపై చర్యలు కూడా ప్రారంభించాము. ఏదిఏమైనప్పటికీ ఇది ఈనాడే వచ్చిందనే రీతిలో వారు మాట్లాడటం సరి కాదు. ఇది 20, 30 సంవత్సరాలనుండి వస్తున్నది. ఏదిఏమైనప్పటికీ as a responsible government, మీరు ఎప్పుడు సమయం ఇచ్చినా, ఏ రూపంలో దానిని డిస్కస్‌చేయటానికైనా ప్రభుత్వం తయారుగా ఉన్నది. We have no object.

MR. SPEAKER: They want a statement on that.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మీరు డైరెక్షన్ ఇస్తే స్టేట్‌మెంట్ ఇవ్వటానికి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. మోహనరావు: తమరిద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. నేను అడిగిన ప్రశ్న ఏమంటే "రూ.1.02 కోట్ల నాబార్డ్ నిధులతో శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలంలో ఎ.బి. రోడ్డుకు ఆనుకుని కళింగంనుండి అంగూరువరకు వేస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నట్లు, అంచనాలలో సూచించిన నిబంధనలను అనుసరించలేవన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా" అంటే దానికి ప్రభుత్వం సమాధానంగా "లేదండీ" అని చెప్పారు. "బి" ప్రశ్నలో " అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి" అంటే సమాధానమిస్తూ " అయితే, రెండు ప్రదేశాలలో మందం విషయంలో 1.5 ఎం.ఎం.డబ్ల్యు.బి.ఎం. మేరకు తగ్గుదల ఉన్నట్లు ఆర్ అండ్ బి శాఖకు చెందిన నాణ్యత నియంత్రణ విభాగం గుర్తించింది. ఇందు నిమిత్తం రూ.10,523 మొత్తాన్ని తిరిగి రాబట్టడమయినది" అని చెప్పారు. ముందు ప్రశ్నకు ఇచ్చే సమాధానంలో ఏమీ జరగలేదంటూ ఇక్కడేమో పదివేలు ఫైన్ వేశామంటున్నారు. ఆ రోడ్డులో పనులు ఎంత దారుణంగా జరిగాయంటే నాబార్డ్‌కు సంబంధించిన స్పెసిఫికేషన్స్ వారు పాటించలేదు. 40 ఎమ్.ఎమ్., 60 ఎమ్.ఎమ్. మెటల్‌కు బదులు 80 ఎమ్.ఎమ్. మెటల్ వేస్తున్నారు. నాబార్డ్ స్టాండర్డ్స్ పాటించని మూలంగా ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోంది. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పటికి ఏవిధమైన చర్యా తీసుకోలేదు. మా దృష్టికి రాలేదన్నవారు ఏవిధంగా ఫైన్ వేశారని అడుగుతున్నాము. ఏవిధంగా ఇది జరుగుతోంది, ఏవిధంగా పనులు జరుగుతున్నాయనేది ఆలోచించాలి. తమరిద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా నాసిరకం పనులు జరుగుతున్నాయి. రోలింగ్ సరిగా చేయటంలేదు, తడపటంలేదు. కోట్ల రూపాయల ప్రభుత్వధనం దుర్వినియోగం అవుతుంటే మేమెన్నిసార్లు రిప్రజెంటేషన్స్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వంగాని, ప్రభుత్వ అధికారులుగాని ఎటువంటి చర్య తీసుకోలేదు. ఆఖరకు పదివేలు కాంట్రాక్టర్‌పైన ఫైన్ వేశామంటే ఈ జిల్లాలో ఎంత దారుణంగా పనులు జరుగుతున్నాయో అర్థంచేసుకోవచ్చు. దీనిమీద తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఆ రోడ్డు 2 సంవత్సరాల ముందు స్టార్ట్ కాబడ్డప్పటికీ కాంట్రాక్టర్ సరిగా చేయటంలేదని ఒకటి, రెండుసార్లు కేన్సిల్ చేసినప్పటికీ మరలా ఆయనకే అప్పగించారు. నాబార్డ్‌లో ఖచ్చితమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. తారు ఎంత క్వాంటిటి వాడాలనే విషయంలో కూడా గైడ్‌లైన్స్ ఉన్నాయి. అవి పాటించటంలేదు. పొరపాటు ఎక్కడ జరిగిందంటే ఇవి హాట్ మిక్సర్ రోడ్స్. దీనిని ఎక్కడో మిక్స్‌చేసి పనిజరుగుతున్న ప్రాంతానికి తీసుకువస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ ఉండదు. వారు ఎంత తారువేస్తే అంతే. అధికారుల పర్యవేక్షణ లేదు. ఈ రోడ్డు దారుణంగా ఉన్నది. సి.ఇ.గారినో లేక మరెవరినో పంపించండి. నాబార్డ్ గైడ్‌లైన్స్ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ సొంతంగా చేస్తున్నాడు. కోటి రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. రోడ్డు ఏమాత్రం బాగోలేదు. నిబంధనలలో పేర్కొన్న దానికంటే తారు క్వాంటిటి చాలా తక్కువగా ఉంది. సి.ఇ. లెవెల్ అధికారిని పంపించి ఎంక్వైరీ చేయించండి, దానిమీద యాక్షన్ తీసుకోమని చెప్పండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, కళింగం, బత్తిలినుండి ఉంగూరు వయా ఆర్.కె.పురం రోడు o/o కిలోమీటర్స్‌నుండి 9/6 కిలోమీటర్‌వరకు, 9.6 కిలోమీటర్స్ మొత్తం నిడివిగల రోడ్డును 1999 సంవత్సరంలో జిల్లాపరిషత్ చేపట్టటం జరిగింది. ఈ రోడ్డుకు నాబార్డ్ ఆర్.ఐ.డి.ఎఫ్.-11 క్రింద 4-3-05 తేదీగల టి.ఆర్. అండ్ బి శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నంబర్.51 ద్వారా రూ.102 లక్షలు మంజూరుచేయటమైనది. డబ్ల్యు.బి.ఎమ్. లేయర్ మందం విషయంలో 16 ప్రాంతాలను తనిఖీ చేయటం జరిగింది. 6వ కిలోమీటర్ చివరలో అంటే 5/100, 5/690 వద్ద రెండు ప్రాంతాలలో మినహా మొత్తం రీచ్‌లో డబ్ల్యు.బి.ఎమ్. మందం 75 మిల్లీమీటర్స్ కంటే ఎక్కువగా ఉన్నది. 75 మిల్లీమీటర్స్‌కుగాను 6వ కిలోమీటర్‌లో సగటు మందం 73.05

మిల్లీమీటర్స్‌గా కనుగొనటం జరిగింది. అంటే 1.5 మిల్లీమీటర్స్, కొద్దిపాటి తేడా ఉన్నది. ఇందుకోసం రూ.10,523 మొత్తాన్ని వసూలు చేయటం జరిగింది. 6వ కిలోమీటర్ లేయర్ మందం తగ్గుదల కూడా ఉపేక్షించదగిన పరిమితులలోనే ఉన్నది.

ఉ.8.50

అధ్యక్షా, టాలరబుల్ లిమిట్స్ అని క్షమించదగిన అర్హత కలిగినవి కొన్ని వుంటాయి. అక్కడ కొద్దిపాటి తప్పు జరిగిన మాట వాస్తవం. దాని కోసం రు. 10,523 ఫైన్ వేసి వారికి చిన్న పనిష్మెంట్ ఇవ్వటం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీరు పెట్టిన పిటిషన్ అందింది. క్వాలిటీ కంట్రోల్ వాళ్లు చెక్ చేశారు. మొత్తం మీరు పెట్టినంత పెద్ద తప్పు జరగలేదు. కొద్దిపాటి తప్పు జరిగిన మాట వాస్తవం . అందుకోసమే రు. 10,523వరకు పెనాల్టీ వేయటం జరిగింది.

శ్రీ పి. కేశవ్: సార్, మంత్రి గారేమో కొద్దిపాటి తప్పు జరిగిందని చెబుతున్నారు. పది రూపాయలైనా సరే తప్పు తప్పే. కింద బేస్ వేసేటప్పుడు కంకర వేసేది పది రూపాయలే. కంకర వేయకపోతే పది వేల రూపాయల ఫైన్ వేశామంటున్నారు. మరి తారు వేయకపోతే ఎవరు వసూలు చేస్తారు సార్? కోటి రూపాయల రోడ్డు వృధాగా పోతోంది సార్. పది వేల రూపాయల ఫైన్ వేసి కాంట్రాక్టర్‌ను ఈ విధంగా వదిలేస్తే పనులెలా జరుగుతాయి? ఇప్పటికే రాష్ట్రంలో ఈ డిపార్ట్‌మెంటుకు సంబంధించి హాలిడేను మంత్రి గారు అఫీషియల్‌గా ప్రకటించారు. అంతే కాకుండా ఫైనాన్స్ మినిస్టర్ గారి నుండి మాకు బడ్జెట్ కేటాయింపులు లేవని మంత్రి గారు చెబుతూ ఒక అడుగు ముందుకు వేసి వర్క్ హాలిడే ప్రకటించేశారు. కడప, ఈ స్ట్ గోదావరి జిల్లాలలో తప్ప ఇతర జిల్లాలన్నింటిలోనూ ఒక్క నయాపైసా ఖర్చు పెట్ట లేదు సార్. ఎక్కడా మెయింటెనెన్స్ అనేటటువంటిదే లేదు. తమరు కూడా చూస్తున్నారు కదా సార్? ఎన్ హెచ్ 7 కి సంబంధించిన కీలకమైన రోడ్డు విషయంలో మూడు సార్లు ఈ సభలో ప్రస్తావన వచ్చింది. అయినా ఒక్క అంగుళం మేర కూడా దాని మీద తారు వేయడం కాని, పాట్ హోల్స్ ఫిలప్ చేయడం కాని చేశారా సార్? తమరు ఆ రోజు డైరెక్షన్‌ఇచ్చారు సార్ గవర్నమెంటుకు. దాని మీద రెక్టిఫికేషన్ చర్యలు తీసుకోమని. ఆ రోజున మంత్రి గారు చాలా గట్టిగా అస్యూరెన్స్ కూడా ఇచ్చారు. అయినప్పటికీ జరగలేదు. సార్ ఇది ఒక ఎగ్జాంపుల్‌గా చెబుతున్నాము. ఈ సభలో మూడు సార్లు ప్రస్తావనకు వచ్చినప్పటికీ, మంత్రి గారికి మీరు సూచన కూడా చేసిన తరువాత కూడా ఆ రోడ్డు పని ఒక్క అంగుళం అయినా ముందుకు కదిలిందా? సార్..... నాబార్డు వాళ్లు డబ్బులు ఎందుకు ఇస్తున్నారు సార్? గ్రామీణ ప్రజల అవసరాలను తొలగించడానికి. అంతే కాని రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రేమతో కాదు. గ్రామీణ ప్రాంత ప్రజల వుత్పత్తులను మార్కెటింగ్‌కు తీసుకురావడానికి వాళ్లు ఇస్తూ వుంటే ఈ రోజున నాబార్డు పనులను కూడా దుర్వినియోగం చేసే పరిస్థితి వచ్చిందంటే చాలా కష్టం సార్. శ్రీకాకుళం జిల్లానే కాదు ప్రతి రోడ్డు ఇదే పరిస్థితిలో వుంది. మంత్రి గారు కాంట్రాక్టర్లను కాపాడే రకంగా కాకుండా ఆ డబ్బును కాపాడే విధంగా కఠినచర్యలు తీసుకోకపోతే అరకొర డబ్బులు కూడా వృధా అయిపోతాయి సార్. నేను స్పెసిఫిక్‌గా చెప్పేదేమిటంటే కాంట్రాక్టర్లను కాపాడే విధంగా గౌరవ మంత్రి గారి సమాధానం వుంది సార్. ఈ రోజున పది వేల రూపాయల పెనాల్టీతో వదిలేస్తే కోటి రూపాయలకు ఎవరు బాధ్యత వహిస్తారు సార్? ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది సార్. ఈ రోజున పాట్ హోల్స్ కూడా ఫిలప్ చేయలేని పరిస్థితిలో ఈ గవర్నమెంటు వుంది. దయచేసి నేను మంత్రి

గారిని కోరేదేమంటే పదవి కోసం కాకుండా ప్రజల కోసం పోరాడి గ్రాంట్లను తెచ్చుకోమని మంత్రి గారికి నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె.మోహన్ రావుః అధ్యక్షా, ఆ రోడ్డుకు అనుకొని కొన్ని స్టోన్ క్రషర్స్అక్కడ వున్నాయి. వారూ, వీరూ మిలాకత్ అయి మొత్తం ఓవర్‌సైజ్ మెటల్ వేశారు. అది కూడా క్వాంటిటీతో వేయలేదు. అసలు క్వాంటిటీ అనేదే లేదు.

ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి మేం తీసుకువచ్చాము. దాని మీదఅధికారులు కూడా రావడం జరిగింది. దానిపై మీరేమో కాంట్రాక్టర్‌కు పది వేల రూపాయల ఫైన్ వేశామంటున్నారు. రోడ్డు మొత్తం ఈ విధంగా వుండి కోట్ల రూపాయలడబ్బు దుర్వినియోగం జరుగుతోంది సార్. ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా ఫలితం లేకుండా పోయింది. అందుచేత నేనే కోరేదేమిటంటే ఇక్కడ నుండి ఒక చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారిని అక్కడికి పంపి వాస్తవాలు తెలుసుకొని తగిన చర్య తీసుకోకపోతే కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతాయి. మరి మంత్రి గారేమో వర్క్ హాలిడే ప్రకటించామంటున్నారు కాబట్టి ఈ రోజున ఎక్కడ కూడా ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి ప్యాచ్ వర్క్ కూడా జరిగే పరిస్థితి లేదు.

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుః స్పీకర్ సర్, ముందుచూపు లేకుండా, ఆలోచన లేకుండా 19,500 కిలోమీటర్ల పంచాయతి రోడ్లను వాళ్లు ఆర్ అండ్ బి కి దఖలు పరిచారు. దీనిని అంచెలంచెలుగా మేము చూసుకుంటూ అవన్నీ పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయటం జరుగుతున్నది. గతంలోఐదారు సంవత్సరాల కాలంలో దాదాపు రు. 600 కోట్ల నాబార్డు నిధులతో రోడ్లను వేయటం జరిగింది రాష్ట్రంలో. అలాగే ఎస్ ఆర్ ప్రోగ్రామ్ క్రింద రు. 400 కోట్లు ఖర్చు పెట్టటం జరిగింది. వారి కాలంలో మొత్తం రోడ్లన్నీ పాడు చేస్తే ఇప్పుడు మేము వరుసగా బాగు చేసుకుంటూ వస్తున్నాము. ఈ పర్టికులర్ రోడ్ విషయంలో వారి ప్రభుత్వంలో గతంలో ఏ రూల్స్ ప్రకారమైతే ప్రారంభించారో, ఆ రూల్స్ ప్రకారమే ఇప్పుడు చర్యలు తీసుకోవడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత దానికి అదనంగా కొత్తగా అవగాహనా సదస్సులను పెట్టి ఎక్కడ ఏ మెటీరియల్ వేస్తున్నామో, ఏక్వాంటిటీ వేస్తున్నామో అక్కడ ప్రజాప్రతినిధులను కూడా పిలిచి చెప్పటం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు అక్కడికి వెళ్లి కూర్చొని అక్కడి కాగితాలు తీసుకొని పరిశీలించి అక్కడ ఏవిధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలుసుకొనవలసిన అవసరముంది. మనం బద్దకించి అక్కడికి వెళ్లకపోతే నేనేం చేయగలను?

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అవును నేను స్టేట్ మెంట్ ఇచ్చిన మాట వాస్తవం. మా ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు ప్రయారిటీ ఇస్తుండడం వలన కొన్ని డిపార్ట్‌మెంట్స్‌కి బడ్జెట్ కట్ చేసిందనే మాట నేను ఆ స్టేట్‌మెంట్‌లో చెప్పటం జరిగింది. రైతుల జీవితాలను నాశనం చేసిన మీరు ఈ రోజున ఈ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కు ప్రయారిటీ ఇస్తుంటే సంతోషించవలసింది పోయి ఆ ప్రాజెక్టులు పూర్తయితే ఎక్కడ ప్రజలు మాకు దగ్గర అవుతారోనన్న బెంగతోనే మీరు మాట్లాడుతున్నారు. ఈ రోడ్డు విషయంలో చీఫ్ ఇంజనీర్ గారు వెళ్లి చూడటం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ వాళ్లు ఏదైతే డిసైడ్ చేశారో అదే ఛీఫ్ ఇంజనీర్ గారు కూడా సర్టిఫై చేయటం జరిగింది. ఎక్కడైనా స్పెసిఫిక్ అలిగేషన్ వుంటే మీరు ఇవ్వండి వాటి మీద తగు చర్య తీసుకోవటం జరుగుతుందని గౌరవ సభ్యులు మోహన్ రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. మోహన్ రావుః సార్ నేను చెప్పేదేమంటే ఇక్కడ నుండి ఒక అధికారిని అరోడ్ వర్క్ తాలూకు వివరాలను పరిశీలించి తగు చర్య తీసుకోవడం కోసం పంపించడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుః గౌరవ సభ్యులు మోహన్ రావు గారు కోరినట్లు ఇంతకుమునుపే చీఫ్ ఇంజనీర్ గారు అక్కడికి వెళ్లటం జరిగింది. ఇంకొకసారి ఛీఫ్ ఇంజనీరును కాకుండా అవసరమైతే ఇంజనీరిన్ చీఫ్‌ను అక్కడికి పంపించి వాస్తవాలు తెలుసుకొమ్మని చెప్పటం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## రిలయన్స్ కంపెనీక విలువైన భూమిని కేటాయించుట

ప్రశ్న నెం. 211(5073)

శ్రీ పి.జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)– గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో బాట సింగారం, దేశ్‌ముఖి, మల్కాపూర్ గ్రామాలలో వున్న వేలాది ఎకరాల విలువైన భూములను రిలయన్స్ కంపెనీకి కేటాయించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, రిలయన్స్ కంపెనీకి ఎన్ని ఎకరాల భూమిని ఏ ధరకు ఎక్కడ కేటాయించబోతున్నారు?

**రెవిన్యూ, సహాయ,పునరావాస శాఖ మంత్రి(శ్రీ ధర్మాన ప్రసాద రావు)ః**

అ. లేదండీ. ఇప్పటివరకు అట్టి అభ్యర్థన ఏదీ ప్రభుత్వానికి అందలేదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ఈ రిలయన్స్ కంపెనీవారికి రంగారెడ్డి జిల్లాలోని హాయత్‌నగర్ వద్ద మరియు నల్గొండ జిల్లాలోని దేశ్‌ముఖి మరియు మల్కాపూర్ గ్రామాలలో 20 వేల ఎకరాల భూమిని పెట్రోలియం కాంప్లెక్స్ నిర్మాణం కోసం ముఖేష్ అంబానీ గారికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే దానికి సంబంధించిఒక్కొక్కటి ఐదు వేల ఎకరాల చొప్పున విభజించి నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసేదానికి గాను ఒక ప్రాజెక్టు రిపోర్టును ఇవ్వడం జరిగిందని పేపర్లలోకూడా వచ్చింది. అయితే ఈ రిలయన్స్ కంపెనీ వారికి ఇవ్వడం లేదని మంత్రి గారు చెప్పారు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని కూడా చెప్పారు. ఈ విధంగా వారికి ఇవ్వకపోవడం చాలా మంచిది. ఫ్యూచర్‌లో కూడా ఇవ్వకపోవడం చాలా మంచిది. అయితే నేను మనవి చేసేదేమిటంటే ఈ రిలయన్స్ కంపెనీ వారు 27వ తేదీన వచ్చారని, వారికి సంబంధించిన ఈ భూమిని చూసుకున్నారని పేపర్లలో వచ్చింది. అయితే వారు వచ్చిన సందర్భంలో నల్గొండ జిల్లాలో కాని, రంగారెడ్డి జిల్లాలో కాని ఎన్ హెచ్9కు సంబంధించి రిలయన్స్ పెట్రోల్ పంపులు ఎక్కడెక్కడ వున్నాయో అక్కడ భూములు కోల్పోయిన గ్రామస్తులు వచ్చి ధర్నాలు చేసినట్లు తెలిసింది. ఆ సందర్భంలో ట్రాఫిక్ జామ్ అయింది. తరువాత ఆర్ డి ఒ అక్కడికి వచ్చారు. నేను మనవి చేసేదేమంటే ముఖ్యంగా ఖైరతాబాదు కాన్‌స్టిట్యుయన్సీలో

కానివ్వండి, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల కాన్‌స్టిట్యుయన్సీ కాని, ఇతర అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీలు కానీ లేకపోతే నల్గొండ జిల్లాలోని అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీలలో కానివ్వండి అక్కడున్న రైతులు చాలా భయాందోళనలతో వున్నారు. ఆ ప్రాంతాలలోని రైతులు భూసేకరణ అంటేనే పెద్ద భూతం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా ఎందుకంటే ఇలాంటి వాటికి సంబంధించి గతంలో మా దగ్గర ఎం ఆర్ ప్రాపర్టీస్ అనే వారు గోల్ఫ్ కోర్టును మల్టీ యూజ్ కొరకు తీసుకోవడం జరిగింది. అందుకోసం వారు రైతుల దగ్గర నుండి ఐదు లక్షల రూపాయలకు ఎకరం చొప్పున అక్వైర్ చేసుకోవడం జరిగింది. ఆ తరువాత వారు ఆ గోల్ఫ్ కోర్టు స్థలాన్ని వెయ్యి గజాలను రెండు కోట్ల రూపాయలకు అమ్ముకోవడం జరిగింది.

ఉ.9.00

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఈ గోల్ఫ్ కోర్స్‌కు సంబంధించిన కార్యక్రమాలను దుబాయిలో వుంటూ నెట్‌వర్క్ మీద నిర్వహిస్తున్న ప్రసాద్ అనే వ్యక్తి వెయ్యి గజాలను రూ. 2కోట్లకు అమ్మాడు. ప్రత్యేమైన పర్పస్ కోసం ప్రభుత్వం కేటాయించిన భూములను వాళ్లు ఈవిధంగా ఎక్కువ రేట్లకు అమ్ముకుంటుంటే తమకు ధరలు రావడం లేదని, దాని వల్ల అన్యాయం జరుగుతోందని రైతులు ఆందోళన చేస్తున్నారు. పెద్ద పెద్ద ప్రాజెక్టు లకు, రిజర్వాయర్లకు భూసేకరణ చేస్తున్నపుడు భూములు పోయిన వాళ్లు బాధ పడుతున్నారు, సాగు చేసు కుంటున్న వాళ్లు సంతోషపడుతున్నారు. ఎందుకంటే అక్కడ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు వస్తున్నాయి, సాగు చేసుకుంటున్న వారికి మంచి రేటు వస్తుంది, భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి తక్కువ రేటు అందుతోంది ఏదైనా వుంటే అందరికీ న్యాయం జరిగేలా చూడాలి. రిలయన్స్‌కు భూమి ఇవ్వడం లేదని మంత్రిగారు చెప్పారు. మంచిదే, ఆ మాట మీద నిలబడండి. అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం, మీరు కూడా శ్రద్ధ తీసుకోవాలి. పేద రైతులు ఉరేసుకుంటున్నారు సార్. నా నియోజకవర్గంలోని నానక్‌రామ్ గూడలో అటువంటి సంఘటన జరిగింది. మంత్రిగారు రిలయన్స్‌కు భూమి ఇవ్వలేదని అంటున్నారు, ఇవ్వ కుండి, అదే మాట మీద నిలబడండి. ఒకవేళ ఇస్తే రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, వారికి ఎక్కువ రేటు ఇవ్వండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రిలయన్స్ అనే కంపెనీ ఇంతవరకు ప్రభుత్వానికి ఎటువంటి ప్రతిపా దన ఇవ్వలేదు. వారికి భూమి ఇవ్వాలని గాని, ఇలాంటి ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలని గాని, ఇలాంటి పరిశ్రమ పెడుతు న్నామని గాని ప్రభుత్వం ముందు ఎటువంటి ప్రతిపాదన పెట్టలేదు. కావున భూసేకరణ అంశం ఇక్కడ ప్రస్తా వించడానికి అవకాశం లేదు. ఏదైనా వుంటే దానికి సంబంధించిన డిపార్టుమెంట్లు వున్నాయి, వాళ్లు ఆలోచన చేస్తారు, రైతులతో మాట్లాడి నెగోషియేషన్స్ చేస్తారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేటపుడు కొన్ని ఇబ్బందులు వస్తాయి. పరిశ్రమలు పెట్టడానికి భూమిని సేకరించాలి, ఆవిధంగా భూములు సేకరించే సంద ర్భంలో అక్కడి రైతులను సంతృప్తిపరచే విధంగా చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఈ అంశానికి సంబంధించి ప్రత్యేకంగా ఎటువంటి ప్రతిపాదనలు రాలేదు గనుక ఇంతకంటె ఎక్కువ చెప్పడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, ఈ రిలయన్స్ కంపెనీ వస్తుందని ముఖ్య మంత్రిగారే గతంలో స్టేటుమెంటు ఇచ్చారు. నాలుగు రోజుల క్రితం గ్రామస్తులందరూ సెక్రటేరియట్‌కు వెళ్లి కనుక్కున్నపుడు ఈ ప్రాజెక్టు వస్తుంది, ప్రపోజల్స్ గవర్నమెంటులో తయారవుతున్నాయనే విషయాన్ని తెలు సుకుని ఆందోళన చేస్తున్నారు. అక్కడ చాలామంది పేద ప్రజలున్నారు. అక్కడ భూముల ధరలు కూడా

చాలా ఎక్కువయ్యాయి. మీరు క్లియర్‌గా చెప్పండి, మీరు ఆ భూములను తీసుకుంటున్నారా, లేదా? ఈవిషయాన్ని స్పష్టం చేస్తే అక్కడి రైతుల్లో ఆందోళన పోవడానికి అవకాశం వుంది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారే గతంలో స్టేటుమెంటు ఇచ్చారు, ఇప్పుడేమో మీరొక స్టేటుమెంటు ఇస్తున్నారు. కావున కన్‌ఫ్యూజన్‌కు అవకాశం లేకుండా అసలు ఈ ప్రాంతంలో రిలయన్స్ కంపెనీ ప్రాజెక్టు వస్తుందా లేదా? మంత్రిగారు క్లియర్‌గా చెప్పవలసిన అవసరం వుంది.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ) : అధ్యక్షా, రిలయన్స్ వారికి నల్గొండ జిల్లాలో ల్యాండ్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అసలు ఇస్తున్నారా లేదా? ఇస్తే ఎక్కడ ఇస్తున్నారో చెబితే మాకున్న డౌట్స్ పోతాయి. పరిశ్రమలు, నీటిపారుదల ప్రాజెక్టులు రావాలని మేమూ కోరుకుంటున్నాం . ఇందులో భూములు కోల్పోయిన వారికి అదే విలువ గల భూములు లేదా ప్రత్యామ్నాయంగా ప్రభుత్వపరంగా వున్న భూములను ఇవ్వండి. పేద ప్రజలకు సంబంధించిన భూములు తీసుకున్నపుడు వారికి న్యాయం చేయవలసిన అవసరం వుంది. నల్గొండ జిల్లాలో పది గ్రామాలలో ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మీరు అక్కడ భూములు తీసుకుంటున్నారా, లేదా? తీసుకుంటే ఎక్కడ తీసుకుంటారో క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, రిలయన్స్ వారికి భూమి ఇస్తున్నట్లుగా గతంలో ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారని వెంకటరెడ్డిగారు, అలాగే అటువైపు నుంచి మరొక మహిళా శాసనసభ్యురాలు చెప్పడం జరిగింది. కావున ఇలాంటి అనుమానాలు వస్తున్నాయి. ఇండస్ట్రీస్, ప్రాజెక్టులు రావాలని మేము కూడా కోరుకుంటున్నాం . కాని దాని వల్ల సఫర్ అయిన వారు ఎవరైతే ఉన్నారో, ఎవరైతే భూములు కోల్పోయారో వారిని బాధ పెట్టి వేరే వాళ్లను సంతోషపెట్టడం ఏమి బాగుంటుంది సార్? దుబాయిలో వుండే ప్రసాద్ అనే వ్యక్తి ప్రభుత్వం ఒక ప్రత్యేక పర్పస్‌కోసం ఇచ్చిన భూమిలో వెయ్యి గజాలు రెండు కోట్ల రూపాయలకు అమ్మాడు, అతన్ని వెంటనే అరెస్ట్ చేయలా. ఎటువంటి హుడా పర్మిషన్ లేకుండా ఈవిధంగా చేస్తే ఎలా? ప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్ చేసినపుడు సంబంధిత రైతులకు తక్కువ రేట్లు ఇవ్వడం న్యాయం కాదు. రిలయన్స్‌కు ఇవ్వడం లేదని అంటున్నారు, ఇవ్వకండి . కాని ఇంతకు ముందు ఇచ్చిన వాళ్ల సంగతేంటి? తీసుకున్న వాళ్ల సంగతేంటి? రైతులకు ఇచ్చే రేట్లు పెంచమని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఎలాంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు. పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అన్ని రాష్ట్రాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ ల గురించి చర్చించుకుంటున్నారు. ఈ విషయం గురించి దేశమంతా చర్చ నడుస్తోంది. అనేక సంస్థలు ఇక్కడికి రావడానికి ఉత్సాహాన్ని చూపిస్తున్నాయి. ఎవరైనా వచ్చి రాష్ట్రంలో పరిశ్రమ పెడుతామంటే ముఖ్యమంత్రిగారు ఏమంటారు? మనమంతా కోరుకుంటున్నదేమంటే రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని కోరుకుంటున్నాం . అటువంటి సందర్భంలో నష్టపోతున్న రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. తప్పకుండా ప్రభుత్వం స్పందిస్తుంది, ఆ సందర్భం వచ్చినపుడు నష్టపోయిన రైతుల విషయాన్ని సమగ్రంగా ఆలోచన చేసి వారికి తగిన విధంగా న్యాయం చేస్తాం . సభ్యులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దు. ఇలాంటి ప్రతిపాదనలు లేవని శాసనసభలో చెబుతుంటే, ప్రతిపాదనలు వున్నాయని చెప్పి రైతులను, గ్రామస్తులను భయపెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందడానికి ప్రయత్నం చేయవద్దు, ఇది కరెక్ట్ కాదు. ఏ గ్రామంలో భూమి సేకరించే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు. ఎలాంటి ప్రతిపాదనలు రిలయన్స్ కంపెనీ ఇంతవరకు

ఇవ్వలేదు. అలాంటిదేమైనా వుంటే మీ అందరితో చర్చించి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం, ఇందులో దాపరికం చేసేదేమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి ః అధ్యక్షా, ఎం .ఆర్. ప్రాపర్టీ వాళ్లు ప్రభుత్వం ఇచ్చిన భూములతో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. ఎకరం ఐదు లక్షల రూపాయల చొప్పున సేకరించి ఆ భూమిని రియల్ ఎస్టేట్ బిజినెస్‌కు ఉపయోగిస్తున్నారు. వెయ్యి గజాలు రెండు కోట్ల రూపాయలకు అమ్ముతున్నారు. ఇలాంటి వాళ్లకు ప్రభుత్వం భూములు ఇస్తే ఎలా? ఇప్పుడు రిలయన్స్ వాళ్లు కూడా అలాగే చేస్తే ఎలా? పరిశ్రమల కోసం కాదు సార్, వాళ్లంతా రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు.

## శ్రీశైలం ఎడమ గట్టు కాలువ, తెలుగు గంగ క్రింద ఆయకట్టు

**ప్రశ్న నెం .212(5051)**

**సర్వశ్రీ/శ్రీమతి కె. నాగేష్ (ఆలేరు), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), ఎం . పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), టి. పద్మారావు (సికింద్రాబాద్), సి. లక్ష్మారెడ్డి (నర్సంపేట)- గౌరవనీయులైన భారీ సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

అ) అఖిలపక్ష నిర్ణయం ప్రకారం ఏక కాలంలో ప్రారంభించిన తెలుగుగంగ, శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రాజెక్టు ఒక్కొక్క దానికి ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఆ) ఒక్కొక్క ప్రాజెక్టుకు నీటిని సమకూర్చే మొత్తం ఆయకట్టు ప్రాంతం ఎంత?

**భారీ సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ) ః**

అ) ఇప్పటి వరకు తెలుగుగంగ ప్రాజెక్టుపై రూ. 2018 97 కోట్లు, ఎస్ఎల్‌బిసి(ఎఎంఆర్) ప్రాజెక్టుపై రూ. 897 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైంది.

ఆ) తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద 5.75 లక్షల ఎకరాలకు, ఎస్ఎల్‌బిసి(ఎఎంఆర్) ప్రాజెక్టు క్రింద 2.70 లక్షల ఎకరాల ఆయ కట్టు ప్రాంతానికి నీటిని సమకూర్చడమవుతుంది.

డా. కె. నాగేష్ః అధ్యక్షా, ఎస్ఎల్‌బిసి, తెలుగు గంగ గురించి అడిగాము. మేము ఆశించిందేమంటే ఎస్ఎల్‌బిసి ద్వారా తెలంగాణాకు ప్రత్యేకంగా మా నల్గొండ జిల్లాకు ఈ అదనపు జలాలు వస్తాయనుకున్నాం . అయితే ఇన్ని సంవత్సరాలైనా కూడా ఎందుకు రాలేదు, సత్వర పనుల కోసమని మేము అడిగాం . ఎస్ఎల్‌బిసి క్రింద 2.70 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తామని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు. 1981 లో జరిగిన అఖిలపక్ష కమిటి ఒప్పందం ప్రకారం జరుగుతున్నదా లేదా అన్న విషయంపై క్లారిటీ లేదు. క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారిని అడిగాము. రాయలసీమకు కుడి కాలువ ద్వారా 45 టిఎంసిలు, తెలంగాణాకు ఎడమ కాలువ ద్వారా 50 టిఎంసిలు కేటాయించాలని 1981 లో అఖిలపక్షం ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 1983 లో తెలుగు గంగ కు హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను యాడ్ చేస్తూ 45 టిఎంసిలకు బదులు దాదాపు 200 టిఎంసిల నీరు తీసుకుని పోయే విధంగా మూడు తూములను ఏర్పాటు చేశారు. దానికి నికర జలాలను కూడా యాడ్ చేశారు. తెలంగాణా ప్రాంతంలోని నల్గొండ జిల్లాకు సంబంధించి ఎస్ఎల్‌బిసి నుంచి గ్రావిటీ ద్వారా ఇవ్వాలా, లిఫ్ట్ ద్వారా ఇవ్వాలా అని ఆలోచిస్తూ, ఇప్పటి వరకు 20 సంవత్సరాలు గడచిపోయింది.

మా పుణ్యమో, పాపమో గాని ఎలిమినేటి మాధవరెడ్డిగారు చనిపోయిన తర్వాత ఈ ఎస్ఎల్బిసి కి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు అని పేరు పెట్టారు. ఎలాగూ సొరంగం నుంచి తీసుకెళ్లాలి కాబట్టి నాగార్జున సాగర్ నుంచి నీటిని తీసుకెళ్లాలి. 2001 లో పనులు ప్రారంభం చేసి మొట్టమొదటిసారిగా ఇక్కడ పంపుసెట్లు కూడా ఇచ్చారు. డిసెంబర్, 2003 లో నాలుగవ పంపు సెట్టు గారు ఏర్పాటు చేశారు. కాని ఇంతవరకు కొత్తగా ఒక ఎకరం ఆయకట్టు కూడా ఇవ్వలేదు. చెరువుల ద్వారా మాత్రమే నీరు అందించే ప్రతిపాదనలు జరిగాయి. మా జిల్లాకు చెందిన జానారెడ్డిగారు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా కూడా వున్నారు. ఎస్ఎల్బిసి నుంచి రెండు సంవత్సరాలలో టన్నెల్ ద్వారా నీరు తీసుకొచ్చి నల్గొండ జిల్లా ఆయకట్టుకు ఇవ్వాలనే ప్రతిపాదన వుండేది. అయితే మన దగ్గర ఆ టెక్నాలజీ లేదు, ఫారెన్ ఎయిడ్ తీసుకోవాలనే ఉద్దేశ్యం వుండేది. ఇక్కడ వుండే లో లెవెల్ కెనాల్ క్రింద 50వేల ఎకరాలకు ఆయన సొంత నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు పంపు హౌస్కు టెండర్లు పిలిచారు గాని పనులు ప్రారంభం కాలేదు.
ఉ.9.10

ఈ టెండర్సు పిలిచినా ఇప్పటివరకు పది నెలలు అడ్మినిస్ట్రేటివ్ పర్మిషన్ కొరకు ఆపారు. పోయిన నెలలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. కాని అగ్రిమెంట్ కాలేదు. టన్నెల్ ఎలా మొదలవుతుంది? హైలెవెల్ కమిటీ ఇప్పటి వరకు కూర్చోక పోతే మా మెట్ట ప్రాంతమైన ఆలేరు పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఇది 212 గ్రామాలు 21 మండలాల్లో నల్గొండ జిల్లాలో 1/3వంతు కవర్ అవుతుంది. ఈ కమిటీలో ఇపిసి క్రింద ఒక లక్షా46వేల ఎకరాలు, నాన్ ఇపిసి క్రింద 72 వేల ఎకరాలు కాని ఇప్పటి వరకు తీసుకువచ్చే ప్రయత్నం జరగలేదు. టన్నెల్ విషయంలో 2004 ఆగస్టు 12న ముఖ్యమంత్రిగారు డిక్లేర్ చేశారు. వాటికి టెండర్సు పిలిచారు. టెండర్సులో రు. 1925 కోట్లు లోయెస్ట్ బిడ్డర్ జయ ప్రకాష్కు ఇచ్చారు. పేపర్లో మన దగ్గర టెక్నాలజీ లేదని, చైనా వారు చేస్తున్నారని అన్నారు. ఈ ఆయకట్టు ఎలా వస్తుంది? రు.96 కోట్లు అడ్వాన్సు ఇచ్చిన తరువాత ఇంతవరకు టన్నెల్ మొదలు పెట్టలేదు. చైనా ఇంజనీరింగ్ కంపెనీ రు.1 కోటి ఇవ్వాలని వారు టెండర్సు ఓపెన్ చేయలేదు. అటువంటి వారు పని చేస్తారని పేపర్లో వచ్చింది. ఎవరు పని చేసినా ఫర్వాలేదు పని జరగాలని అనుకున్నాము. మరల రాబిన్ సండల్ బోరింగ్ కంపెనీ, అమెరికా వారు పని చేస్తారని అన్నారు. ఎవరు చేస్తారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఎఎమ్ఆర్పి 1983-84లో ప్రారంభమైంది. 23 సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు రు.897 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గత రెండు సంవత్సరాలలో రు.245 కోట్లు పనులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో సగటున రు.62 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. In less than two years the average expenditure is around Rs. 140.00 crores. 2006-7లో రు.300 కోట్లు బడ్జెట్లో పెట్టడం జరిగింది. ఇప్పటి వరకు 35 వేల ఎకరాల ఆయకట్టు మాత్రమే క్రియేట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం టన్నెల్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా త్వరితగతిన సాగునీరు అందించాలని హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా ఈ పథకం క్రియేట్ చేయడం జరిగింది. 2001-2 వరకు పంపింగ్స్టేషన్సు తయారైనప్పటికీ డిస్ట్రిబ్యూటర్సు తీసుకోకపోవడం వల్ల 2004-5లో 3 టిఎమ్సి నీటిని 20 వేల ఎకరాలకు సరఫరా చేయడం జరిగింది. 2005-6లో రెండవ దఫాగా 35 వేల ఎకరాలకు నీటిని సరఫరా చేయడం జరిగింది. దీనికనుగుణంగా ప్రస్తుతం ఉన్న కెపాసిటీని బట్టి స్థానిక అవసరాలను బట్టి 92 ట్యాంక్సు నింపే ప్రయత్నం ఈ పథకం ద్వారా చేపట్టడం జరిగింది. ఇంకా 1లక్షా85 వేల ఎకరాల ఆయకట్టును ఐపిలో తీసుకురావలసిన అవసరం ఉంది. దీనికి 234 కోట్లు అదనంగా ఖర్చు కాగల

ప్యాకేజెస్ ప్రోగ్రామ్ లో లెవెల్ కెనాల్‌కు 50 వేల ఎకరాలకు ఇంకా 229 కోట్లు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎఎమ్ఆర్‌పి క్రింద ఈ ఖరీఫ్ నాటికి 50 వేల ఎకరాలకు నీటిని అందించాలని ప్రభుత్వం పనిచేస్తుంది. ఆగస్టు 2008 నాటికి పూర్తి బ్యాలెన్సు ఐపి క్రియేట్ చేయడం జరుగుతుంది.

డా. కె. నగేష్ః 2లక్షల 70 వేల ఎకరాలు సాగుకు రావాలంటే నల్గొండ జిల్లాకు హైడల్ పవర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లోకి రావాలి. పవర్ జనరేషన్ కంట్రోల్ లేకపోతే కష్టం . అక్కంపల్లి నుండి దేవరకొండ, మునిగొండ నియోజక వర్గాలకు లిఫ్ట్ రావాలి. నక్కల కొండ నుండి అప్పర దిండి వరకు లిఫ్ట్ ద్వారా చేస్తే మునిగొండ, దేవరకొండ నియోజక వర్గాలు సస్యశ్యామలం అవుతాయి. శ్రీశైలంలో 30 ఫ్లడ్ డేస్ పోతిరెడ్డిపాడులో డిక్లేర్ చేశారు. అలా అయితే 1/3 టిఎమ్‌సి మనకు 4 వేల క్యూసెక్కు తీసుకుంటే 10 టిఎమ్‌సి వస్తాయి. 30 టిఎమ్‌సి వాడుకోవాలంటే 2లక్షల 70 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలంటే 1500 క్యూసెక్కుకు పెంచవలసిన అవసరం ఉంది. వాటికి టెండర్సు పిలిచారు. కాబట్టి అదనంగా రెండు టన్నెల్సు ప్రపోజ్ చేస్తే నూటికి నూరు పాళ్లు 2లక్షల 70 వేలకు ఎకరాలు అదనంగా సాగుకు తీసుకురావచ్చు. రిజర్వాయర్స్ లేకపోతే ఆలియా రివర్, కనకాల రివర్, సిసిలేరు వాగు, గుడిపేట వాగుకు అక్విడక్టు ద్వారా ఉన్నాయి. వాటిని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలి. ఇప్పుడు మిగులు జలాల్లో నల్గొండకు, తెలంగాణాలో మా వాటా ఎంత? నికర జలాల్లో 15 శాతం కూడా రాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు సమాధానంలో చెప్పారు. కుడి, ఎడమ కాలువలు పెద్దలు ఎన్.టి. రామారావుగారు ఒకే రోజు అక్కడ, ఇక్కడ శంఖుస్థాపన చేశారు. కుడికాలువకు రు.2 వేల 900 కోట్లు ఖర్చు అయ్యాయి. దీనికి ముష్టి రు.800 కోట్లు ఖర్చు అయ్యాయి. ఈ నిర్లక్ష్యానికి కారణమేమిటి? 50 టిఎమ్‌సిలకు 10 టిఎమ్‌సిలు రాలేదు. 15 రోజులలో ఎలక్ట్రిసిటీ వాడు వచ్చి లిఫ్ట్ కరెంటు పీకిపోతాడు. ఇ.ఇ. శ్యామ్ ప్రసాదు రెడ్డి ఇంట్లో కరెంటు కంటే అధ్వాన్నంగా ఆపిపోతాడు. ఎప్పటి లోగా టన్నెల్ పూర్తి చేస్తారు? రిమెయినింగ్ అమౌంట్ ఖర్చు పెడతారా? ఎస్ఎల్‌బిసి ఎడమ కాలువ క్రింద జానారెడ్డిగారికి, నాకు సంబంధించిన లోలెవెల్ కెనాల్ ఉంది. మేమిద్దరం పట్టించుకోవడం లేదని పెద్ద పెద్ద కథనాలు వస్తున్నాయి. దీనిని ఎప్పటి వరకు పూర్తి చేస్తారు? మీరు చేయదలచుకున్నారా లేదా? ఎన్నోసార్లు వెంటపడుతున్నాము. ఈ వాటర్‌కు సంబంధించి ఇప్పటివరకు అలకేషన్ నికర జలాలా, వరద జలాలా చెప్పండి. సవతి తల్లి ప్రేమకు కారణమేమిటి? మేము సవతి తల్లి పిల్లలమా? కన్నతల్లి పిల్లలం కాదా?

శ్రీ కోమటి రెడ్డి వెంకటరెడ్డిః ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు క్రింద 2 లక్షల 75 వేల ఎకరాలకు మా నల్గొండలో సాగు అవుతుంది. దానికి పూర్తి స్థాయి నీరు ఎప్పటిలోగా ఇస్తారు? దానికి అగ్రిమెంట్ అయి ఎన్ని రోజులు అయింది? మొబిలైజేషన్ అడ్వాన్సు ఎన్ని రోజుల క్రింద ఇచ్చారు? ఇప్పటికి డిజైన్ సబ్‌మిట్ చేశారా? పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇది మాకు శాశ్వత పరిష్కారం కావాలంటే టన్నెల్ కావాలి. ఎఎమ్ఆర్‌పి స్కీమ్ ఫీడర్ స్కీమ్ ద్వారా హైదరాబాదులో రెగ్యులర్‌గా మంచినీరు ఇస్తున్నారు. మా దగ్గర మూడు, నాలుగు నెలలకొకసారి హోల్ ట్యాంక్ మోటార్సు పెట్టి నింపుతున్నారు. మాకు ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

డా.డి. ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు): నగేష్‌గారు టిఆర్ఎస్ సభ్యులు . అఖిల పక్షం నిర్ణయం ప్రకారం ఏక కాలంలో ప్రారంభించిన శ్రీశైలం ఎడమ, కుడి కాలువ అని అడిగారు. అఖిల పక్షం 1981లో ఏ ఏ నిర్ణయాలు తీసుకున్నారు? ఏ ఏ ప్రాంతానికి ఎంత ఆయకట్టు ఇవ్వాలని నిర్ణయం చేశారో తెలపాలని కోరుతున్నాను.

ఉ. 9.20

తెలుగు గంగ క్రింద 5 లక్షల 75 వేల ఎకరాల ఆయకట్టు ఉంది సార్. ఇంత వరకు ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు, రేపు ఖరీఫ్‌లో ఎన్ని నీళ్లు ఇవ్వబోతున్నారు? ఈ 5 లక్షల 75 వేల ఎకరాలకు ఎప్పటి లోగా పూర్తి స్థాయిలో నీటిపారుదల సౌకర్యం కల్పిస్తారు? మూడవది, ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు క్రింద ,అన్ని చెరువులను నింపే విధంగా ..... గతంలో ఆ ప్రాజెక్టుకు ఎస్టిమేట్ వేసేటప్పుడు ఈ ప్రొవిజన్ లేదు. ఆ చెరువు క్రింద ఆయకట్టుతోనే అడ్జస్ట్ అవ్వాలని ఆదేశాలున్నాయి. దానిని కాదని అప్పటి ప్రభుత్వం ఈ కెనాల్ క్రింద ఉన్న పరీవాహక ప్రాంతంలో ఉన్న చెరువులన్నిటికీ నీళ్లు ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. అలాంటి తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద ఈ పరీవాహిక ప్రాంతంలో ఉన్న చెరువులకు నీళ్లు ఇచ్చే ఆదేశాలేమైనా మంత్రి గారు ఇస్తారా? అసలు ప్రాజెక్టుల మీద గత ప్రభుత్వానికి శ్రద్ధే లేదు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ ప్రాజెక్టులకు రూపురేఖలు వచ్చాయి. గత సంవత్సరం, ఈ సంవత్సరం నీళ్లు ఇచ్చాము. దయచేసి, ప్రత్యేకంగా ఈ అఖిలపక్ష సమావేశ నిర్ణయాలు తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నగేష్ గారు నక్కల గుంట రిజర్వాయం విషయం, టన్నల్ సామర్థ్యం విషయం ప్రస్తావనకు తీసుకొచ్చారు. టన్నల్ సామర్థ్యం చూస్తే, నాలుగు వేల క్యూసెక్కుల సామర్థ్యంతో రెండు లక్షల డెబ్బై అయిదు వేల ఎకరాలకు నీళ్లు అందించే విధంగా రూపొందించడం జరిగింది. టన్నల్‌లో రెండు టన్నల్స్ ఉన్నాయి. This has been given to Mr. Jaya Prakash Associates for Rs. 91.25 crores. ఈ ఒప్పందం 2005, ఆగష్టున చేసుకోబడింది. 2010 ఆగష్టు నాటికి పూర్తి చేయడానికి ఒప్పందాలను ఏర్పరచుకున్నాము. అదే విధంగా Mobilization of Advance, 7.11.2005 నాడు 95 కోట్ల రూపాయలు బ్యాంక్ గ్యారంటీలకు againstగా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం సి.ఇ, సి.డి.ఒ దగ్గర ఈ సంస్థ సబ్మిట్ చేసిన డిజైన్స్ అన్నీ ఉన్నాయి. ఇవి పరిశీలనలో ఉన్నాయి. త్వరలో అనుమతి పొందిన తరువాత సర్వే కార్యక్రమాలతోబాటు టన్నల్ కార్యక్రమాలు మొదలవుతాయని చెప్పడం జరిగింది. నక్కల గుంట విషయం ప్రస్తావన వచ్చింది కాబట్టి అక్కడ టన్నల్‌ను స్పెషల్ టన్నల్‌గా తీసుకోవాలని అవకాశం ఉందని, సి.ఇ, సి.డి.ఒ పరిశీలించిన తరువాత సుమారు 5200 క్యూసెక్కులు తీసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్కడ మరో లిఫ్ట్ అవకాశాలను పరిశీలించమని ప్రజాప్రతినిధుల కోరారు కాబట్టీ ఆ కోరిక మేరకు ప్రభుత్వం సర్వేకు ఆర్డర్ చేయడం జరిగింది. అదే విధంగా మిత్రులు నోముల నర్సింహయ్య గారు సవతి తల్లి ప్రేమ అన్నారు. ఏ ప్రేమో గాని గత ప్రభుత్వంలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. చాలా తక్కువ డబ్బు ఖర్చు పెట్టడం వల్ల ప్రాజెక్టుకు ఆలస్యం జరిగింది. అందుకే, ఈ ప్రాజెక్టుకు ఈ సంవత్సరం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడమే కాకుండా సగటున ఈ 21 మాసాల కాలంలో 140 కోట్ల పైచిలుకు పనులు చేయించడం, అదే విధంగా సుమారు యాభై వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం, అదే విధంగా ఈ పరిధిలో లేకపోయినప్పటికీ, వృధాగా ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని దృష్టిలో పెట్టుకొని అవసరమైన మేరకు 92 ట్యాంకులకు 2001 నుండి నీళ్లు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా నీటి లభ్యతను బట్టి సమర్థంగా ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఇది ఇరిగేషన్ శాఖ పరిధిలోకి తీసుకోమని మిత్రులు అన్నారు. ఈ సూచనను పరిశీలిస్తాము. డి.ఎల్. రవీంద్రా రెడ్డి గారు తెలుగు గంగ మీద

ఖరీఫ్‌కు ఎంత ఇస్తున్నారని అడిగారు. ఈ సంవత్సరం లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు అందించే కార్యక్రమాన్ని చేస్తాము. ఈ సంవత్సరం సుమారు లక్ష ఎకరాలకు ఈ ప్రభుత్వం వచ్చినతరువాత నీళ్లు ఇవ్వడం జరిగింది. అది గుర్తుంచుకోవాలి. అదే విధంగా ఎ.ఎం.ఆర్.పిలో చెరువులు, గుంటలు నింపినట్లు, తెలుగు గంగ పరిధిలోని చెరువులకు, గుంటలకు నీళ్లు ఇచ్చే అవకాశాల గురించి ప్రభుత్వం ఆదేశాలను జారీచేస్తుందా అని ప్రస్తావించారు. వరద జలాలు లభ్యమవుతున్నప్పుడు, ఈ సంవత్సరం ఇచ్చినట్లుగానే మళ్లీ తరువాత కూడా ఇవ్వాలని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. జలయజ్ఞంలో భాగంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేస్తున్నాము.

డా.జి. విజయరామా రావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, నేటి ప్రశ్నకు చాలా ప్రాముఖ్యం ఉంది. శ్రీశైలం రిజర్వాయర్ ముందుగా విద్యుత్ ఉత్పాదన కొరకు నిర్మాణం చేసిన ప్రాజెక్టు. అందులో నీరు వృధాగా పోతుందని ప్రభుత్వం అన్ని పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసి అఖిలపక్షం ద్వారా ఒక నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలం జలాశయంలో నీళ్లు ఎన్ని అందుబాటులోకి వచ్చినా రైట్ సైడ్, లెఫ్ట్ సైడ్ ఇరుపక్షాల వారు వాడుకోవాలని అఖిల పక్ష సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతం ద్వారా కుడి గట్టు కాలువ, ఎడమ గట్టు కాలువ రెండిటిని త్రవ్వి ఇటు తెలుంగాణా అటు రాయలసీమకు నీటిని తరలించుకుపోవాలని అఖిలపక్ష నిర్ణయం. ఆ నిర్ణయంలో చెరి ముప్పై టి.యం.సిలు తీసుకోవాలి. తెలంగాణా ప్రాంతానికి ముప్పై టి.యం.సిలు, కుడి సైడ్ ఉన్నటువంటి రైట్ కాలువ ద్వారా తవ్వుకొవచ్చు. ఇటు 29 టి.యం.సిలు తీసుకోవచ్చని అఖిల పక్ష నిర్ణయం. జరిగింది ఏమిటి? తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద అయిదు లక్షల డెబ్బై అయిదు ఎకరాలు, ఎ.ఎం.ఆర్ క్రింద రెండు లక్షల డెబ్బై ఎకరాలు. ఎ.ఎం.ఆర్ ఎక్కడ, ఎడమ గట్టు స్వరంగం ఎక్కడ? నాకు జవాబు రావాలి. ఎడమ గట్టు స్వరంగం తవ్వకపోవడానికి కారణం ఏమిటి? ఇప్పటికి కూడా స్వరంగం వేగవంతం కాకపోవడానికి కారణం ఏమిటి? తెలుగు గంగ క్రింద 5 లక్షల 75 వేల ఎకరాల ఆయకట్టు ఉందని చెబుతున్నారు. ఇది ఏ మాత్రం వాస్తవం కాదు. తెలుగు గంగ క్రింద ఖండలేరు జలాశయం సామర్థ్యం 68 టి.యం.సిలు, సోమశిల నీటి సామర్థ్యం 78 టి.యం.సిలు, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జలాశయం 18 టి.యం.సిలు, వెలుగొండ నీటి సామర్థ్యం 18 టి.యం.సిలు. అన్ని కలిపితే, 180 టి.యం.సిల నీళ్లు కుడి సైడ్ తిసుకెళ్తున్నారు. తెలుగు గంగ క్రింద ప్రాజెక్టె ఆయకట్టు 9 లక్షల 84 వేలు సార్. మంత్రి గారి సమాధానంలో సగం కూడా చెప్పలేదు. ఇలాంటి ఆయకట్టు ఆ ప్రాంతంలో చూపెట్టారు. అదే కాకుండా చూపెట్టని ప్రాంతం కూడా ఉంది. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్, పెన్నా అహోబిలం రిజర్వాయర్ ఇటు నాలుగున్నర లక్షల ఎకరాలు అవుతున్నాయి. మొత్తం జలాశయం శ్రీశైలం అంతా ఒకే పక్క. దానిని గండి కొట్టి ట్రాప్ చేసి కుడి పక్క జలాశయం తరలించుకుపోయి ...

(మైక్ కట్ చేయబడింది)

ఉ.9-30

MR. SPEAKER : The Minister will reply now. విజయరామారావు గారూ కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:అధ్యక్షా, ఈ 5,75,000 ఎకరాలకు తెలుగుగంగ పథకం కింద ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి పనులు జరుగుతున్నాయి. దీనితోబాటు 29 టిఎంసిల వాటర్ Krishna Flood Water for 2.75 lakh acres and irrigation for 3 lakh acres in Nellore and Chittoor Districts with Penna Flood Water. It is not totally from Krishna water. పెన్నా నీరు కూడా ఇందులో ఇమిడి ఉందని అర్థం చేసుకోమని కోరుతున్నాను. అదే విధంగా కండలేరు రిజర్వాయర్ కింద 3

లక్షల ఎకరాలు, ఎస్‌యల్‌బిపి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 1.5 లక్షలు, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద లక్షా ఇరవై ఐదువేల ఎకరాలు మొత్తం 5 లక్షల 75 వేల ఎకరాలు ఇందులో ఇమిడి ఉన్నాయి అదే విధంగా ఎఎంఆర్‌పి క్రింద రెండు లక్షల డెబ్బై వేల ఎకరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి అయ్యే లోపు టన్నెల్ కూడా తీసుకోవడం జరిగింది. This will also augment for additional 100% supply in future also. ఇది ఫైనల్‌గా ఇంతకు ముందు చెప్పిన విధంగా 2010 లోపు పూర్తి చేయడానికి, టెండర్స్ కూడా ఫైనలైజ్ చేయడం జరిగింది . కెనాల్ టెయిల్ ఎండ్ పనులకు సంబంధించిన టెండర్స్ ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయి. పంప్ హౌస్ కూడా ఫైనలైజ్ అయింది. ఇది గవర్నమెంట్ దగ్గర ఉంది. త్వరలోనే పూర్తి చేస్తాము.

మిస్టర్ స్పీకర్: ఇది కొశ్చన్ అవర్. కొశ్చన్ అవర్‌లో ఇంతకన్నా ఎక్కువ ఉండదు.

DR. G. VIJAYA RAMA RAO : Speaker Sir, we want to register our protest.

MR. SPEAKER : Now Vijayarama Rao Garu, you are given the mike to register your protest only.

డా. జి. విజయరామారావు: స్పీకర్ సర్, తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద 9 లక్షల ఎనబై నాలుగువేల ఎకరాల ఆయకట్టును చూపించారు. అందులో పెన్నా పరివాహక ప్రాంతంనుండి వచ్చే నీరు కూడా కలిసింది . అది తీసేస్తే మంత్రిగారు చెప్పిన సమాధానానికి కూడా సరిపోదు. అంతే గాకుండా శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్, పెన్న అహోబిలం ప్రాజెక్టు ఆయకట్టు గురించి మంత్రిగారి సమాధానంలో ఎక్కడ కూడా చెప్పడం లేదు. రైట్ సైడ్ నీటికి ప్రొటెక్టెడ్ ఆయకట్టు ఎంత, డెడికేటెడ్ ఆయకట్టు ఎంత అని మంత్రిగారి సమాధానంలో చెప్పలేదు. ప్రభుత్వ వైఖరి ఏమంటే శ్రీశైలం జలాశయం అంతా ఒకే ప్రక్క వాడాలి. రాయలసీమ ప్రాంతానికి నీటిని తరలించుకపోతున్న కుట్ర ఇది. తెలంగాణ ప్రాంతానికి ఎడమగట్టు కాలువ కింద 30 టిఎంసిల నీరు వచ్చే అవకాశం లేనే లేదు . కేవలం 9, 10 టిఎంసిలు ఎడమగట్టు సొరంగంద్వారా ఇచ్చే అవకాశం ఉంది. ఆ కాలువ త్రవ్వి పూర్తిచేసి ఇప్పుడున్న ప్లాన్, ప్రాజెక్టుల ప్రకారం శ్రీశైలంలో లభ్యమయ్యే వరదనీరు, నికరజలాలు మొత్తం కలిపి రాయలసీమ ప్రాంతానికి తరలించుకపోయే ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిన సందర్భంగా తెలంగాణాను నిర్లక్ష్యం చేసిన సందర్భంగా మ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ వాకౌట్ చేస్తున్నది.

( టిఆర్‌యస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

SRI NOMULA NARSIMHAIAH : Sir, we want to register our protest.

MR. SPEAKER : Now, no more questions. Only protest.

శ్రీ నోముల నర్సింహయ్య: సర్, మంత్రిగారు నాగార్జునసాగర్, ఎస్ఎల్‌బిసికి సంబంధించి టన్నెల్ విషయంలో తొమ్మిదిన్నర డయా వాడుతున్నారు. కావున అన్యాయం జరుగుతుంది. వరదనీరు తీసుకోవడానికి పదమూడున్నర డయా పెట్టాల్సి వుంది . 92 చెరువులకు వారి దయాదాక్షిణ్యాలతో నీరిస్తున్నట్లు చెబుతున్నారు. It is the right water. 92 చెరువులు నింపడం జరిగిందన్నారు. పొలిటికల్‌గా చేతగానితనం, నిర్లక్ష్యం వల్లనే అవి ఇంతవరకు పూర్తి కాలేదు. 92 చెరువులతో వారి దయాదాక్షిణ్యాలమీద మాకు నీరు ఇస్తున్నట్లు చెబుతున్నారు Only it is the right water. 92 చెరువుల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. దాని మీద కూడా వారు బిక్షం వేస్తున్నట్లు మాట్లాడుతున్నారు. మూడవది నక్కలగండి దగ్గర ఇప్పటికైనా మనం లిఫ్టులు పెడితే మునుగోడు ప్రాంతానికి, దేవరకొండ ప్రాంతానికి నీరు ఇవ్వడం

పీలవుతుంది. నాల్గవ అంశం ఏమంటే 41 లిఫ్టులతోబాటు లక్ష ఎకరాలు నాగార్జునసాగర్ అంతర్భాగం . ఈ 41 లిఫ్టులు కూడా తేలకుండా లోలెవల్ కెనాల్‌లో నీరు ఇస్తే ప్రయోజనం లేదు. ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పింది. చేతలు చేయలేదు. ఈ ప్రభుత్వం మాటలు చెపుతుంది. చేతలు లేదు. దీనికి నిరసనగా సిపిఎం పార్టీ వాకౌట్ చేస్తున్నది .

( సిపిఐ(యం) పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవసభ్యులు నిరసన తెలపడం చాలా బాధాకరంగా ఉంది. ఎందుకంటే 95వ సంవత్సరంలో టన్నెల్ చేపడితే చాలా సంవత్సరాలు అనగా 7,8 సంవత్సరాలు పడుతుందన్నారు. టన్నెల్‌కు ప్రత్యామ్నాయంగా ఎఎంఆర్‌పి లిఫ్ట్ ఇరిగేషన్ సగం పూర్తిచేశారు. టన్నెల్ ఉంటే ముఖ్యంగా త్రాగునీరు, సాగునీరు ఇవ్వవచ్చనే ఉద్దేశంతో చేసినప్పటికీ పథకం నిర్వీర్యమైపోయి, 10 సంవత్సరాల తర్వాత కూడా నీరు ఇచ్చేటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేయలేకపోయారు. ఈ ఇరవై ఒక్క మాసాలలో కార్యక్రమాలు చేపట్టి తగు నిధులు కేటాయించి, పనులు పూర్తిచేసి ఈ సంవత్సరం ముప్పై వేల ఎకరాలకు నీరిచ్చే కార్యక్రమంతోబాటు టన్నెల్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున తీసుకోవడం జరిగింది. పూర్తిచేయడానికి అన్ని కార్యక్రమాలు రూపొందించి టెండర్లు పిలిచి, ఒప్పందాలు ఏర్పరచుకొని సీఈ, సిడిఓ దగ్గర డిజైన్స్ కూడా సమర్పించబడి తుది మెరుగులు దిద్దుతున్న దశలో ఈ నిరసన భావ్యం కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎఎంఆర్‌పి లోని లోలెవెల్ కెనాల్‌ద్వారా 50వేల ఎకరాలకు నీరందించే పంపింగ్ స్టేషన్‌కు, మిగతా కార్యక్రమాలకు టెండర్లు పిలవడం జరిగింది. ఇది అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ ఫైల్ హై పవర్ కమిటీ దగ్గర ఉంది. త్వరలో పూర్తిచేసి పనులు మొదలుపెడతాము.

MR. SPEAKER : Question No.4519

## సెక్యూరిటీ గార్డులకు జీతాలను సక్రమంగా చెల్లించక పోవుట

ప్రశ్న నెం .213(4519)

సర్వశ్రీ డి. శ్రీధరబాబు (మంథని), నాదెండ్ల మనోహర్ (తెనాలి), కె. వెంకట రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)- గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాదులో సెక్యూరిటీ ఏజెన్సీలు వివిధ ప్రభుత్వ సంస్థల అధికారులకు సెక్యూరిటీ కల్పించేందుకు ఆ సంస్థలతో ఒప్పందం చేసుకుంటున్న విషయం వాస్తవమేనా,

ఆ. ఈ సెక్యూరిటీ ఏజెన్సీలు ఒప్పందంలో నిర్ధిష్టపరచిన విధంగా సెక్యూరిటీ గార్డులకు క్రమబద్ధంగా జీతాలు చెల్లించడం లేదనే విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోమ్ శాఖామంత్రి – (శ్రీ కె.జానారెడ్డి):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ ఎన్.మనోహర్‌: అధ్యక్షా, రాష్ట్రం నలుమూలలనుండి ఉపాధికోసం ఎంతో మంది యువకులు రాజధానికి వస్తారు. సుమారు 450 ఏజెన్సీలు లక్షా ఇరవై వేల మందికి ఉపాధి కల్పిస్తున్నవి. కానీ, గౌరవ మంత్రిగారు గవర్నమెంటు ఏజెన్సీస్‌తో అగ్రిమెంట్ లేదని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఎందుకంటే ప్రభుత్వ సంస్థలన్నీ, మేజర్ పబ్లిక్ సెక్టార్స్, అదే విధంగా బ్యాంక్స్ వీరందరూ కూడా ప్రైవేట్ గార్డ్స్‌ను హైర్ చేస్తున్నారు. వీరికి కనీసం మినిమమ్ వేజెస్ కూడా ఇవ్వకుండా రోజుకు 12 గంటలు వారితో ఉద్యోగం చేయించి కేవలం 1200 రూపాయలనుంచి 1500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఒకసారి మినిమమ్ వేజెస్ ప్రకారం చూస్తే స్కిల్డ్ వర్కర్‌కు 3654 రూపాయలు ఇవ్వాలి. కాని కనీసం సెమీ స్కిల్డ్ వేజెస్ అంటే రూ 3020 కూడా ఇవ్వడం లేదు. 450 ఏజెన్సీస్ మన రాజధానిలోనే సుమారు లక్షా ఇరవైవేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఇది బాధాకరమైన పరిస్థితి. కాబట్టి రాష్ట్రప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి ˘వాటిని స్ట్రీమ్‌లైన్‌అ చేసే విధంగా సర్టిఫికేషన్ ప్రాసెస్, ట్రైనింగ్‌వంటివి ఏమైనా చేపట్టి చేశారా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

ఉ. 9.40

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యుల ఉద్దేశ్యం వేరు. వారు అడిగిన ప్రశ్న వేరు. సమాధానం కరెక్ట్ కాదు అనడం సబబు కాదు. ప్రశ్నలో ఉన్న అంశం ఏమిటి, అది కరెక్టో కాదో అనేది ఆలోచించాలి. వివిధ ప్రభుత్వ సంస్థ అధికారులకు సెక్యూరిటీ కల్పించేందుకు ఆ సంస్థలతో ఒప్పందం చేసుకుంటున్న విషయం వాస్తవమేనా? అధికారులకు సెక్యూరిటీ కల్పిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీలు అని అడిగారు. ఏ అధికారులకూ ప్రైవేట్ సెక్యూరిటీ కల్పించలేదు. ఇది చాలా కరెక్ట్ సమాధానం. వేరే సంస్థలకు, అధికారులకు అనేటువంటి ప్రశ్న వేశారు. అధికారులకు సెక్యూరిటీ కల్పిస్తున్నారా, ఎటువంటి ....

(అంతరాయం)

అధ్యక్షా, సభ్యుడు ఇతర విషయాలు అడిగారు. అవి ఈ ప్రశ్నకు సంబంధం లేదు. అయినప్పటికీ వారి ఆలోచనను నేను గ్రహించాను. అందుకు కొంత సమాధానం ఇస్తాను. ఇప్పటివరకూ డి.జి, రీసెటిల్‌మెంట్ అనేటువంటి సెంట్రల్‌గవర్నమెంట్‌లో ఉన్న అధికారి ద్వారా ఏజెన్సీ రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఈ మధ్యకాలలో 2005, జూన్‌లో ఒక యాక్ట్ వచ్చింది. Under Section 24 of the Private Security Agency Regulation Act ... 2005లో ఒక యాక్ట్ చేశారు. ఆ యాక్ట్‌కు రూల్స్ చేయవలసి ఉంది. రాష్ట్రప్రభుత్వం రూల్స్ చేసి ఉంటే ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను ఏ విధంగా కంట్రోల్ చెయ్యాలి, వారి జీతభత్యాలు ఏవిధంగా ఉండాలి, వాళ్లు చేసే తప్పుడు విషయాల మీద ఏ విధంగా విచారణ ఉండాలి అనే అంశాలపై, మన రాష్ట్రప్రభుత్వం కూడా ఆఫీసరును పెట్టి, కంట్రోల్ పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఆ యాక్ట్‌కి రూల్స్ తయారు చేయలేదు. మనం రూల్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందని, సభ్యుడికి ఉన్న ఆలోచన కొరకు నేను సమాధానం ఇస్తున్నాను. వేసిన ప్రశ్నలో మాత్రం ఏమి లేదు.

శ్రీ ఎన్. మనోహర్: అధ్యక్షా, నేను అడిగింది ఏమిటంటే, whether it is a fact that the security agencies in Hyderabad are entering into an agreement with various Government Organizations. It does not mean providing security to an individual. When you are having a contract with an organization.......సంస్థకు ఇస్తున్నాము మనం సెక్యూరిటీని. ఒక ప్రత్యేక అధికారి గురించి అడగలేదు. డి.జి. రీసెటిల్‌మెంట్ కేవలం ఎక్స్ సర్వీస్‌మెన్‌కు వర్తిస్తుంది. రాష్ట్రప్రభుత్వం దీనిగురించి

ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారా, ఈ ఏజెన్సీలను స్ట్రీమ్‌లైన్ చేసే ఆలోచన ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఏ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వాళ్లు ఒక ఏజెన్సీ ద్వారా వనపర్తి, జీడిమెట్ల, అనంతపురం మూడు చోట్ల వాళ్ల గోడౌన్స్ కాపాలకు వాచ్‌మెన్‌లను ఏర్పాటుచేసుకుంది తప్ప గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ఏవి కూడా ...

(అంతరాయం)

ప్రభుత్వ ఆర్గనైజేషన్స్ , పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఏవీ కూడా సెక్యూరిటీ తీసుకోలేదు. ఎక్సెప్ట్ అనంతపూర్, జీడిమెట్ల, వనపర్తి మూడు చోట్ల ఏ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వాళ్లు గోడౌన్స్ కొరకు ఒక్క చోట మాత్రమే తీసుకున్నారు. బ్యాంక్స్ గాని మార్కెట్స్‌గాని ఇతరులు పెట్టుకున్నటువంటివి ఈ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేదు. సభ్యుడి ఉద్దేశ్యం ఏమిటో గాని ప్రశ్న మాత్రం నాకు వచ్చింది. ఇతర సంస్థల ద్వారా తెలుసుకున్నప్పుడు మేము అన్ని కార్పొరేషన్లకు తెలియజేశాము, మీ దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీ ఏమైనా పెట్టారా అంటే ఏ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాకు తెలిపింది. ఇతర సంస్థలు ఏవీ ఇన్‌ఫర్మేషన్‌ను మాకు తెలపలేదు. అటువంటివి ఏమైనా పెట్టి ఉంటే, వాళ్ల విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తాము.

శ్రీ కె. వెంకట రెడ్డి: అధ్యక్షా, హోంమినిస్టర్ గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. హుడా, హార్టికల్చర్ లిస్ట్ మా దగ్గర ఉంది. వారికి ఎందుకు లిస్ట్ రాలేదో మాకు అర్థం కావడం లేదు. 150 ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టుకున్నారు. ఇది మంత్రి గారు ఒకసారి కరెక్ట్ చేసుకోవాలి. మినిమమ్ వేజెస్‌ను గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ యూజ్ చేసుకుంటున్నారు. వాళ్లకి కూడా మినిమం సాలరీస్ ఇస్తారా లేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. మనోహర్: అధ్యక్షా, నా ఉద్దేశ్యం ఒక్కటే. ఎంతో మంది యువకులు ఉపాధి కోసం మన రాజధానికి వస్తున్నప్పుడు వాళ్లకు ఏజెన్సీస్ మినిమం వేజెస్ ఇవ్వడం లేదు. ఆ ఉద్దేశ్యం తప్ప నాకు వేరే ఉద్దేశ్యం లేదు. మంత్రి గారి దగ్గర పూర్తి సమాచారం లేకుండా చెప్పారు. ఫస్ట్ ఏమన్నారంటే, అసలు గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్‌కి కాంట్రాక్ట్ లేదన్నారు. ప్రతి పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌కి ఈరోజు ఏజెన్సీస్ ఉన్నాయి. మంత్రి గారు పూర్తి సమాచారం తీసుకొని అప్పుడు దీనికి వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, హోం మంత్రి గారిని ప్రశ్న వేయడం జరిగింది. ఆ ప్రశ్న క్లియర్‌గా లేదు. పబ్లిక్ సెక్టార్‌లో గాని మేజర్ ఇండస్ట్రీస్‌లో గాని స్పెషలైజ్డ్ ఏజెన్సీస్ పేరుతో ఎక్స్‌సర్వీస్ మెన్ గాని ఎక్స్‌సర్వీస్ మెన్ కాకుండా ఉన్నటువంటి యూత్‌ని కొన్ని వేల మందిని రిక్రూట్ చేసుకున్నారు. వారు హైదరాబాద్‌లో ఉన్నారు. రెగ్యులేట్ చేసే అథారిటీ లేదు. కాంట్రాక్ట్ యాక్ట్ క్రింద కొంత కవరేజ్ ఉంది. అది లేబర్ మినిస్టర్ గారు చెప్పాలి. హోం మినిస్టర్ గారికి ప్రశ్న వచ్చింది కాబట్టి ఆయన చొరవ తీసుకొని లేబర్ మినిస్టర్ గారు, ఆయన ఇద్దరూ కూర్చొని ఆ కన్సెర్న్‌డ్ మెంబర్స్‌తో కూర్చొని చెయ్యాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలలో 8 అవర్స్ డ్యూటి చెయ్యాలి. 8 అవర్స్ కాకుండా 24 గంటలు, 48 గంటలు చేస్తున్న సంఘటనలు కూడా చాలా ఉన్నాయి. మినిమం వేజెస్ లేవు. చాలా ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలలు, మూడు నెలలు సెక్యూరిటీ గార్డ్స్‌కి

సాలరీస్ ఇవ్వకుండా చేస్తున్నారు. ప్రభుత్వం దీని మీద నియంత్రణ చెయ్యాలి. మున్సిపల్ కార్పొరేషన్, టూరిజం డిపార్ట్‌మెంట్‌లో వేలాది మంది సెక్యూరిటీ గార్డ్స్ డిఫరెంట్ ఏరియాస్‌లో పనిచేస్తున్నారు. ఆ విషయం మీద మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, వేసినటువంటి ప్రశ్న ఈ శాఖకు సంబంధించినది కాదు. ప్రశ్న వచ్చింది కాబట్టి, వివిధ సంస్థల నుండి ఏదైనా సమాచారం మేము కోరినప్పుడు, రెండు చోట్ల ఉన్నట్లుగా మాత్రమే ఇచ్చారు. అయినప్పటికీ గౌరవసభ్యులు సూచించిన విధంగా ...

(అంతరాయం)

అధ్యక్షా, 2005లో ఒక యాక్ట్ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చింది. ఆ యాక్ట్‌ను దృష్టిలో పెట్టుకొని రూల్స్ తయారు చేసిన తరువాత, ఒక స్పెషల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేసి, జీతభత్యాల విషయం కాని కంట్రోల్ విషయం కాని, పర్యవేక్షణ విషయలలో వారికి అన్యాయం జరగకుండా చూసే అధికారాలు ఉన్నాయి. రూల్స్ ఫ్రేం కాలేదు. ఫ్రేం అయిన తరువాత అసెంబ్లీలో లే డౌన్ చేస్తాము. సభ్యులు సూచనలు కూడా ఇవ్వవచ్చు. అప్పుడు సంబంధిత శాఖలు నిర్ణయం తీసుకుంటాయి. ప్రస్తుతం ఏమి చెయ్యవలసి ఉంది, ముందు ఏమి చెయ్యాలో సభ్యులు సూచిస్తే, వారితో సమావేశం ఏర్పాటు చేసి సక్రమంగా వ్యవహరించడానికి ఏర్పాటు చేస్తాము. ఈ ప్రశ్న శాఖకు సంబంధం లేదు.

ఉ.9.50

(శ్రీటి. వెంకటరావు, శ్రీ నాదెండ్ల మనోహర్ తదితరుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ఏవైనా ప్రయివేట్ సెక్యూరిటీ వాళ్లను తీసుకుంటున్నారా అన్నది ప్రశ్న. There is no ambiguity. అయితే హోమ్ మినిస్ట్రీకు ఈ ప్రశ్నతో సంబంధం లేకపోయినప్పటికీ, తదుపరి సమాచారం తెప్పించుకుని తగు యాక్షన్ తీసుకుంటామన్నారు. అది ఒకటి. రెండవది, వేజెస్‌కు సంబంధించి, రూల్స్ ఫ్రేమ్ అవుతున్నాయి, అది పూర్తయిన తరువాత చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పదవులు

ప్రశ్న నెం. 214(5363)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి), జి. దేముడు (చింతపల్లి), పి. వెంకట రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్ వలి (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)– గౌ.పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) రాష్ట్రంలోని గ్రంథాలయాన్నింటిలో ఖాళీగా ఉన్న పదవుల మొత్తం సంఖ్య ఎంత?

(ఆ) గత 14 సంవత్సరాల నుండి లైబ్రేరియన్ల నియామకాలపై నిషేధం ఉన్న విషయం వాస్తవమేనా?

(ఇ) అయితే, లైబ్రేరియన్ల నియామకాలపై నిషేధాన్ని ఎప్పటిలోగా ఎత్తి వేయడమవుతుంది? ఎప్పటిలోగా అట్టి పదవులను భర్తీ చేయడమవుతుంది?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

(అ) 1489 పదవులు (జిల్లా గ్రంథాలయ సంస్థలలో 1427, ప్రభుత్వ గ్రంథాలయాల్లో 62పదవులు) ఖాళీగా ఉన్నాయి.

(ఆ) వాస్తవమేనండి. 29-7-1975 తేదీ గల విద్యా శాఖ ఎం.ఎస్. నంబరు 915 జి.ఓ. ద్వారా శాశ్వత పూర్తికాలిక వర్కర్ల ఉపాధి కల్పనపై ప్రభుత్వం నిషేధం విధించింది. ప్రత్యామ్నాయంగా గ్రంథాలయాల నిర్వహణను స్థానిక సంస్థల ద్వారా నిర్వహించే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నాము. FRMB అమల్లో ఉన్నందు వల్ల నిధుల అందుబాటు చూచి వీలైనంతవరకు ఖాళీలు భర్తీ చేసే దానికి ప్రయత్నిస్తున్నాము.

(ఇ) నేరు నియామకం నిమిత్తం రిజర్వ్ చేసిన ఖాళీలను భర్తీ చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే నిర్ణయాన్ని తీసుకోవడమవుతుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక వెలుగు వెలిగిన గ్రంథాలయ వ్యవస్థ ఈనాడు వెల వెలబోతున్నది. ప్రధానంగా 1975వ సం. నుండి ఇప్పటి వరకు అంటే దాదాపుగా 21 సంవత్సరాల నుండి గ్రంథాలయాల్లోని ఉద్యోగాల నియామకంపై నిషేధం విధించబడింది. ఆ ప్రభుత్వం అని కాని, ఈ ప్రభుత్వం అని కాదు, అన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నిషేధం కారణంగా గ్రంథాలయాల్లో 40 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది లేక అనేక గ్రంథాలయాలు మూతపడ్డాయి. అర్హులైన సాంకేతిక సిబ్బంది లేక అటెండర్లు, వాచ్‌మెన్ గ్రంథాలయాలను నిర్వహిస్తున్న దయనీయ పరిస్థితి నెలకొని ఉంది. గ్రంథాలయాల్ని వాచ్‌మెన్ నిర్వహించడం ఏ రకంగా సబబో ఒకసారి ఆలోచించాలి. ఒక్కరే రెండేసి గ్రంథాలయాల్ని నిర్వహిస్తున్న సందర్భాలు అనేక చోట్ల ఉన్నాయి. గ్రంథాలయాలలో పత్రికా విభాగాలు సిబ్బంది లేకుండానే పని చేస్తున్నాయి. ఈనాడు దాదాపు 80 శాతం గ్రామీణ గ్రంథాలయాలు సిబ్బంది లేక మూతపడ్డాయి. సిబ్బందిని నియమించకపోవడం వల్ల విలువైన పుస్తకాలకు, గ్రంథాలయాల ఆస్థులకు నష్టం జరుగుతోంది. భద్రత ఉండటం లేదనే విషయాన్ని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. గ్రంథాలయ కోర్సులో డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ చేసిన 25 వేల మంది ఈనాడు నిరుద్యోగులుగా ఉన్నారు. వారితో ప్రస్తుతం ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేసే అవకాశం ఉంది. దానిని పరిశీలించమని ఈ సందర్భంగా తమరి ద్వారా కోరుతున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే, మన రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు సంవత్సరానికి దాదాపుగా 35 కోట్ల రూ.లను లైబ్రరీ సెస్ రూపంలో వసూలు చేస్తున్నాయి. అయితే వాటిని గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ఖర్చు పెట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ఈ సందర్భంగా నేను అభిప్రాయపడుతున్నాను. అలాగే, రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాల్ని నిజమైన ప్రభుత్వ సమాచార కేంద్రాలుగా మార్చి, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, సమాచార హక్కు చట్టం స్ఫూర్తితో గ్రంథాలయాల్ని పని చేయించేలా గ్రంథాలయ వ్యవస్థ సక్రమంగా వినియోగించి, కోట్లాది చదువరుల ప్రయోజనం నెరవేర్చాలి. వయోజన విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సందర్భంగా గ్రంథాలయాలు మరింతగా వయోజనులకు ఉపయోగపడేటట్లుగా గ్రంథాలయాల్ని తీర్చిదిద్దితే బాగుంటుందని చెప్పి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే ప్రధాన ప్రశ్నలకు సంబంధించి, 21 సంవత్సరాలుగా నియామకాలపై నిషేధం ఉంది. దీనిని ఎప్పటిలోగా తొలగించి, ఎప్పటిలోగా పోస్టులను భర్తీ చేస్తారు? కనీసం ఒక్కరు కూడా లేకుండా నిర్వహించబడుతున్న గ్రంథాలయాలు ఎన్ని ఉన్నాయి? అటువంటి గ్రంథాలయాల్లో కనీసం ఒక్కరినైనా

ఎప్పటిలోగా నియమిస్తారు? అలాగే దాదాపు 1500 పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రిగారే చెప్పారు. అయితే రిజర్వుడు పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామంటున్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. అన్ని పోస్టుల్ని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటారా లేదా తెలియచేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గ్రంథాలయ శాఖలో పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనని నేనే ఒప్పుకోవడం జరిగింది. మరి ఎందుకు భర్తీ చేయలేదని అంటే, FRMB అమల్లో ఉన్నందు వల్ల నిధుల లభ్యత మేరకు వీలైనంత వరకు ఖాళీలు భర్తీ చేసే దానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో 1975 నుండి ఫుల్ టైమ్ లైబ్రేరియన్ల డైరక్టు నియామకాలపై నిషేధం ఉన్న మాట వాస్తమని సభ్యులందరికీ తెలుసు. 1992-94 సంవత్సరాల మధ్య కాలంలో పరిమితంగా కొన్ని నియామకాలు చేయడమయింది. 1992లో జి.ఓ.ఆర్.టి. నంబరు 1455, ఆగష్టు 14,1992 ద్వారా తొమ్మిది మంది గ్రేడ్ -2 లైబ్రేరియన్లను, 192 మంది గ్రేడ్-3 లైబ్రేరియన్లు మొత్తం 201 మంది లైబ్రేరియన్లను నియమించడం జరిగింది. అదే విధంగా 1994వ సం.లో జి.ఓ.ఆర్‌టి.నం. 1015, జూన్,23,1994 ద్వారా 8 మంది గ్రేడ్ -2 లైబ్రేరియన్లను,35 మంది గ్రేడ్-3, మొత్తం 43 మంది లైబ్రేరియన్లను నియమించడం జరిగింది. 1994వ సం.లో Act No. 2 అమల్లోకి వచ్చిన తరువాత ప్రభుత్వోద్యోగాల నియామకాలపై నిషేధం విధించినందువల్ల కొత్తగా నియామకాలు జరపలేకపోయాము. అయితే ప్రభుత్వ గ్రంథాలయాల్లో కొన్ని లైబ్రేరియన్ పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసుకోవాలనే విషయం పరిశీలనలో ఉందని చెప్పడం జరిగింది. రెగ్యులర్ లైబ్రేరియన్లు లేని చోట కంట్రాక్టు పద్ధతి మీద సిబ్బందిని నియమించే ప్రతిపాదన కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. గ్రంథాలయాల్లో గల ఖాళీలను భర్తీ చేయడానికి Manpower Committee లో కూడా చర్చించడం జరిగింది. Surplus pool నుండి సిబ్బందిని తీసుకునే విషయాన్ని పరిశీలిస్తున్నాము. సాధ్యాసాధ్యాలను బట్టి ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఈరోజు ఉద్యోగ నియామకాలపై నిషేధం కేవలం ఒక్క గ్రంథాలయ శాఖకు మాత్రమే పరిమితం కాలేదు. ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ఉందనే విషయం గౌ.సభ్యులందరికీ తెలుసు. గ్రంథాలయాల్లో ఖాళీలను భర్తీ చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించడం జరిగింది. సాధ్యాసాధ్యాల్ని బట్టి నియామకాల విషయాన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. అలాగే గ్రంథాలయాల్ని సమర్థవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ల పోస్టులకు సమీప గ్రంథాలయాల్లోని లైబ్రేరియన్లను ఇన్‌ఛార్జ్‌గా నియమించడం జరిగింది. దీని వల్ల గ్రంథాలయల నిర్వహణలో ఇబ్బందులు ఎదురుకాకుండా చేసే దానికి ప్రయత్నిస్తున్నాము. బ్యాన్ గురించి చెప్పారు. దానిని ఎత్తివేయడం ప్రభుత్వం వల్ల కాదు. అయితే దాని గురించి తీసుకోవలసిన చర్యలు గురించి ఆలోచించి తప్పకుండా తీసుకుంటాము. అంతేకాకుండా వ్యవస్థ కుంటుపడకుండా తీసుకోవలసిన చర్యల్ని తీసుకుంటున్నాము. మన రాష్ట్రంలోని గ్రంథాలయ ఉధ్యమానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రజల భాగస్వామంతో మన రాష్ట్రంలో గ్రంథాలయోధ్యమం స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించిన వాస్తవము అందరికీ తెలిసిందే. గ్రంథాలయోధ్యమ చారిత్రక నేపథ్యాన్ని అర్థం చేసుకున్న తరువాతనే, అందులో భాగంగా రాష్ట్రంలో ఈ రోజు తిరిగి ప్రజల భాగస్వామంతో గ్రంథాలయ ఉధ్యమ స్ఫూర్తి కల్గించడానికి వీలుగా గ్రామీణ ప్రాంతాల్లో బాపుజీ విజ్ఞాన కేంద్రాల్ని ఏర్పాటు

చేయడమయింది. ఇందులో పని చేసే సిబ్బందిని మూడు శాఖల నుండి తీసుకోవడమయింది. ఎక్కడయితే గ్రంథాలయ సంస్థల ఉద్యోగులు లేరో, అక్కడ వీళ్లు పనిచేస్తున్నారు.

అంతేకాకుండా, లైబ్రేరి సెస్‌ను స్థానిక సంస్థలు సక్రమంగా సకాలంలో చెల్లించడం లేదనే విషయాన్ని నేను ఇంతకు ముందు కూడా సభలో చెప్పాను. ఈ విషయాన్ని పరిశీలించి, స్థానిక సంస్థలు జిల్లా గ్రంథాలయాలకు చెల్లించవలసిన సెస్‌ను ప్రభుత్వ స్థాయిలోనే మినహాయించి, జిల్లా గ్రంథాలయాలకు చెల్లించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది అయిన తరువాత, కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తామని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ 10.00

శ్రీ చాడా వెంకట రెడ్డి:- గాలా గ్రంథాలయాలు మూత పడ్డాయి. రెండవ పాయింటు - ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ స్థానిక సంస్థలకు డబ్బులు వస్తాయి అన్నారు. 2004 లో అంటే రెండు సంవత్సరాలయింది ఈ ప్రశ్న వచ్చి. అప్పుడు కూడా ఇదే జవాబు చెప్పారు. ఇప్పుడు కూడా అదే జవాబు చెబుతున్నారు. అప్పట నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఏమి చేస్తున్నది? స్థానిక సంస్థలు ప్రజల దగ్గర నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నారు. అటువంటి డబ్బు గ్రంథాలయాలకు సమకూర్చడంలో ఎవరు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని తమరి ద్వారా అడుగుతున్నాను. ఇప్పుడు మన భారత దేశంలో కేరళ రాష్ట్రంలో వాళ్లు బ్రహ్మాండంగా యు.పి.ఎస్ స్థాయిలో, హై స్కూల్ స్దాయిలో కూడా గ్రంథాలయాలు ఏర్పాటు చేసి అక్కడ లైబ్రేరియన్స్‌ను ఏర్పాటు చేసి పిల్లలు గ్రంథాలు చదివే ఏర్పాటు చేస్తున్నారు. స్కూలు స్థాయి నుంచే ప్రారంభం చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు ఎలా చదువుతున్నారో అలాగే గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం ద్వారా నాలెడ్జ్ పెంచే ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా 8794 హైస్కూల్స్ ఉన్నాయి. 90,95 శాతం హైస్కూల్స్‌లో గ్రంథాలయాలు లేవు. ఇటువంటి వాటికి సంబంధించి గ్రంథాలయాలు ఏర్పాటు చేసి లైబ్రేరియన్ పోస్టులు క్రియేట్ చేస్తారా? ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది అంటున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఈ ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రంథాలయాలను ఆధునీకరించడం జరుగుతోంది. ఈ లైబ్రరీలను ఏర్పాటు చేయడం ద్వారా పాఠకులు తమకు కావలసిన పుస్తకాలను స్వయంగా ఎంపిక చేసుకోగలుగుతున్నారు. అలాగే పుస్తకాలను కూడా డిజిటలైజ్ చేసి భద్రపరుస్తున్నాము. లైబ్రరీలను కంప్యూటరైజ్ చేస్తున్నాము.

(అంతరాయం)

మూత పడిన గ్రంథాలయాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వాటిని అన్నిటిని కూడా అందరికీ ఉపయోగంలోకి వచ్చేలాగా తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఏ విషయం ఏమీ పురోభివృద్ధి లేదు అనడం వాస్తవం కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2004-2005 సంవత్సరంలో రు.1.59 కోట్ల ఖర్చుతో పుస్తకాలు కొనడం కానీ, గ్రంథాలయాలకు సరఫరా చేయడం కానీ జరిగింది. 2003, 2004, 2005 సంవత్సరాలలో రు.41.85 లక్షల ఖర్చుతో ఫర్నిచర్ కానీ ఇతర పరికరాలు కానీ సమకూర్చడం జరిగింది. 2005-2006 సంవత్సరంలో రు.2.17 కోట్లు ఖర్చు పెట్టి ఫర్నిచర్ సమకూర్చాలని జిల్లా గ్రంథాలయాల బడ్జెటులో కేటాయింపులు చేయడం

జరిగింది. ఆలాగే డిజిటలైజ్డ్ గ్రంథాలయాల గురించి కూడా మేము ఈ రోజు ఆలోచన చేస్తున్నాము. ఈ రోజు రాష్ట్రంలో 22 జిల్లా గ్రంథాలయాలు, 7 ప్రభుత్వ గ్రంథాలయాలు, రాజారామమోహన్ రాయ్ గ్రంథాలయ ఫౌండేషన్ కలకత్తా వారి ఆర్థిక సహాయంతో కంప్యూటరీకరణ ద్వారా గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నాము. సిటీ కేంద్ర గ్రంథాలయము హైదరాబాదు వారు 2002 నాటికి ఈ కంప్యూటరీకరణ పూర్తి చేస్తున్నారు. ఈ రోజు మైక్రోఫిల్మ్‌లలో సమాచారాన్ని భద్రపరచడం చాలా పాత పద్ధతన్న విషయం వాస్తవం. అందువల్ల రాష్ట్రంలో ఉన్న పబ్లిక్ గ్రంథాలయాలలో సమాచారాన్ని పఠన సామాగ్రిని డిజిటల్ ఫార్మేట్స్ గాను, సి.డిల రూపంలోను భద్రపరచడానికి ఆంధ్రప్రదేశ్ మరియు కార్నిమెల్ విశ్వవిద్యాలయం పిట్స్‌బర్గ్ అమెరికా వారి సౌజన్యంతో నిర్వహించి యూనివర్శల్ డిజిటల్ గ్రంథాలయ ప్రాజెక్టును అందుబాటులోఉన్న సమాచారాన్ని భద్రపరచడం జరిగింది. దాని మీద మా శాఖ వారు చైనాకి వెళ్లి వారి సహకారం తీసుకున్నారు.

(అంతరాయం)

వినండి. వింటే అర్థం అవుతుంది. సిబ్బంది కొరత ఉన్న గ్రంథాలయాలలో ప్రత్యామ్నాయంగా సిబ్బందిని నియమించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే కంట్రాక్ట్ బేసిస్ పైన అవసరం అయితే సిబ్బందిని నియమించి, ప్రేరక్‌లను కూడా ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టడం జరుగుతుంది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకట రెడ్డి:- ప్రొటెస్ట్ తెలియజేస్తాము సర్.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు చెప్పారు కదా, ఇంకా ప్రొటెస్ట్ ఏమిటి?

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, ఇది రెండవ సారి ఈ అసెంబ్లీలో ప్రశ్న రావడం. గతంలో ఇచ్చిన ఆన్సరే మళ్లీ మంత్రి గారు అదే జవాబు ఇచ్చారు. ఇప్పుడు మేము అడిగింది – మూత పడిన గ్రంథాలయాలను ఎప్పటిలోగా తెరిపిస్తారు? వాటిని నడిపిస్తారా, లేదా? రెండు సంవత్సరాలుగా గ్రంథాలయ ఉద్యోగుల నియామకం పైన నిషేధం ఉంది. ఆ నిషేధాన్ని ఎత్తివేస్తారా, లేదా అంటే దానికి ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. బ్యాన్ ఉంది అంటున్నారు. నేను ఇంకో విషయం చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. రు.35 కోట్లు వివిధ స్థానిక సంస్థల నుంచి ఇప్పటి వరకు రాబట్టడంలో ఎందుకు విఫలం అవుతున్నారు? అని అడిగితే సరైన సమాధానం లేదు. దానికి సంబంధించి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వమనండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో మొత్తం వేరు వేరు కారణాల వల్ల కొన్ని లైబ్రరీలు మూతపడిన మాట వాస్తవం. వాటిని త్వరలో పునరుద్ధరించడానికి తీసుకునే చర్యల గురించి నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. సిబ్బంది కొరత ఉన్నచోట మూతపడిన గ్రంథాలయాలలో ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేసి ఓపెన్ చెయ్యడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పడం జరిగింది. కాంట్రాక్ట్ పద్ధతి పైన కొంతమందిని తీసుకోవడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా, అవసరమైన దగ్గర ప్రేరకులను ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టడం జరుగుతుంది. ఎప్పటిలోగా బ్యాన్ ఎత్తేస్తారని అడిగారు, దానికి కూడా ఉన్న ఇబ్బందులను గురించి ఒకటికి రెండు సార్లు చెప్పడం జరిగింది. ఈ స్థానిక సంస్థలకు చెల్లించిన ముప్పై కోట్ల రూపాయల సెస్‌ను రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ ఇంకా చెల్లించలేదు. దాని పైన చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే ఫైల్ మూవ్ చేశాము. తప్పనిసరిగా వీలు చూసుకొని ఇవన్నీ పూర్తి చేయడం జరుగుతుంది. రెండు సంవత్సరాల ముందు ప్రశ్న వచ్చినా, ఈరోజు వచ్చినా అదే సమాధానం అంటే మేము

ప్రయత్నం చేస్తున్నాము. ఈ రెండు సంవత్సరాలలో వచ్చిన ఇబ్బంది కాదు. ముప్పై సంవత్సరాలుగా ఉన్నా దానిని పరిశీలన చేసి ఈరోజు తీసుకోవలసిన చర్యలను ఆలోచనలోకి తీసుకొని ఏ విధంగా చేస్తే అందరికీ న్యాయం చేసిన వారమవుతామో ఆ విధంగా మేము చర్యలు తీసుకుంటాము. ప్రజల ఇబ్బందిని తొలగించి వారికి లైబ్రరీలు ఉపయోగపడేలా చేయాలనే ఆలోచనతో మేము అభివృద్ధి చేస్తున్నాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము.

## ఎస్.సి.కార్పోరేషన్ రుణాలను తిరిగి వసూలు చేయుట

ప్రశ్న నెం. 215 (5091)

శ్రీ టి. వెంకటరావు (గుంటూరు 2 )- గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ సంస్థల నుండి రుణాల వసూళ్లకు సంబంధించి రు.18.60 కోట్ల మొత్తం పెండింగులో ఉన్నవిషయం వాస్తవమేనా?

ఆ) వివిధ పథకాల క్రింద మంజూరైన రుణాలను వసూలు చేసేందుకు ఎస్.సి కార్పొరేషను లక్ష్యాలను నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఇ) 8 మాసాలలో రు.30.29 లక్షలు మాత్రమే వసూలు చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్):**

**అ)** లేదండీ.

ఎస్.సి లబ్ధిదారులకు ఇచ్చిన వివిధ పథకాల క్రింద ఎస్.సి కార్పొరేషనుకు రావలసిన వాస్తవ రుణ బకాయిలు రు.326.18 కోట్లు.

**ఆ)** అవునండీ. 2005-06 సంవత్సరానికి, రు.23.84 కోట్ల మొత్తాన్ని వసూలు చేయాలని ఎస్.సి కార్పొరేషను లక్ష్యంగా నిర్ణయించింది.

**ఇ)** లేదండీ. నిర్ణయించిన లక్ష్యానికి గానూ, 2005, డిసెంబరు నాటికి రు.8.75 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమైంది.

**ఈ)** ఎస్.సి కార్పొరేషను రుణాల వసూళ్లను ప్రభుత్వం సమీక్షించి, వివిధ పథకాల క్రింద మిగిలి ఉన్న రుణాలను పెద్ద మొత్తంలో వసూలు చేయవలసి ఉందని కనుగొనడం జరిగింది. అందుచేత, లబ్ధిదారులను చైతన్యపరచి, రుణ వసూలు షెడ్యూలు ప్రకారంగా రెగ్యులరు ప్రాతిపదికపై రుణ బకాయిలను వసూలు చేయాలని నిర్ణయించడ మయింది.

రుణాలను బాగా వసూలు చేయటం వలన మరింత మంది ఎస్.సి లబ్ధిదారులకు ఈ పథకాలను వర్తింప చేయడానికి ఎస్.సి కార్పొరేషనుకు వీలు కలుగుతుంది.

శ్రీ కె. మురళీ మోహన్ (ఎచ్చర్ల):- అధ్యక్షా, ఈ రోజు బకాయిలు చాలావరకు ఎస్సీ లవరకు బాగానే కడుతున్నారు. కొన్ని బకాయిలు బినామీ పేర్ల మీద ఇవ్వడం వల్ల ఈ రోజు చాలా మందిని డిపార్టుమెంట్ పట్టించుకోలేని పరిస్థితి కూడా ఉంది. ముఖ్యంగా ఈ లోన్స్ ఇచ్చి అణగారిని వర్గాలకు ఎస్.సి లకు ఎస్.సి కార్పొరేషన్ ప్రభుత్వం పెట్టడం లోన్స్ ఇవ్వడం కూడా జరుగుతోంది. ఈ లోన్స్ ఇచ్చేటప్పుడు కూడా ముఖ్యంగా

బినామీలు ఎందుకు తీసుకుంటున్నారంటే నిజమైన ఎస్‌సి లబ్ధిదారులు లోన్ తీసుకోవాలంటే మీ అందరికీ తెలుసు.

ఉ.10.10

స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలు అయింది. ఈ రోజు వరకూ ఎస్‌సిలలో చాలా వరకూ కనీసం 10వ తరగతి వరకూ చదువుకోవాలని చదువుకుంటున్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది. దీనిని తీర్చడానికి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా లోన్సు ఇవ్వడం జరుగుతోంది. అయితే లోన్సు ఇచ్చేటప్పుడు చాలా రూల్సు, రెగ్యులేషన్సు పెడుతున్నారు. ఒక లక్ష రూపాయలు పెట్టి ఆటో కొనుక్కోడానికి ఇద్దరు ప్రభుత్వ అధికారులు సెక్యూరిటీ ఇవ్వాలంటున్నారు. కనీసం 5 ఎకరాలు సెక్యూరిటీ ఇవ్వాలట. ఎస్‌సి కార్పొరేషన్ అధికారులకు నిరుద్యోగుల మీద ఇలా ప్రయోగాలు చేస్తూవుండటం వల్ల లోన్సు తీసుకునే పరిస్థితి ఉండటం లేదు. దాని వల్ల బినామీగా తీసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం దీని మీద చర్య తీసుకోవాలి. నిరుద్యోగులకు మనం డబ్బు ఎలా ఇస్తాం? ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఏ విధంగా సంతకాలు పెడతారు? ప్రభుత్వం ఆలోచించాలి. ఎస్‌సి కార్పొరేషన్‌కు మంత్రి గారు డైరెక్షను ఇవ్వాలి.

ఈ రోజు ఒక రిక్షా కొనుక్కోడానికి రూ.2500 అవుతుంది. చాలా తక్కువ ఇన్వెస్ట్‌మెంట్. దానికి రూ.1250 ఎస్‌సి కార్పొరేషన్ ఇస్తామని, మిగిలిన రూ.1250 మీరు కట్టండి అంటున్నారు. లేకపోతే బ్యాంకులో శాంక్షను చేయించుకోమని చెబుతున్నారు. అధ్యక్షా, 50 సంవత్సరాలైంది స్వాతంత్ర్యం వచ్చి. ఎస్‌లను పైకి తీసుకురావాలని ప్రభుత్వం ముందుకు వచ్చినా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. కష్టపడి లోన్సు తెచ్చుకున్నాక నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. అధికారులు ఇళ్ల తలుపులు మూసే పరిస్థితి వచ్చింది. చాలావరకూ లోన్సు ఇవ్వడం లేదు. లోన్సు శాంక్షను చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక పక్కన బినామీ లకు ఇస్తున్నారంటున్నారు. ఇంకో పక్క బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, తగినంతమందికి రుణాలు రావడం లేదని, ఇబ్బందులు పెడుతున్నారని అంటున్నారు. బినామీ రుణాలు ఇవ్వడానికి అవకాశం లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తే, తప్పక నిజమైన లబ్ధిదారులకు రుణాలు చేరతాయనే ఆలోచనతో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ, 20 శాతం మార్జిన్ మనీ, 30 శాతం బ్యాంకు రుణంతో లింకప్ చేసి, లబ్ధిదారులకు రుణాలు ఇవ్వడం జరుగుతోంది. అయితే గత కొన్ని సంవత్సరాల నుంచి బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు గాని, లేదా ప్రభుత్వం వద్ద తీసుకున్న మార్జిన్ మనీ గాని, లబ్ధిదారులు చాలా చోట్ల సకాలంలో చెల్లించకపోవడం అనే కారణం దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు ముందుకు రాకపోవడం, అందువల్ల బ్యాంకుల ద్వారా తగిన రుణాలు దొరకడం లేదన్న మాట వాస్తవం. అందుకోసం బ్యాంకు ఎక్కడైతే కన్సెంట్ ఇస్తుందో ఆ మేరకు వెంటనే అక్కడ గ్రౌండు చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే కమర్షియల్ బ్యాంకులకు ప్రభుత్వం టార్గెట్ ఇస్తున్నాం, ఇంత మంది ఎస్‌సి లబ్ధిదారులకు మీరు రుణాలు ఇవ్వాలని. వాళ్లు రుణాలు ఇచ్చేటప్పుడు గ్రామ సభలు జరిగేటప్పుడు ఎవరైతే గతంలో రుణాలు తీసుకుని అప్పు కట్టకుండా డ్యూస్ ఉన్నారో అటువంటి వారు కాకుండా అప్పులేకుండా క్లీన్ చిట్‌తో ఉన్నవారికి ఇస్తున్నారు. ఉదాహరణకు 2002-03, 2003-04, 2004-05, 2005-06 లకు సంబంధించి నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం బ్యాంకు వారికి 21,934 మందికి ఫిజికల్ టార్గెట్ ఇచ్చాము. అయితే వాళ్లు గ్రౌండ్ చేసింది 2664 మందికి మాత్రమే. 2003-04లో 30,671 మందికి టార్గెట్ పెడితే, 33,835 మందికి గ్రౌండ్ చేశారు. 2004-05లో 40,812 మందికి టార్గెట్ పెడితే 4,650

మందికి మాత్రమే గ్రౌండ్ చేశారు. 2005-06లో 33,342 టార్గెట్ పెడితే 6,585 గ్రౌండు చేశారు. క్రమేపీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ సభ్యులు ఎక్కడైనా బినామీ రుణాలు ఇవ్వడం జరిగి, మీ నోటీసుకు వస్తే, చెబితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. మురళీ మోహన్ : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి ల కోసం ఎన్ఎస్ఎఫ్డిసి బ్యాంకు పెట్టడం జరిగింది. ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే ఎన్ని లోన్సు ఇవ్వడానికి అయినా వాళ్లు సిద్ధంగా ఉన్నారు. మన ప్రభుత్వం చాలావరకు కోఆపరేట్ చేస్తున్నారు ఎస్సి, ఎస్టిలకు. ఎన్ఎస్ఎఫ్డిసి బ్యాంకు వారు కూడా సెక్యూరిటీ ఇవ్వాలని, ప్రభుత్వ అధికారులు ఇవ్వాలని, భూములు ఇవ్వాలని అంటే ఎక్కడ నుంచి తెస్తారు? ఎవరైనా ఉత్సాహంగా ఇండస్ట్రీ పెట్టాలంటే రూ.2 లక్షలు గాని 3 లక్షలు గాని ఇస్తున్నారు. లెదర్ పార్కులో డబ్బు పెట్టాలన్నా, గ్రనేట్ ఫ్యాక్టరీ పెట్టాలన్నా కనీసం రూ.10 లక్షలు ఉండాలి. లబ్ధిదారులకు ఎక్కువ చేయాలని కోరుతున్నాను. లోన్సు కూడా ఇవ్వడం లేదు. చాలా దారుణం. ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగాలపర్తి గ్రామంలో ఏస్సిలకు భూములు కొన్నారు. ఇప్పటికి కూడా వారికి ఇవ్వలేదు. దానికి కారణం చెప్పడం లేదు. కాబట్టి సాంఘిక సంక్షేమ శాఖ వారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకూ మార్జిన్ మనీ ఇచ్చింది రూ.222 కోట్ల 9 లక్షలు. ఇప్పటి వరకూ వసూలు చేసింది రూ.222 కోట్లలో రూ.21.81 లక్షలు. వసూలు కావలసింది రూ.196 కోట్ల 28 లక్షలు . ఎస్సి కార్పొరేషను ద్వారా ఎన్ఎస్ఎఫ్డిసి, ఎన్ఎస్ఎఫ్కెడిసి ల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఎన్ఎస్ఎఫ్డిసి ద్వారా రాష్ట్రంలో రూ.119 కోట్లు మనం రుణాలు ఇచ్చాము. ఇప్పటి వరకూ వసూలు చేసింది రూ.24 కోట్ల 43 లక్షలు. ఇంకా రూ.93 కోట్లు వసూలు కావాలి. ఎన్ఎస్ఎఫ్కెడిసి ద్వారా రూ.21 కోట్ల 42 లక్షలు ఇచ్చాము. ఇప్పటి వరకూ వసూలు చేసింది రూ.3 కోట్ల 94 లక్షలు మాత్రమే. 2005-06లో ఎన్ఎస్ఎఫ్డిసి ద్వారా ఇవ్వవచ్చునని వారు అంటున్నారు. నిజంగా ఇస్తున్నాము. ఈ సంవత్సరం టార్గెట్ రూ.50 కోట్లు. ఇప్పటికే ఈ రోజు వరకూ 2005-06లో రూ.31 కోట్ల 22 లక్షలు ఇవ్వడం జరిగింది. మిగతావి కూడా త్వరలో ఇవ్వడం జరుగుతుంది. ప్రతి జిల్లాకు టార్గెట్ ఫిక్సు చేసి, నిధులు ఇచ్చి, ఆ విధంగా గ్రౌండు చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నాము. వసూలు కూడా గతంలో కంటే మెరుగు అయింది ఈ సంవత్సరం. ఇవ్వడం లేదన్నది కరెక్టు కాదు. ఇప్పటికి ఎన్ఎస్ఎఫ్డిసి ద్వారా ఈ ఒక్క సంవత్సరమే రూ.31 కోట్ల 22 లక్షలు ఇచ్చాము. మిగతా టార్గెట్ రూ.18 కోట్ల 80 లక్షలు త్వరలో ఇవ్వడం జరుగుతుంది.

## హైదరాబాద్ నగరంలో వర్షపు నీటి సమస్య

ప్రశ్న నెం.216(4840)

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. హైదరాబాదు నగరం లోని వర్షపు నీటి సమస్యను పరిష్కరించడానికి లోగడ ఏర్పాటు చేసిన కిర్లోస్కర్ కమిటీ, నివేదికను సమర్పించిన విషయం వాస్తవమేనా; అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఆ. వర్షపు నీటి సమస్యను అధిగమించడానికి కాలువలను వెడల్పు చేసి, ఆధునీకరించడం, కాలువల అన్యాయాక్రమణలను తొలగించడం వంటి చర్యలను సత్వరమే చేపట్టాలని కమిటీ తన నివేదికలో సిఫార్సు చేసిన విషయం కూడ వ్వాసవమేనా?

ఇ. మూసీ నదిని శుద్ధి చేయడం, కాలువలను ఆధునీకరించడం వంటి పనులను ముఖ్యమంత్రి గారు ప్రారంభించినప్పటికీ సదరు పనులు వేగంగా కొనసాగడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. కిర్లోస్కర్ కమిటీ నివేదికను అమలు చేయడానికి, మూసీ ప్యూరిఫికేషన్ పనులను ప్రారంభించడానికి ఎంత కాలం పడుతుంది, సదరు పనులకు నిధులను ఏ విధానంలో సమకూర్చడం జరుగుతుంది?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ. అవునండీ.

కిర్లోస్కర్ కన్సల్టెంట్లు ఈ క్రింది డ్రెయిన్లకు సంబంధించి మాస్టర్ ప్లానును సమర్పించారు.

| | |
|---|---|
| 1. 28 ప్రాథమిక డ్రెయిన్లు | 90.39 కి.మీ. |
| 2. 28 సెకండరీ డ్రెయిన్లు | 59.77 కి.మీ. |
| 3. 15 తృతీయ డ్రెయిన్లు | 19.04 కి.మీ. |
| | ----------- |
| | 169.20 కి.మీ |
| | ------------ |

ఆ. అవునండీ.

మాస్టర్ ప్లానును అనుసరించి, వరద నీటి కాలువల ఆధునికీకరణకు అన్యాయాక్రమణలను తొలగించవలసిన ఆవశ్యకత ఉన్నది.

ఇ. లేదండీ.

కిర్లోస్కర్ కన్సల్టెంట్ల మాస్టర్ ప్లాన్ సిఫారసుల ప్రకారంగా వరద నీటి కాలువల ఆధునికీకరణ పనులను ఇప్పటికే ప్రాధాన్యతా ప్రాతిపదికపై చేపట్టడమయింది.

ఈ . కీలక ప్రాంతాలలోని పనులను రూ.139.30 కోట్ల వ్యయంతో చేపట్టాలని ప్రణాళికను రూపొందించి, రూ.41.70 కోట్ల వ్యయం కాగల పనులను ఇప్పటికే చేపట్టడమయింది. మిగిలిన పనులను 'జెఎన్ఎన్ఆర్ఎం' ఆర్థిక సహాయంతో చేపట్టాలని ప్రతిపాదించడమయింది. మూసీ నీటిని శుద్ధి చేసే పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను హైదరాబాదు మహా నగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి పర్యవేక్షిస్తున్నది.

ఉ.10 .20

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ నగరం గురించి మనందరికి తెలుసు . వర్షం వస్తుంది అంటే ఈ రోజు లో తట్టు ప్రాంతాలు ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నారు . స్లమ్ వాటర్ సమస్య హైదరాబాద్‌ను పట్టిపీడిస్తున్నది . 1962, 1970, 2000, 2005 లలో ఈ నాలుగుసార్లు వచ్చిన భారీవవర్షాల , వరదల వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారు . ఆస్థినష్టం, ప్రాణనష్టం జరిగింది . హైదరాబాద్‌లో వర్షం వస్తే ఒక నీటిచుక్క కూడా భూమిలో ఇంకడానికి అవకాశం లేదు . వర్షం నీరు ఒక చుక్క కూడా బయటకు వెళ్లడానికి డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేయలేదు . హైదరాబాద్ కాంక్రీట్ జంగల్‌గా మారిపోతున్న పరిస్థితి ఉంది . 2000,2005 లో కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకుని , గత సంవత్సరం చెన్నై, ముంబయిలలో ఎదురయిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌లో ముందుచూపుతో ఏర్పాటుచేయాలి . రోజుల తరబడి ప్రజాజీవనం స్థంభించి పోయిన పరిస్థితి ముంబాయి, చెన్నై లలో ఉంది . గత సంవత్సరం నా నియోజకవర్గంలో సిండికేట్ బ్యాంకులో పనిచేస్తున్న డెప్యూటీ మేనేజర్ మహిళా అధికారి డ్రైనేజ్‌లో పడి మూడుకిలోమీటర్ల దూరంలో 18 గంటల తరువాత డెడ్‌బాడీ దొరికిన పరిస్థితి మనకు తెలుసు . రాజ్‌భవన్ ప్రక్కన వున్న లేక్‌వ్యూ గెస్ట్‌హస్ దగ్గరకు వరదనీరు వచ్చి , ముఖ్యమంత్రిగారి కారు గంట అక్కడే హోల్డ్ అయిన పరిస్థితి ఉంది . రాజ్‌భవన్ ప్రాంతాలలోనే ఆ పరిస్థితి ఉంటే లో తట్టు ప్రాంతాల పరిస్థితి ప్రభుత్వం అర్థం చేసుకోవాలి . హైదరాబాద్‌లో మ్యాగ్జిమం రైన్‌ఫాల్ 40 ఎంఎం అయితే, ఈ సంవత్సరం , 2004 లో కూడా 30 నుండి 31 ఎంఎం వర్షం వచ్చింది . ఈ హైదరాబాద్ The maximum rainfall is 44 mm. The carrying capacity of existing drainage system is 12 mm. 75 శాతం వర్షం పడితే డ్రైనేజ్ వ్యవస్థ లేని కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . దీనిని దృష్టిలో పెట్టుకుని , 2000 లో పడిన వర్షం దృష్టిలో పెట్టుకుని ఏర్పడిన కిర్లోస్కర్ కంపెని రిపోర్టు ఇచ్చారు . అందులో పూర్తిగా ఇంప్లిమెంట్ చేయడంలేదు . మంత్రిగారు రు . 139 కోట్లు అవుతుంది అన్నారు . ఆ రిపోర్టు విషయంలో ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో రు . 450 కోట్లు ఇంప్లిమెంట్ చేస్తే అవుతుందని తెలియజేశారు . మంత్రిగారు రు . 139 కోట్లు అని చెప్పారు . స్లమ్ వాటర్‌కు సంబంధించి ప్రాజెక్టు కాస్ట్ రు 450 కోట్లా లేక రు 139 కోట్లా అనేది ప్రభుత్వం చెప్పాలి . కిర్లోస్కర్ కమిటీ Removal of encroachments and rehabilitation of the poor people, removal of all the constructions along with the nalas, proper enforcement of valta, prevention of further sinkage of tanks, lakes and creation of awareness enlisting the political support. ఈ విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలి . మూసీ ప్రక్షాళన విషయం తరువాత అడుగుతాను .

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, జనరల్‌గా చెప్పారు . స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేయండి .

శ్రీ జి . కిషన్ రెడ్డి : సార్, రు 450 కోట్లు ప్రాజెక్టు కాస్ట్ వున్నపుడు మంత్రిగారు రు 139 కోట్లు చెప్పారు . 2000 లో వర్షం వచ్చినపుడు జరిగిన పరిస్థితుల దృష్ట్యా వేసిన కిర్లోస్కర్ కమిటీ రిపోర్టు ఎప్పటిలోగా ప్రారంభం చేస్తారు ? మూసీ ప్రక్షాళనకు సంబంధించి వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా వున్నపుడు ప్రారంభోత్సవం చేశారు . ముఖ్యమంత్రిగారు కూడా ప్రారంభోత్సవం చేశారు . ప్రధానమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేసిన ప్రాజెక్టు ఒకటేనా కాదా ? దీనికి ఎంత ఖర్చు అవుతుంది . ?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్ రెడ్డిగారి ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను . 2000 సంవత్సరంలో వచ్చిన వర్షాలను పురస్కరించుకుని ఆనాటి ప్రభుత్వం కిర్లోస్కర్

కన్సల్టెంట్స్‌తో సమస్య పరిష్కరించడానికి వారికి ఇచ్చారు . వారు దీనికి కావలసిన విధంగా ఒక పథకాన్ని రూపొందించి కొన్ని డ్రైన్లుగా విభజించి ఈ ప్రమాదం నుండి ఈ మహా పట్టణంలో ఉన్న వారి జీవితాలు కాపాడడానికి కావలసిన కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది . కిషన్ రెడ్డిగారు రు . 139 కోట్లు అన్నారు గానీ రు . 400 కోట్లు ఖర్చుపెట్టి నగరంలో ఉన్న సమస్య పరిష్కారం చేయాలని వారు ఇచ్చిన రిపోర్టు ఆధారం చేసుకుని దశలవారీగా ఈ కార్యక్రమాన్ని చేస్తూ వస్తున్నాము . అందుచేత గౌరవసభ్యులకు ఉన్న ఆందోళన కన్నా ప్రభుత్వానికి కూడా ఎక్కువ ఆందోళన ఉంది . దీనిని పరిష్కారం చేయడానికి కార్యక్రమం ప్రారంభించాము . మునిసిపల్ వారు దీనికి కావలసిన డబ్బు కన్సల్టెంట్స్ రిపోర్టు ప్రకారం కేటాయించారు . ఆ డబ్బు ఖర్చు చేస్తున్నాము . మనకు కావలసిన నిధులు సమకూర్చుకుని, నిధులు వున్నాయి, ఇంకా కావలసిన విధంగా సమకూర్చి కిషన్‌రెడ్డిగారు చెప్పిన ఈ ప్రమాదం నుండి మహా నగరంలో ఉన్న ప్రజలకు కావలసిన విధంగా అన్ని సమస్యలు పరిష్కారిస్తామని తమద్వారా మనవిచేస్తున్నాను . అట్లాగే కన్సల్టెన్సీ రు 600 కోట్లు ఇచ్చింది . అయితే ఒకేసారి రు . 600 కోట్లు ఖర్చుచేసే పరిస్థితులు లేవు . అందుచేత మళ్లీ జె.. ఎన్ . యు . ఆర్ . ఎం నుండి ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను . టెక్నికల్ శాంక్షన్ ఐపోయింది . రేపు మీటింగ్ ఉంది . అందులో ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ పాస్ అవుతుంది . డబ్బు వస్తుంది . ఈ విధంగా మునిసిపల్ కార్పొరేషన్ తనకు కావలసిన వనరులు సమకూర్చుకుని ఈ పట్టణంలో ఉన్న ప్రజలకు, ప్రమాదకరమైన సమస్యలు పరిష్కారించాలని నిర్ణయించాము . దానికి కావలసిన కార్యక్రమం చురుకుగా సాగుతున్నది అని గౌరసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి : సార్, మూసీ ప్యూరిఫికేషన్ పనులు ప్రారంభించడానికి ఎంత కాలం పడుతుంది దానికి నిధులు ఏ విధంగా సమకూరుస్తున్నారు ? ప్రధానమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు మూసీ దగ్గర ప్రారంభోత్సవం చేసిన పథకాలు ఒకటా, లేక వేరా ? ఈ పనులు ఎప్పుడు ప్రారంభం చేస్తున్నారు ? క్లారిఫికేషన్ కావాలి మూసీలో నయాపూల్ నుండి చాదర్‌ఘాట్ వరకు ఉన్న ఆక్రమణలు తొలగించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మూసీ కార్యక్రమం ప్రారంభించాము . సాగుతున్నది . ఆక్రమణలు తొలగించడానికి కావలసిన చర్యలు చేపట్టాము . ఇప్పటికే కొన్ని తొలగించి రీటెయినింగ్ వాల్స్ కట్టాము . అశోక్‌నగర్ నాలా ప్రక్షాళన చేయడానికి అక్కడ వున్న ఎక్‌క్రోచ్‌మెంట్స్ తొలగించాము . దానికి రు . 5 కోట్లు ఖర్చుపెట్టాము . అలాగే రు. 1 కోటి ఖర్చుపెట్టి అశోక్‌నగర్ బ్రిడ్జి కట్టడం ప్రారంభం అయింది . ఇంకా చాలా ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉన్నాయి . వాటిని తొలగించి దశలవారీగా ఈ కార్యక్రమం పూర్తి చేస్తాము . కావాలంటే వివరాలు ఉన్నాయి . వాటిని గౌరవసభ్యులు కిషన్ రెడ్డిగారికి అందజేస్తాను . చాలా వివరాలు ఉన్నాయి .

( శ్రీ జి . కిషన్‌రెడ్డి తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు )

## మేళ్ల చెరువులో సి.సి.ఐ. ప్రత్తి సేకరణ కేంద్రం

ప్రశ్న నెం . 217(4788)

శ్రీ ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి (కోదాడ)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ నల్గొండ జిల్లా మల్లచెరువు, మట్టంపల్లి మండలాలలో ప్రత్తి మొత్తం వార్షిక ఉత్పత్తి ఎంత ?
ఆ మల్లచెరువు లేదా మట్టంపల్లిలో సిసి ఐ కాటన్ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయడానికి ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

**వ్యవసాయ శాఖ మంత్రిగారి తరపున (శ్రీ బొత్స సత్యనారాయణ)ః**

అ రెండు మండలాలలోని ప్రత్తి ఉత్పత్తి అంచనాలు ఈ క్రింది విధంగా వున్నాయిః
మల్లచెరువుః ఒక్కొక్కటి 170 కేజీలుగల 16000 బేళ్లు .
మట్టంపల్లి ః ఒక్కొక్కటి 170 కేజీలుగల 10000 బేళ్లు .
ఆ లేదండీ . ప్రస్తుత 2005– 06 సీజనులో మల్లచెరువు లేదా మట్టంపల్లిలో సిసి ఐ కాటన్ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన ఏదీ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు లేదు .

ఉ.10.30

శ్రీ ఎన్. ఉత్తముకుమార్ రెడ్డిః అధ్యక్షా, నల్గొండ జిల్లాల్లో మాగ్జిమం కాటన్ కల్టివేట్ అవుతున్న పరిస్థితి ఉంది మల్ల చెరువు, మట్టంపల్లి మండలాలలో సంవత్సరానికి 1,30,000 క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అవుతోందని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. అక్కడి నుండి రైతులకు అమ్మకాలకు గుంటూరుకు పోవలసి వస్తోంది. మల్లచెరువులోనే సిసిఐ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణః గౌరవ సభ్యులు ఉత్తముకుమార్‌గారు 1.30 లక్షా క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అవుతుంది కాబట్టి సిసిఐ సెంటర్ కావాలని అంటున్నారు. ఈ సెంటర్‌ని ఏర్పాటు చేయాలంటే ముఖ్యంగా 20 కి.మీ. డిస్టెన్స్ మినిమం ఉండాలి. కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేటలో కొత్తగా పర్చేజింగ్ సెంటర్‌ని ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ ఈ సెంటర్ ఏర్పాటు చేయాలంటే ముఖ్యంగా, కొన్ని సదుపాయాలు ఉండాలి. జిన్నింగ్ మిల్స్ ఉండాలి. ప్రైవేట్ ట్రేడర్స్ కూడా ఉండాలి. సిసిఐ అనేది పూర్తిగా నూటికి నూరు శాతం కాదు. ప్రైవేట్ మార్కెట్‌లో అవసరం అయినప్పుడు ఉండాలి. సభ్యులు అడిగినట్లు అవసరం అనుకుంటే వచ్చే సంవత్సరం తప్పకుండా ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తాము.

## నూతన చెరకు విధానం

ప్రశ్న నెం 218(5424)

Sri D. Narendra Kumar (Ponnuru), K. Subbarayudu (Narsapur), Devineni Uma Maheswara Rao (Nandigama), K. Atchannaidu, K. Balarama Krishna

Murthy (Addanki), Ch. Rajeswara Rao (Siricilla),E. Dayakar Rao (Wardhannapeta) - Will the Hon'ble Minister for Tourism and Syugar be pleased to state :

a) Whether it is a fact that the norms fixed by the Central Government for sugar cane price have been changed ;
b) the time by which the changed norms will be implemented ;
c) whether it is a fact that ryots are facing many problems due to the same ; and
d) whether there is any proposal to give more price in addition to the support price fixed by the Central Government ?

**MINISTER FOR TOURISM, SUGAR AND MAJOR INDUSTRIES ( DR. J. GEETHA REDDY) :**

a) Yes Sir;
b) The norms are already implemented ;
c) No Sir ; and
d) There is no proposal to declare State Advised Price and above Statutory Minimum Price fixed by Government of India, in view of orders or Hon'ble High Court of Andhra Pradesh that the State Government is not competent to enhance or decrease the Statutory Minimum Price. However, to ensure a fair and reasonable cane price, the State Government have ordered to pass on entire purchase tax of Rs.60/- per Metric Ton payable by the sugar factories as an incentive to the cane suppliers for 2005-2006 season.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః మంత్రిగారి సమాధానం చూస్తే, కొత్తగా కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్చిన ఈ విధానం వల్ల చెరకు రైతులు దోపిడీకి గురవుతున్నారు. ఆ విషయం వాస్తవం. ముఖ్యంగా దీని వల్ల యజమానులకు తీపి గుళికలు అందుతున్నాయి. కష్టపడి పండించే రైతులకు చేదు గుళికలు అందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వారి విధానాలు మార్పులు చేసినందువల్ల రైతులకు సమస్యలు ఎదురవుతున్నాయంటే వారు లేదన్నారు. ఇది సత్యదూరం అయింది. నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే, వారొకసారి చెరకు పండించే రైతులను పిలిపించి మాట్లాడమనండి. అసోసియేషన్స్ ఉన్నాయి, చెరకు పండించే రైతులున్నారు. కేంద్ర ప్రభుత్వం మార్చిన విధానాల వల్ల చెరకు రైతు దోపిడీకి గురవుతున్నారా లేదా చెప్పమనండి. వారి ప్రాంతాల్లో కూడా చెరకు పండించే రైతులున్నారు. ఒక చెరకు రైతుని అడిగితే, వారు స్పష్టంగా చెబుతారు. 8.5 శాతం బేసిక్ రికవరి నుండి 9 శాతం పెంచడం వల్ల 0.5 శాతం రైతులకు రావలసిన డబ్బులు అవి ఈ రోజు యాజమాన్యాలకు పోతున్నాయి. దీనివల్ల దాదాపు ఈ రాష్ట్రంలో 150 లక్షల టన్నుల చెరకు రైతు పెట్టుబడి చూస్తే రు.75 కోట్లు రైతుకు రావలసిన డబ్బు కేంద్ర ప్రభుత్వం మార్చిన విధానాల వల్ల ఫ్యాక్టరీ యాజమాన్యానికి పోతోంది. రెండవది పీక్ రికవరి చెప్పారు. ఇంతకుముందు డిసెంబర్ నుండి మార్చ్ వరకూ తీసుకునేవారు. అప్పుడు చెరకు ఉత్పత్తికానీ, చెరకు రికవరి శాతం ఆ సమయంలో ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఒకవేళ సీజన్ మొత్తం జనవరి నుండి జూన్ వరకు ఫ్యాక్టరీ రన్ అయితే మార్చినందువల్ల రైతుకు దాదాపు రావలసిన డబ్బు రు.75 కోట్లు అదీ ఒక ఫ్యాక్టరీలో పోతోంది. ఇక్కడ ఈ రెండు అంశాలు తీసుకుంటే రు.150 కోట్ల వరకు రైతుల డబ్బు యాజమాన్యాలకు కట్టబెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానం ఉందని స్పష్టమవుతోంది. ఇంకొకటి కూడా అడిగాము. కేంద్ర ప్రభుత్వం మరొక మార్పు తీసుకువచ్చింది. అన్ సీజన్‌లో రా షుగర్ ఇంపోర్ట్ చేసుకోవచ్చని అన్నారు. దాని మీద ఎటువంటి సెస్ లేదు. ప్రాసెస్ చేసుకొని అమ్ముకుంటే ఎంత మొత్తం దిగుమతి చేసుకున్నారో అంత మొత్తం రెండు సంవత్సరాల తరువాత ఎగుమతి చేసుకోవచ్చని చెప్పారు. బయట దేశాలలో పనికిరాని షుగర్ దానిని అన్ సీజన్‌లో ఇంపోర్ట్

చేసుకొని ఇక్కడ కన్జూమర్‌కి అమ్ముతున్నారు. ఇక్కడ పండిన నాణ్యమైన పంచదార ఎటువంటి నిబంధనలు లేకుండా అక్కడికి పంపడానికి ఏర్పాటు చేయడం జరిగింది. దాని వల్ల డిమాండ్ సప్లయి ఏదైనా, రైతులకు కాదు. ఇది కూడా చెరకు ఫ్యాకరీలకు ఉపయోగపడుతుంది. దీని వల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం ఉండదు. ఈ రెండు, మూడు సంవత్సరాలు చూస్తే బయట మార్కెట్‌లో ఏ విధంగా చక్కెర ధర పెరిగిందో ఏ విధంగా మొలాసిస్ ధరలు పెరిగాయో , యాజమాన్యాలు ఏ విధంగా లాబల బాటలో కంపెనీలు పోతున్నాయో చూస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం షుగర్ లాబీలో ఒత్తిడులకు లొంగి మార్చిన విధానం వల్ల రు.150 కోట్ల డబ్బులు ఫ్యాక్టరీలు దాచుకుంటున్నాయనేది స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల మీద అదనంగా చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటే, మంత్రిగారు మేము పర్చేజ్ టాక్స్ రైతులకు ఇస్తున్నామని అన్నారు. ఈ రోజు రైతులకు పర్చేజ్ ట్యాక్స్ ఇవ్వడం కాదు. ఎప్పటి నుండో పర్చేజ్ టాక్స్ ఉంది. గతంలో ప్రభుత్వాలు ఈ పర్చేజ్ టాక్స్ రైతులకు చెల్లించే విధంగా నిర్ణయించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ధర నిర్ణయించుకునే అవకాశం ఉండింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకున్న ధర మీద కనీస సలహా ధర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సుప్రీం కోర్ట్‌కి వెళ్లి కంపెనీలకి క్లియర్‌గా జడ్జిమెంట్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి కనీస సలహా ధర నిర్ణయించే అధికారం ఉంది.

ఉ.10.40

రాష్ట్రానికి సంబంధించింది, కాబట్టి హైకోర్టులో రిట్ వేసుకొని, చేసుకోవాలని 5.5.2004న చెప్పారు. వాస్తవంగా, ఇప్పటి వరకు ప్రభుత్వం దీని విషయమై ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను. సుప్రీం కోర్టులో మన రాష్ట్రానికి సంబంధించిన వారే కాకుండా, ఇతర రాష్ట్రాల వారు కూడా వేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నవేయండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం మూడు వందల కోట్ల రూపాయలు ..........

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ అవర్‌లో మీరు ప్రశ్నలు వేయండి. ఉపన్యాసాలు ఇస్తుంటే ఎట్లా.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- ఉపన్యాసాలు ఏమిటి సార్.

మిస్టర్ స్పీకర్ :- డిబేట్‌పై వెళ్లినప్పుడు సుదీర్ఘంగా మాట్లాడండి. క్వశ్చన్ అవర్‌లోప్రశ్నలు వేయాలి.

(అంతరాయం )

డా. జె. గీతారెడ్డి :- గౌరవ సభ్యులు మాట్లాడుతూ, యు.పి.ఏ. ప్రభుత్వంలో 9 శాతం రికవరి పెట్టిందని చెప్పారు. పీక్ రికవరి పిరియడ్ బదులు అవరేజ్‌లో పెట్టారని చెప్పారు. That is the Government policy. ఇది ఒక్క రాష్ట్రానికి సంబంధించింది కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ప్రతి ఒక్క స్టేట్ నుండి అఫీషియల్స్ వెళ్లి రేటు నిర్ణయం తీసుకొంటారు. వారు ఇచ్చిన ఎస్.ఎమ్.పి. రేటు 975 పర్ మెట్రిక్ టన్. మన అధికారులు చెప్పింది 920 పర్ మెట్రిక్ టన్ అని తెలియజేస్తున్నాను. 8.5 బేసిక్ రికవరి పెట్టలని మని

అధికారులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పారు. To endorse the peak recovery period అని కూడా చెప్పాము. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. రైతుల గురించి ప్రో ఆక్టీవ్, ప్రో ఫార్మర్ ప్రభుత్వం. రైతులను ఆదుకోడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఈ ప్రభుత్వానికి బాగా తెలుసు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఫ్యాక్టరీలను సిక్ ఫ్యాక్టరీస్‌గా మార్చారు. మీరు నాకు అ వకాశం ఇవ్వండి. వాటి గురించి చెపుతాను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారు, వారడిగిన సప్లిమెంటరీ ప్రశ్నలపై సమాధానం చెప్పండి.

శ్రీమడి డా. జె.గీతారెడ్డి :- అడీషనల్ ప్రైస్ గురించి ఎస్.ఏ.పి. మనం ముందు ఇస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు :- వారు ఏమి రిప్లై ఇస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఎస్.ఏ.పి. పైన మాట్లాడుతున్నారు. వారు చెపుతున్నది వినండి. రిలవె ంట్ సప్లిమెంటరీల పైన మీకు సమాధానం ఇస్తున్నారు.

శ్రీమతి డా.జె.గీతారెడ్డి :- ఎస్.ఎ.పి. ముందు కూడా ఇచ్చారు. ఎస్.ఏ.పి. ఎందుకు ఇవ్వలేకపోతున్నామంటే KCP Sugars has మరి మేము కూడా వారికి వ్యతిరేకంగా కోర్టుకి వెళ్లాము. అక్కడ వారు మమ్మల్ని రిజక్ట్ చేయడం జరిగింది. We have put మేము రైతులకు అనుకూలంగా ఉన్నాం. కాబట్టే, ఎస్.ఏ.పి. ఇస్తామని సుప్రీం కోర్టుకి వెళ్లడం జరిగింది. మళ్లీ సుప్రీం కోర్టు ఏమన్నదంటే We have a State Act ఇది బాగా చదివి నిర్ణయాలు తీసుమని చెప్పింది. Again ఈ రోజు హైకోర్టుకి వెళితే మన అడ్వకేట్ జనర్ has opined అని చెప్పి On the 3rd of December 2005. When it is in Court రైతులకు ఇస్తున్నటుంటే, రైతుబాంధవుడైన మా ముఖ్యమంత్రి గారు అనేక విధాలుగా రైతులను ఆదుకొంటున్నారు. వారు (తెలుగుదేశం ) ఫ్యాక్టరీలను సిక్ చేసి, అమ్మేసి మళ్లీ, ఇక్కడ వీటి విషయం మాట్లాడడం శోచనీయంగా ఉంది. వారు హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ 11 కోట్లకు అమ్మేశారు. అలాగే ఏ.ఎస్.ఎన్ షుగర్ ఫ్యాక్టరీని, నంద్యాల షుగర్‌ఫ్యాక్టరీని, వెస్ట్ గోదావరిని, పాలేరు షుగర్ ఫ్యాక్టరీని , ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరీ తదితర ఫ్యాక్టరీలను అమ్మేశారు.

(అంతరాయం)

నేను వచ్చిన తరువాత, రైతుల కోరిక మేరకు, ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం పూర్తి చేసుకొని, చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీలో 25 శాతం బిడ్ తీసుకొన్నాము. వెంకటేశ్వర కోఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీలో 25 శాతం బిడ్ తీసుకొన్నాము. కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీలో 25 శాతం బిడ్ తీసుకొన్నాము. ఫుల్ అమౌంట్ పే చేశాము. రివైవ్ చేశాము. రివైవ్ చేసిన తరువాత, ఈ రెండు సీజన్స్‌లోనే మా ఫ్యాక్టరీలు లాభాలలో ఉన్నాయని చెపుతున్నాను. సిక్ చేసిన ఫ్యాక్టరీలను రివైవ్ చేసిన తరువాత ఈ రోజు ఎటికొప్పాక కి 420 లక్షల రూపాయలు లాభం వచ్చింది. చోడవరం 490 లక్షల రూపాయల లాభంతో ఉంది. తాండవ షుగర్ ఫ్యాక్టరీ 790 లక్షల రూపాయల

లాభంతోనూ, చిత్తూరు 257 లక్షల లాభాలతోనూ, ఎన్.వి.ఆర్ షుగర్ ఫ్యాక్టరీ 158 లక్షల లాభాలతోనూ, శ్రీ వెంకటేశ్వరా షుగర్ ఫ్యాక్టరీ 235 లక్షల లాభం తోనూ ఉన్నాయి. కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీని మోడ్రనైజేషన్ చేసి వదిలివేసిన తరువాత మేము 465 లక్షల రూపాయల లాభం తీసుకు వచ్చాము. మా ప్రభుత్వం చక్కెర రైతులను ఆదుకోడానికి అన్ని చర్యలు తీసుకొంటోందని తెలియజేస్తున్నాను. కడప షుగర్ ఫ్యాక్టరీని కూడా మేము రివైవ్ చేస్తున్నాము.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- అధ్యక్షా, ఇంతకు ముందు నేను మాట్లాడుతున్నప్పుడు, మీరు ఉపన్యాసాలు చేయకుండా ప్రశ్నలు వేయండని చెప్పారు. మీరు రికార్డులు చూడండి. నేను ఫ్యాక్టరీల గురించి మాట్లాడలేదు. అయినా మంత్రి గారు ఫ్యాక్టరీల గురించి సమాధానం చెపుతున్నారు. లాభాల గురించి సపరేట్‌గా చర్చ పెడితే మేము కూడా అన్ని విషయాలపై మాట్లాడతాము. ఈ ప్రశ్న చెరకు రైతుకి కేంద్ర ప్రభుత్వ విధానాలలో వచ్చిన మార్పుల వల్ల రైతులు నష్టపోతున్న విధానం గురించి నేను సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాను. మంత్రి గారు చెప్పిందేమంటే షుగర్ ఫ్యాక్టరీలు ఎన్ని లాభాల్లో ఉన్నాయి, ఏన్ని లేవు ఎన్ని అమ్మేశారో వాటి గురించి చెప్పారు. మీరు మమ్మల్ని కాదు, మంత్రులను కూడా వార్న్ చేయాల్సిన పరిస్థితి ఉంది.

MR.SPEAKER : Let me set the records straight, మీరు అడిగినప్పుడు, మంత్రి గారు మాట్లాడుతూ, కోర్టుకి సంబంధించిన విషయాలు కూడా చెప్పారు. సుప్రీం కోర్టు నుండి again it has come back to the State High Court దీంట్లో అడ్వకేట్ జనరల్ రిమార్క్స్ చెప్పడం జరిగింది. Where is the దాంట్లో Sugar Industry is going well అనే మాట చెప్పారు.

శ్రీ డి.నరేంద్ర కుమార్ :- అధ్యక్షా, ఈ ప్రశ్న షుగర్ ఇండ్రస్టీస్ రివైవల్ గురించి కాదు. చెరకు రైతులకు మద్దతు ధరకు సంబందించింది. దయచేసి మంత్రి గార్కి అర్థం కాకపోతే నేనేమి చేయలేదు. మాకు ఈ విషయంలో స్పష్టత ఉంది. ఆ స్థానంలో ఉన్న మీరు మాతోబాటు వారిని కూడా కట్టడి చేయాలి.
ఉ. 10.50

నేను మంత్రి గారిని కోరేదేమంటే, వారే తమ మాటలలో చెబుతున్నారు. రాష్ట్రంలో రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో, కాంగ్రెసు ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఉందని. కాంగ్రెసు ప్రభుత్వం నేతృత్వంలో రైతులకు ఈ విధంగా రూ. 150 కోట్ల దాకా కేంద్ర ప్రభుత్వం యు.పి.ఎ. నిర్ణయించిన విధానాల వల్ల రూ.150 కోట్లు రైతుల డబ్బు ఫ్యాక్టరీలకు అప్పనంగా కట్టబెడుతూ ఉంది. అక్కడే రైతు వ్యతిరేక ప్రభుత్వమని వాళ్లు చెబుతున్నారు. నేను అడుగుతున్నది, మీరు అధికారులకు ఒక లెటర్ రాసేమన్నారు. రాష్ట్రం ఆల్ పార్టీ డెలిగేషను తీసుకువెళ్లి, కేంద్ర ప్రభుత్వాన్ని మార్పులు చేయాలని కోరితే బాగుంటుంది. మన రాష్ట్ర రైతులకు సంబంధించిన రూ.150 కోట్లు ఉన్నపుడు కేంద్ర ప్రభుత్వం వద్దకు మన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆల్ పార్టీ డెలిగేషన్ తీసుకువెళ్లే ఆలోచన ఏమైనా ఉందా? సుప్రీం కోర్టు జడ్జిమెంటు గురించి అడుగుతున్నాను. నాలుగైదు సంవత్సరాల క్రితం రూ.125 రూపాయలు ఇచ్చేవారు. నేను గౌరవ మంత్రి గారిని కోరేది, త్వరితగతిన కనీసం ఆ మద్దతు ధర ఇచ్చే విధంగా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వానికి దాని వల్ల ఒక్క రూపాయి భారం అదనంగా పడదు. రాష్ట్ర సలహా ధర మనం నిర్ణయించిన దానిని చెల్లించవలసిన బాధ్యత సుగర్ ఫ్యాక్టరీ వారికి ఉంది. హైకోర్టు త్వరిత గతిని దానిని పరిష్కరించినట్లయితే, దాదాపు రైతులకు రూ.200 కోట్లు

వస్తుంది. ఆ విధమైన చర్యలు ఏమైనా మంత్రి గారు తీసుకుంటున్నారా అని, చర్యలు తీసుకోవాలని మీ ద్వారా డిమాండు చేస్తున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డి : వారు రెండు అంశాలపై చెప్పారు. Let me first answer the second part. I would like to quote in the chronological order. సుప్రీం కోర్టు రెమిట్ చేసిన తర్వాత మనం చెప్పడం జరిగింది. We have reminded the Government Pleader and the Advocate General to speed up the matter and post the case for final hearing. మేము కొన్ని లెటర్సు పంపించాము. We have been continuously sending the letters in this regard. This itself shows our commitment to get the judgement as fast as we can. ఎంత త్వరగా జడ్జిమెంటు వస్తే రైతులకు అంత బాగుంటుంది. ఈ రోజు చెరుకు రైతులకు ఈ రాష్ట్రంలో సుఖంగా ఉంది. వాళ్ల టైములో సమస్యలు ఫేస్ చేశారు. రాజశేఖర రెడ్డి గారి టైములో అలా లేదు. ఆల్ పార్టీ వారు కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం గురించి అడిగేరు. నేను దానిని గురించి పరిశీలించి వారికి చెబుతాను.

## రోడ్లకు ఇరువైపుల చెట్ల పెంపకం

ప్రశ్న నెం .219(5137)

శ్రీ ఎస్ . ఉదయభాను (జగ్గయ్యపేట)- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు నిరుద్యోగులకు నిరుపయోగమైన బంజరు భూముల లోని రోడ్లకు ఇరువైపులా పండ్ల చెట్లను, ఇతర చెట్లను పెంచే బాధ్యతను అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి ( శ్రీ ఎస్. విజయ రామరాజు) :**

అ. లేదండీ. మొక్కలను నాటే ఉపాధి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి కల్పన పథకానికి (ఎపిఆర్ఇజి) జత చేయడం అయింది. ఇది స్వతంత్ర పథకం కాదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, జాతీయ స్థాయిలో మాసవాళిన తీవ్రంగా ఆందోళనకు గురి చేసే సమస్య లలో ముఖ్యమైంది పర్యావరణం. ఇది కాపాడాలంటే ముఖ్యంగా మనం రాష్ట్రంలో రోడ్ల పక్కన ఉన్నటువంటి చెట్లను, మొక్కలను సంరక్షించడం చేయాలి. అలాగే వాతావరణం కాపాడాలంటే మొక్కలు నాటడం ప్రధానమైనది. ఈ విషయంలో గత ప్రభుత్వం సామాజిక వన సంరక్షణ సంఘాలను పెట్టి, కేవలం కొన్ని మొక్కలు నాటి, వన సంరక్షణ బాధ్యత సరిగా నిర్వహించలేదు. కేవలం మొక్కలు నాటడం చేసింది తప్ప, మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోకపోవడం వల్ల, ఈ రోజు వాతావరణంలో మార్పుల వల్ల, తుపానుల వల్ల అనేక ప్రాంతాలలో వాతావరణంలో మార్పులు వచ్చాయి. అనేక చోట్ల మొక్కలు, చెట్లు పడిపోవడం జరిగింది.

కనీసం జంట నగరాలలో కూడా మొక్కలు పెంచడంలో హోటల్ యజమానులు, షాపుల వారు తమకు అవి అడ్డు వస్తున్నాయని కొట్టి వేస్తున్నారు. వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం లేదు. వీటిని సంరక్షించే బాధ్యత కేవలం అటవీ శాఖే కాకుండా పంచాయతీ రాజ్ రోడ్లు, జిల్లా పరిషత్ రోడ్లు, ఆర్ అండ్ బి శాఖ రోడ్సు, ఇరిగేషను శాఖ వారు అందరూ కూడా అంటే ఈ 5 శాఖల వారు బాధ్యత తీసుకుని, కాల్వల పక్కన, చెరువుల పక్కన ఆర్ అండ్ బి రోడ్ల మధ్య బి.ఓ.టి. సిస్టం మొక్కలను తప్పనిసరిగా నాటే విధంగా మరియు సంరక్షించే విధంగా బాధ్యత తీసుకుంటే పర్యావరణానికి న్యాయం జరుగుతుంది. పంచాయతీరాజ్ ప్రతి 10 కిలోమీటర్లకు మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి. మనకు యువజన సంఘాలు, డ్వాక్రా గ్రూప్సు, రాజీవ్ యువశక్తి వారికి నిరుద్యోగ భృతి కల్పించే విధంగా వారు మొక్కలను తప్పనిసరిగా కాపాడాలని లక్షలాది రూపాయలు, కోట్లాది రూపాయల మొక్కలు నాటుతున్నాం. కాని ఒక్క సంవత్సరంలోనే ఆ మొక్కలు కనబడకుండా పోతున్నాయి. ఆ మొక్కలను సంరక్షించే బాధ్యత ఒక అటవీ శాఖ కాకుండా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అన్నీ కలిపి చేస్తే తప్పకుండా ఇది విజయవంతం అవుతుందని, తద్వారా వాతావరణ సమతౌల్యం కాపాడటానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయ రామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న కు నేను సూక్ష్మంగా సమాధానం చెబుతాను. ఈ మొక్కలు నాటే కార్యక్రమం మానివేశారన్నారు. అది వాస్తవం కాదు. దీనికి ప్రత్యేకమైన పథకం ఉందా అంతే, ప్రత్యేకమైన పథకం లేదు. దానిని వేరే డిపార్టుమెంట్సులోకి లింకప్ చేయడం జరిగింది. ఉదాహరణకు, నిరుద్యోగులకు వారి ఉపాధి కొరకు పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు పెంచే విధంగా కార్యక్రమం ఇవ్వడం జరుగుతున్నది. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో సంపూర్ణ రోజ్‌గార్ యోజన కింద 2002-03 సంవత్సరంలో 50 కిలోమీటర్ల రోడ్డు పొడవునా మొక్కలు వేయడం జరిగింది. అలాగే 2003-04లో 147 కిలోమీటర్లు, 2004-05లో 60 కిలోమీటర్లు, 2005-06లో 140 కిలోమీటర్ల పొడవున మొక్కలు వేయడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా సుమారు 650 కిలోమీటర్ల ఎవెన్యూ ప్లాంటేషన్ అంటే రహదారుల పక్కన మొక్కలు నాటే ప్రక్రియ జరుగుతున్నది. మొక్కలు నరకడం అనేది దీనికి సంబంధించింది. మొక్కలు నరకడం అంటే, వోల్టా చట్టం కింద వస్తుంది. దీనికింద ఎవరైతే మొక్కలు ఇల్లీగల్‌గా కట్ చేస్తారో వారిపై తగిన చర్యలు మేము తీసుకుంటాము. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ఉంది. దీనిలో 20 శాతం డబ్బు కేవలం మొక్కలు నాటడానికే ఉంది. నేషనల్ హైవే కి సంబంధించి 6 జిల్లాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, చిత్తూరు , ప్రకాశం జిల్లాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది.

## స్వల్పవ్యవధి ప్రశ్న

MR. SPEAKER: **Short Notice Question No.5324-H (219-A) has been postponed** at the request of the Member.

## గద్వాల్‌వద్ద తోలు ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి లెదర్ పార్కును ఏర్పాటుచేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.**219-బి(5324-ఇ)**

Smt. D.K. Aruna (Gadwal) -Will the Minister for Tourism, Sugar, Major Industries, Commerce and Export Promotion, Major Industries be pleased to state:

a) Whether it is a fact that there is sizeable population of cobblers and availability of adequate leather in Gadwal Area;

b) If so, the Government consider establishing a leather park and encouraging development of leather based small industries for manufacture of quality leather goods at Gadwal to ensure local area development?

**MINISTER FOR TOURISM (DR. J. GEETHA REDDY):**

a) Yes, sir. The S.C., population of the Gadwal Mandal is 9,490 i.e., 1.75% of the total S.C. population of 5,42,380 of the district. The Live Stock pupulation of the Gadwal Mandal 94,351 i.e., 2.63% of the total Live Stock pupulation of 35,88,764 of the district.

b) At present LIDCAP has been requested to establish a Leather Park in Gadwal, after ascertaining feasibility.

ఉ.11.00

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో ఎంతమంది చర్మకారులు ఉన్నారో అనే విషయం తెలుపలేదు. చెప్పులు కుట్టుకొని జీవిస్తున్న కుటుంబాలు వారు 600 పైనే ఉన్నారు. గద్వాల మండలం గురించి నేను చెప్పడం జరిగింది. మొత్తం గద్వాల నియోజకవర్గంలో దాదాపు 4 లక్షలపైన పశువులు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలోనే వెనుకబడిన జిల్లాగా ప్రఖ్యాతి గాంచింది. దేశంలో ఏ మూల నిర్మాణ కార్యక్రమాలు జరిగినా వ్యవసాయం జరిగినా అందులో పాలమూరి వాసి శ్రమ లేకుండా లేవు అనేది అతిశయోక్తి కాదు. దేశాన్ని ఉద్ధరించే ఈ పాలమూరి వాసి స్వంత సామర్ధ్యాన్ని జిల్లాలోనే ఉపయోగించుకొనే విధంగా చెప్పులు కుట్టుకొనే కుటుంబాలే కాకుండా ఆశక్తి ఉన్నటువంటి వ్యక్తులందరిని సమీకరించి వారికి స్వల్పకాలిక లేదా దీర్ఘకాలిక శిక్షణ అవగాహన కల్పించి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా తగినటువంటి స్వయంసహాయక బృందాలు ఏర్పాటు చేసి తక్కువ వడ్డీకి రుణాలు అందచేసి నూతన లెదర్ పార్క్‌ను ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. వ్యక్తి గతంగా లెదర్ పార్కులు చిన్న కేటాయింపుల కోసం చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు స్వయంసహాయక బృందాలకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తే బాగుంటుంది. మన పొరుగున ఉన్నటువంటి చెన్నైలో సెంట్రల్ లెదర్ ఇన్‌స్ట్యూట్ వున్నది. దేశ స్థాయి, అంతర్జాతీయ స్థాయి వాటి సంస్థల సహకారంతోనే మన నవీన పద్దతుల్లో నాణ్యత ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో చెల్లుబాటు అయ్యే విధంగా అటువంటి ఉత్పత్తుల కోసం మెరుగైన ఎగుమతులు అవకాశాలు వుండే విధంగా శిక్షణ ఇప్పించి కేవలం చెప్పులే కాకుండా లెదర్‌తో తయారుచేసే వివిధ రకాలు ఉదాహరణకు కోట్‌లు, జర్కిన్, పర్సులు, వివిధ రకాలు లెదర్ దాంట్లో గద్వాల్‌లో చర్మకారులకే కాకుండా ఇతరులకు ట్రైనింగ్ ఇప్పించి,, గద్వాల్‌లో లెదర్ పార్కు ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎప్ప టిలోగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అరుణగారు చెప్పినట్టుగా, వారు చెప్పేది ప్రభుత్వ ఆలోచన అదే విధంగా వున్నది. Objectives of LIDCAP ఒకసారి చదివి వినిపిస్తాను. " Formation of self-help groups, infrastructure development, skill upgradation, introduction of modern technologies, arranging of leather exhibitions and development of chain footwear and leather shops - not only footwear and leathershops but also like handicrafts - లేపాక్షి

మాదిరిగా చేయాలని వుంది. And also arranging training and skill development activities in the ongoing activities, providing of opportunities to leather artisans in the seventeen mini leather parks situated in various parts of the state. అదే కాకుండా providing marketing amenities. వాళ్లు చేసిన దానికి మార్కెట్ ఎవెన్యూస్ కూడా మేము రోడ్ సైడ్ బంక్స్ కాని రిటేల్ అవుట్‌లెట్ లైక్ షో రూమ్స్ పార్టిసిపేటింగ్ ఇన్ ద ఎగ్జిబిషన్ కాని చేస్తున్నాము. దీనివల్ల we are also providing employment opportunities through various programmes. " సెల్ఫ్ ఎంప్లాయిమెంటు opportunities కూడా రాజీవ్ యువశక్తి ద్వారా ఇస్తున్నాము. మేము ఇచ్చిన లెదర్ పార్క్, మిని లెదర్ పార్క్స్ కాని రాష్ట్ర వ్యాప్తంగా 17 ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా వాసులు అందరు వలస పోతున్నారు అలాంటి జిల్లాను గుర్తించి పాలమూరులో జంగంకుంటలో ఒక లెదర్ పార్కు ఇవ్వడం జరిగింది. పోలేపల్లి గ్రామంలో ఒక మిని పార్కు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు లిడ్‌క్యాప్ వాళ్లని ఇన్‌స్ట్రక్టు చేస్తూ వారి కోరకమేరకు వెళ్లి గద్వాల్‌లో పరిశీలించి ఫీజ్‌బుల్టి రిపోర్టు తీసుకొని రమ్మన్నాము.

## జీరో అవర్

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు కొండలరావుగారిపైన వరంగల్ జిల్లా పోలీసులు కక్ష కట్టారు.తప్పుడు కేసు పెట్టారు, జైల్‌పాల్ చేశారు. నక్సలైట్లుతో కొండలరావుగారికి సంబంధం వుంది అంటూ వరంగల్ పోలీసులు వేదింపులకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం వరంగల్ ఎస్.పి.గా వున్న స్టీఫెన్ రవీంద్రగారు కొద్ది మాసాల క్రితం బెల్లంపల్లి ఒ.ఎస్.డి.గా ఉన్నప్పుడు కొండలరావుగారిపైన తప్పుడు కేసు పెడితే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు నిరసన తెల్పారు. జర్నలిస్టులు ఆందోళన ఫలితంగా స్టీఫెన్ రవీంద్రగారు కేసును ఉపసంహరించుకున్నారు. ఆ కోపంతో ప్రస్తుతం వరంగల్ జిల్లా ఎస్.పి.గా ఉన్న స్టీఫెన్ రవీంద్రగారు మళ్లీ అక్రమ కేసులు కొండలరావు గారి పైన బనాయించారు. తప్పుడు కేసులు వెంటనే ఎత్తి వేయాలని, ఆయనను విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.గతంలో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో కొండలరావుగారిపైన తప్పుడు కేసు పెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు స్వయంగా శాసన సభలో ప్రభుత్వాన్ని విమర్శించారు. వారి పాలనలో కూడా కొండలరావుగారిపై వేదింపులు తప్పలేదు. ఈ ప్రభుత్వం జర్నలిస్టులపైన ఇంత కక్ష కట్టి ఎందుకు చేస్తు న్నదో అర్థం కావడం లేదు. ఈ మధ్యన దివాకరరెడ్డిగారు ఒక జర్నలిస్టుపై వాళ్లతోటి బెదిరింపులు, వాళ్లను చాల నీచంగా ప్రెస్ కాన్ఫరెన్సులో మాట్లాడడం ఇవి అన్ని జరుగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం జర్నలిస్టుపైన చర్యలు బంద్ చేయాలని వెంటనే కొండలరావును విడిపించాలని నేను డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకుంటూ వారు ఒక విషయాన్ని ప్రస్తావించారు, కాబట్టి దానిని క్లారిఫై చేయవలసిన బాధ్యత నా పైన వుందని మనవిచేస్తున్నాను. నాకు రెండు నిముషాలు టైమ్ ఇవ్వలసిందిగా తమర్ని కోరుతున్నాను. మొన్నటి రోజు అనంతపురంలో..... ............................

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతరాయం కల్గించారు)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు సభ్యులు మాట్లాడంవల్ల వారు చెబుతున్నారు.

శ్రీ జె.సి.దివాకరెడ్డి: అధ్యక్షా, మొన్న 18వ తారీఖున అనంతపురంలో డిడిఆర్‌సి మీటింగ్ జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అవునండీ వారు చెబుతున్నారు. ఏమి కావాలి మీకు, అవునండీ మొదలు మీ పేరే పెట్టాను. ఇక్కడ లేరు. I will come back to you. మీ అబ్జక్షన్ ఏమిటండీ, మొదట టిడిపి సభ్యులను పిల్చాను, సభ్యులు లేరు. అవును దేవేందర్‌గౌడ్‌గారి పేరుతో స్లిప్ పంపించారు. వారులేరు. లేకుంటే నెక్స్ట్ మెంబరు దగ్గరకు వెళ్లాను. What is wrong in it? మీ పార్టీ పేరు పిల్చాను, మీరు లేకుంటేనే నెక్స్ట్ మెంబరు దగ్గరకు వెళ్లాను. వారు మాట్లాడుతున్నారు I have called T.D.P., but the Member was not there. So I went to the next member. మీకు అభ్యంతరాలు ఏమి ఉన్నాయి. మీ పేరు పిల్చినా ఇక్కడ ఏమో సభ్యులు లేరు టిడిపి తరుపున దేవేందర్‌గౌడ్‌గారు అని మీరు స్లిప్ పంపారు. So I went to the next Member. వారు వచ్చిన తరువాత మాట్లాడిద్దామని, ఏముంది దాంట్లో ? I don't understand what is wrong in it. I will come back to you.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, సభ్యులకు నా విజ్ఞప్తి దయచేసి రెండు నిముషాలు సైలెంట్‌గా కూర్చొవలసిందిగా కోరుతున్నాను. మొన్న 18వ తారీఖున అనంతపురంలో డిడిఆర్‌సి మీటింగ్ జరిగింది. డిడిఆర్‌సి మీటింగ్ అయిపోయిన తరువాత, ఒక అరగంట మిగతా మా మిత్రులతోను, అధికారులతోను మాట్లాడిన తరువాత బయటకు వచ్చిన తరువాత టివి 9 ఆయన వచ్చాడు, తరువాత ఈనాడు పేపర్ ఆయన వచ్చాడు, ఈనాడు పేపర్ ఆయన మీరు పంచాయితీలను కుదుస్తున్నారా లేదా అంటే 22వ తారీఖున అఖిలపక్షం మీటింగ్ పెడుతున్నాను అండీ ఆ మీటింగ్ తరువాత దాని నిర్ణయాన్ని ప్రకటించడం జరుగుతుందని అన్నటువంటి మాట వారికి చెప్పాను.

ఉ.11.10

తాడిపత్రిలో మర్డర్ జరిగిందని అంటున్నారని, అదేమిటని వారు అడిగితే నాకు కూడా ఇప్పుడే పత్రికా విలేకరులు చెప్పారు, చాలా దురదృష్టమైన సంఘటన, ఇటువంటివి ఎవరు చేసినా నిరసించాలి, శిక్షించాలి, కఠినమైన చర్యలు తీసుకోవాలి, తప్పకుండా చర్యలు తీసుకోవాలని చెప్పాను. అంతేకాకుండా అతను కూడా ఈమధ్యన నావద్దకు వస్తున్నాడు, పోతున్నాడు, చాలా దురదృష్టమైన సంఘటన జరిగింది, ఇది మంచిది కాదనే మాట చెప్పిన తరువాత ఇది మీరు చేశారని అంటున్నారని అన్నప్పుడు నమస్కారం పెట్టాను. కెమేరాకు, ఆయనకు నమస్కారంపెట్టి ముందుకుపోయాను. ఆయన ఆ మాట అన్న తరువాత నేను అన్న మాట కూడా చెబుతాను. దయచేసి ఒక్క నిమిషం ఆలోచించి తరువాత చెప్పండి. ఆయన ఆ మాట అన్నప్పుడు నేను ఒక్క మాట అన్నాను. ఆ మాట ఏమి అన్నానో కూడా చెబుతాను. నేను అన్నటువంటి మాట కాకుండా వేరేవి టి.వి.9లో స్క్రోలింగ్ వస్తున్నాయి. మాట వస్తుంది, దానితోపాటు అంటూ పరిపరివిధాలుగా మూడు, నాలుగు స్క్రోలింగ్ వస్తున్నాయి. అవన్నీ నాకు గుర్తులేదుగాని ఒక్క మాట ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. నేను అన్న మాట చెబుతాను, అనలేదనే మాటలు కూడా చెబుతాను. అనలేదనే మాటలు ఎవరైనా ప్రూవ్ చేయగలిగితే క్షమార్పణ చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను. అన్నప్పుడు ఎంత బాధాకరంగా ఉంటుందో దయచేసి ఒక్కమారు ఆలోచన చేయాలి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఎవరికి?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఎవరికైనా కాని. రాజకీయాలలో ఉన్నంతమాత్రాన ఎవరేమి ఎక్యూజ్ చేసినా సైలెంట్‌గా పోవాలా? రియాక్షన్ ఉండదా? ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులకు చీము, నెత్తురు ఉండదా? ఉప్పు, కారం తినటంలేదా? అవతలివారికి క్వశ్చన్ అడగటానికి హక్కు ఉన్నప్పుడు మనకు సమాధానం చెప్పే హక్కు లేదా? తెలుగుదేశంపార్టీ కావచ్చు, కమ్యూనిస్ట్ పార్టీలు కావచ్చు, బి.జె.పి., కాంగ్రెస్ ఎవరైనా కావచ్చు రాజకీయాలలో ఉన్నంతమాత్రాన మనకు ఆత్మగౌరవం ఉండదా? ఒకసారి తెలసో, తెలియకో అడిగితే చాలా పొలైట్‌గా చెప్పాను. పదేపదే అడిగితే కోపతాపాలు రావా? అది తప్పా? అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదు. టి.వి.9 ఆయన్ను తప్ప ఏ ఒక్క పత్రికనుగాని, ఏ టి.వి.నిగాని, ఏ పత్రికా విలేకరినిగాని నేను కామెంట్ చేయలేదు. నేను ఒక్క మాట కూడా అనలేదు. రెండు వేల రూపాయల జీతంవాడివి అనే మాటగాని, నీకు నాతో మాట్లాడే అర్హత ఉందా, లేదా అనే మాటగాని మాట్లాడలేదు. నేను ఒకే ఒక్క మాట అన్నాను. "కడుపుకు అన్నం తింటున్నావా, ఏమి తింటున్నావు" అనే ఒక్క మాట తప్ప, beyond that ఒక్క మాట కూడా అనలేదు. టి.వి.వారివద్ద కెమేరా ఉంది. దాంట్లో ప్రతి మాటా రికార్డ్ అవుతుంది, దానిని చూపించమనండి, నేను ఓపెన్‌గా క్షమార్పణ చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను, పత్రికాలోకానికి క్షమార్పణ చెప్పటానికి సిద్దంగా ఉన్నాను, టి.వి.9 వారికి, సభకు క్షమార్పణ చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను. నేను అనని మాటలు అక్కడ వస్తున్నాయి. నేను ఏ పత్రికా విలేకరిని అనలేదు, ఏ పేపరాయనను అనలేదు. టి.వి. ఆయనను, ఇంటర్వ్యూచేసే ఆయనను తప్ప మరెవ్వరినీ నేను అనలేదు. నేను అన్నట్లు ప్రూవ్‌చేస్తే సభ ఏ శిక్ష వేసినా అనుభవించటానికి సిద్ధంగా ఉన్నాను. నేను డిఫమేషన్ సూట్ వేయటానికి తయారుగా ఉన్నాను. ఈరోజు వారికి నోటీసు కూడా ఇస్తాను. కాబట్టి నేను ఎవరు ప్రూవ్‌చేసినా అన్‌కండిషనల్‌గా క్షమార్పణ చెప్పటానికి సిద్ధంగా ఉన్నానని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, ఒక కాగితం తెచ్చుకునేది ఉంటే ఆలస్యం అయినది. ఒక పేపర్ కలెక్ట్ చేసుకోవటానికి అక్కడకు వెళ్లాను. దీనిపైన మేము నోటీసు ఇచ్చాము. అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు కొంతవరకు క్లారిఫై చేశారు. మనం డెమొక్రసీలో ఉన్నాము. మినిస్టర్లు బాధ్యతగల వ్యక్తులు. వారిది పబ్లిక్ లైఫ్. వారు చేసే ప్రతి కార్యక్రమం జవాబుదారీగా ఉండాలని చాలా స్పష్టంగా, అన్నివిధాలుగా రాజ్యాంగంలో పేర్కొనటం జరిగింది. ఈనాడు విలేకరులు ఏమి అడిగారు? అక్కడ జరిగిన హత్యగురించి అడిగారు. ఇదేమి క్రొత్త కాదు, వారియొక్క జిల్లాలో 32 హత్యలు జరిగాయి. అడిగినదానికి జవాబు చెప్పాల్సిన బాధ్యత మీపైన ఉన్నది. విలేఖరులు వారి సొంతానికి అడగలేదు. పత్రికా విలేకరులుగాని, ప్రచారసాధనాలవారుగాని మనయొక్క అభిప్రాయాలను ప్రజలకు తెలియచేసే ప్రయత్నం చేస్తారు. ఆ క్రమంలో వారిని అడిగారు. ఆరోపణలు వస్తున్నాయంటే ఆ ఆరోపణలు కరెక్ట్ కాదని చెప్పాల్సిన వ్యక్తి వారిని పట్టుకుని వారు నీతిగా, నిజాయితీగా సంపాయించుకునేవారు. వారి ప్రొఫెషన్‌ను వారు నిర్వర్తించుకునే వ్యక్తులను పట్టుకుని ఆవిధంగా ......................(అంతరాయం)

MR. SPEAKER: I am sorry, that is enough. He said he wants to set the records straight. జరిగిన ఇన్సిడెంట్‌గురించి చెప్పారు. Leave it there. Beyond that, all the allegations and counter allegations will be expunged from the record.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ......................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ఒక ఇస్యూ రెయిజ్‌చేశారు. Government is reacting to it. వారు రెయిజ్ చేసినదానిపై Minister is reacting to it. Devendar Goud Garu, you have made your point very clear. మీరు మాట్లాడుతూ కొన్ని ఎలిగేషన్స్ చేశారు. All the allegations and counter allegations will be expunged from the record అని చెప్పాను. జీరో అవర్ మెన్షన్ కాబట్టి the Minister will react to it.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, మొత్తం జరుగుతున్న విషయాలను అందరూ గమనిస్తున్నారు. గౌరవ పంచాయితీరాజ్ శాఖామంత్రిగారు టి.వి.9 విషయమై జరిగిన విషయాలగురించి చాలా స్పష్టంగా చెప్పిన తరువాత దేవేందర్‌గౌడ్‌గారు అదే అంశాన్ని జీరో అవర్‌లో చెప్పటానికి మీరు పర్మిషన్ ఇస్తే ఆ విషయానికి పరిమితం కాకుండా, ఆ విషయంలో ఏదైనా మాట్లాడదలచుకుంటే he is free to express. దానిపై దివాకరరెడ్డిగారు సమాధానం చెప్పటానికి తయారుగా ఉన్నారు. దానిని అడ్డంపెట్టుకుని సమయం, సందర్భం లేకుండా ............(అంతరాయం)

మ.11.20

అధ్యక్షా, మొత్తం జరిగిన విషయాలను అందరూ గమనిస్తున్నారు. గౌరవ పంచాయతిరాజ్ శాఖ మంత్రి గారు టి వి. వారితో జరిగిన విషయాలు చాలా స్పష్టంగా చెప్పిన తరువాత దేవేందర్ గౌడ్ గారు అదే అంశాన్ని జీరో అవర్‌లో ఎత్తడానికి మీరు పర్మిషన్ ఇస్తే ఆయన ఆ విషయానికే పరిమితం కాకుండా....... ఆ విషయాల మీద ఏమైనా మాట్లాడదలచుకుంటే హీ ఈజ్ ఫ్రీ టు ఎక్స్‌ప్రెస్...... దానికి దివాకర్ రెడ్డి గారు మళ్లీ సమాధానం చెప్పడానికి తయారుగా వున్నారు. అయితే దానిని అడ్డంగా పెట్టుకొని టోటల్ ఇస్యూను ఆపర్చునిటీగా తీసుకొని నేరుగాసమయం, సందర్భం లేకుండా ..........

MR. SPEAKER: Allegations will not go into record. అలిగేషన్స్ అటు వైపు నుండి కాని, ఇటు వైపు నుండి కాని చేసినా రికార్డులలోకి పోవు.

**(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాగ్వాదం చేయసాగారు. )**

You get back to your seats. జీరో అవర్‌లో it is not proper. జీరో అవర్‌లో ఇటు ఆరోపణలు, అటు ఆరోపణలు చేసుకుంటే సభలోని మిగతా సభ్యులు మాట్లాడే అవకాశం కోల్పోతారు. మీరు దీనిపై చర్చ కావాలి అంటే it cannot be allowed in Zero Hour. జీరో అవర్ మెన్షన్‌లో ఈ విధంగా మాట్లాడుతారా? వాటీజ్ దిస్? మీరు కాని, వారు కాని అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ చేస్తే they will not be allowed. Please get back to your seats.

Now Tea Break for ten minutes.

(The House then adjourned at 11.21 AM)

**(టీ విరామం అనంతరం సభ 11.34 గంటలకు పునఃప్రారంభమైనది.)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )**

*************

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియంలోకి వచ్చారు. )

MR. SPEAKER : All the Papers are deemed to have been laid on the Table. Committee Reports are deemed to have been presented. All Demands are deemed to have been moved. Cut Motions from 931 to 1262 are deemed to have been moved.

## సభా సమక్షంలో పత్రములు

1. A copy of the 28th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2004-2005, in compliance with Section 619-A(2) of the Companies Act, 1956.

## కమిటి నివేదికల సమర్పణ

### ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

Sri Y. Ramakrishnudu (Tuni): Sir, I beg to present :

"The Seventh (Special) Report of the Public Accounts Committee (2004-2005) on the norms for declaration of Drought Mandals in the Andhra Pradesh State."

## ప్రభుత్వ హామీల సమితి నివేదిక సమర్పణ

Sri E. Prathap Reddy : Sir, I beg to present :

"The Second Report of the Committee on Government Assurances (2004 - 2005)."

MR. SPEAKER : Reports Presented.

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పన్నెండవరోజు

అభ్యర్థన నెం. **XXXI (31)** - పంచాయితీరాజ్,దేవాదాయ శాఖ

అభ్యర్థన నెం. **XVII (17)** - పురపాలన, పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. **XXXII (32)** - గ్రామీణాభివృద్ధి

(ప్రతిపాదించబడినవి)

SRI J.C. DIVAKRA REDDY (MINISTER FOR PANCHAYAT RAJ AND ENDOWMENTS) : I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3077,99,59,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

SRI K. RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT AND SERICULTURE) : I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1845,73,53,000/- under Demand No. XVII (17) - Municipal Administration and Urban Development. "

SRI D. SRINIVAS (MINISTER FOR RURAL DEVELOPMENT, RURAL WATER SUPPLY, EMPLOYMENT GENERATION AND B.C. WELFARE) : I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 954,62,44,000/- under Demand No.XXXII (32) - Rural Development. "

MR. SPEAKER : Demands moved Cut motion Nos.931 to 1262 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ టి. దేవేందర్‌గౌడుకు మాట్లాడడానికి గౌరవ సభాపతి అవకాశం ఇచ్చిన తర్వాత ఆ పార్టీ సభ్యులంతా పోడియం నుంచి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు. అయితే అందుకు అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంతరాయం కలిగించారు. )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సార్, ముందు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడుగారూ, హౌస్ ఆర్డర్‌లోకి వస్తుంది. ఇంపార్టెంట్ ఇష్యూ వుందని మీరంటే I allowed you to raise. You know what to raise in zero hour. You know the limitations. అంశం యొక్క సీరియస్‌నెస్‌ను బట్టి జీరో అవర్‌లో రెయిజ్ చేయవచ్చు . జీరో అవర్‌కు సంబంధించి రెండు అంశాలున్నాయి. ఒకటి – జీరో అవర్‌లో ఏదైనా ఇష్యూను రెయిజ్ చేస్తే, the Minister will make a note, not reply. But there is some allegation which has come up. రెండు – జీరో అవర్‌లో ఏదైనా ఒక అంశం అత్యంత ప్రాధాన్యత గలది అనుకుని రెయిజ్ చేస్తే, దానికి సమాధానంగా సంబంధిత మంత్రిగారి నుండి నోట్ చేసుకున్నామని మాత్రమే వస్తుంది. If you want to discuss on this, other options are available. You can utilize them. Same thing applies to Nayani Narasimha Reddy Garu. జీరో అవర్‌లో లిమిటేషన్స్ వుంటాయి. మీరు మాట్లాడుతూ మాట్లాడుతూ మంత్రి దివాకర్‌రెడ్డిగారి పేరు తీసుకున్నారు. దానికి వారు రిప్లై ఇచ్చారు. అక్కడ జరిగిన ఇన్సిడెంట్స్‌ను వారు వివరించారు. He has the right to reply. He has tried to set the records straight. జీరో అవర్ లిమిటేషన్స్ తెలిసి కూడా అటువైపు నుంచీ, ఇటువైపు నుంచీ అలిగేషన్స్ చేసుకుంటూ పోతే , the House cannot run. Can we do justice in Zero Hour ? If you feel it is important, you have to use the other options, but not in zero hour.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఈ హౌస్‌లో గాని, అవుట్‌సైడ్ గాని ఈరోజు చాలా ఇష్యూస్ వస్తున్నాయి. మేము అపోజిషన్ పార్టీగా ఆ ఇష్యూస్‌ను ఇక్కడ రెయిజ్ చేసి ప్రభుత్వం నుంచి వాటికి జవాబు రాబట్టే బాధ్యత మామీద వుంది, ఆ బాధ్యతను మేము నిర్వహిస్తున్నాం . అయితే మాకున్నటువంటి లిమిటేషన్స్ వల్ల అన్ని అంశాలను లేవనెత్తలేకపోతున్నాం . ఒక్కొక్క సబ్జెక్ట్ మీద 18 రోజులు చర్చ జరుగుతోంది ఇక్కడ . శ్రీకాకుళంలో 12 మంది చనిపోయారు, అది ఇక్కడ ఎలా రెయిజ్ చేయాలన్నది సమస్య . పత్రికా విలేఖరులను పట్టుకుని మంత్రిగా వున్న ఒక వ్యక్తి ఇష్టానుసారంగా దూషించారని పత్రికలలో వచ్చిన తర్వాత దాన్ని సభలో రెయిజ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. బయట చోటు చేసుకుంటున్న ప్రధాన విషయాలను ఇక్కడ రెయిజ్ చేయాలన్నది మా ఉద్దేశ్యం . జీరో అవర్‌లో ఈ సబ్జెక్టును రెయిజ్ చేయాలన్నది మా ఉద్దేశ్యం . తర్వాత నర్సింహారెడ్డికి అవకాశం ఇచ్చారు. తర్వాత మంత్రిగారు మాట్లాడుతూ జరిగిన దానికి విచారం వ్యక్తం చేస్తారని మేమనుకున్నాం . కాని విచారం వ్యక్తం చేయకపోగా మాకూ చీము, నెత్తురు లేవా, ఉప్పూ కారం తినేవాళ్లం కాదా అన్నారు. విలేఖరులనుద్దేశించి మీరు మనుష్యులేనా, కడుపుకు అన్నం తింటున్నారా ఏమి తింటున్నారని అన్నది నిజమేనని ఒప్పుకుంటున్నారు. బాధ్యత గల ఒక మంత్రిగా వుంటూ ఆవిధంగా మాట్లాడితే ఎలా? ............(మైక్ కట్ అయింది)

MR. SPEAKER : Devender Goud Garu, you have made your point now. రెండు, మూడు ఇష్యూస్ మీరు రెయిజ్ చేశారు. Two, three issue have been raised by you. ఒకటి – అనేక అంశాలున్నాయి, వాటిని చర్చించడానికి అవకాశం రావడం లేదని అన్నారు. రెండు – on this subject, you wanted to raise. అనేక అంశాలున్నాయి, ఇక్కడ అవి చర్చకు రావడం లేదన్నారు. అందరూ కూడా అదే అనుకుంటున్నాం, అన్ని అంశాలు కూడా చర్చకు రావాలని కోరుకుంటున్నాం . కాని how do we facilitate this? ఏ విధంగా చేయగలమనే దానికి సంబంధించి పార్లమెంటరీ సాంప్రదాయాలు, రూల్స్, BAC is very specific. ప్రతి పార్టీకి ఇంత సమయం అన్నది వుంటుంది. దాని ప్రకారం చర్చలు జరుగుతాయి. It is applicable to everybody. When the Speaker speaks, it means it is to

the entire House. నేను ఏదైనా చెప్పినపుడు ప్రత్యేకంగా ఇటువైపు వాళ్లకు గాని, అటువైపు వాళ్లకు గాని చెప్పను, entire House కు చెబుతాను. BAC is the competent Body which decides on the subject and also on the time. కాని కొన్ని కారణాల వల్ల డీవియేషన్ అన్నది జరుగుతోంది. I am not blaming anybody for that. ఈ డీవియేషన్స్‌ను curtail చేయడానికి we have options. ప్రతి పార్టీకి ఇంత సమయం అని పెట్టి, పర్టిక్యులర్ పార్టీకి పది నిముషాల టైము ఇస్తే ఆ పది నిముషాల తర్వాత ఆటోమేటిక్‌గా మైకు కట్ అవుతుంది పార్లమెంటులో . It is the practice which is not being adopted here. In bigger Houses, it is being adopted. Members have to stick to this.

ఉ.11.40

అటువైపు నుండి ఇటువైపు , ఇటువైపు నుండి అటు వైపు ఆరోపణలు చేసేటప్పుడు రూల్సు ఉన్నాయి. When you make an allegation, అలిగేషన్ చేసే పద్ధతి ఎలా ఉంటుందో , you have to satisfy yourself before making an allegation. ఎలిగేషన్సు చేసేటప్పుడు రూల్సు ఆర్ వెరీ క్లియర్. Finally, I am telling all the Hon'ble Members that zero hour is meant to raise matters of utmost immediate importance. Normally, Government will not be able to respond to it. They will only make a note. ఈ రోజు జీరో అవర్‌లో రెయిజ్ చేసిన ఇష్యూ వెరీ ఇంపార్టెంట్. దానిపై ఇంకా మాట్లాడాలంటే, definitely, you can come under a different rule. It could be considered. జీరో అవర్‌లో ఉన్న పరిమితులు ఎలా ఉన్నాయో మీకందరకు తెలుసు. ప్రతి ఒక్క సభ్యుడు నేను చెప్పేది చెప్పి కూర్చుంటానంటే ఎలా? Then, the ultimate loser will be the House. I request all the Members to keep these points in view to keep these constraints in view and on that, we will go ahead. It applies to everybody. రఘువీరా రెడ్డిగారు, దేవేందర్ రెడ్డిగారు ఏ రూల్‌పై మాట్లాడారో ఇటీజ్ వెరీ క్లియర్. వారిద్దరి ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. It has been expunged.

(అంతరాయం)

Can't you hear? Allegations and counter allegations which are not substantiated are expunged. Now, we will close the issue. ఇటు నుండి, అటు నుండి వచ్చిన ఆరోపణలు, which are not substantiated will not go on record. On the Zero Hour subject, Minister for Agriculture.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః దేవేందర్ రెడ్డిగారి విషయంలో మాట్లాడినప్పుడు ............

(అంతరాయం)

SRI P. KESHAV : He can only make a note. He cannot reply.

MR. SPEAKER : What is that you want now ? Mr. Devender Goud has made a Zero Hour mention for which the Minister is reacting. What is this Keshav Garu? You are well aware of the rules. One allegation was made specifically on the Minister. He got up and clarified. This Minister is making note of it. Please resume your seats.

SRI G. KISHAN REDDY : I want one clarification.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP CONTINUED)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః సభాసమయంలో రావలసిన ప్రజా సమస్యలు సభలో ఎక్కువ రావాలనేది మా అభిప్రాయం . దురదృష్టం కొద్దీ తెలుగుదేశం పార్టీకి ఇష్యూస్ ఎలా తీసుకురావాలి? ఎలా చర్చకు తీసుకురావాలి

అనేది వారు చేయలేకపోతున్నారు. ప్రతిపక్షంలో వారు ఫెయిల్ అయ్యారు. ఇది నా భావన కాదు. ఇది ప్రజలకు ఉన్న భావన . వారికి ఇష్యూస్ ఎలా తీసుకురావాలో తెలియకపోతే మా దగ్గరకు రమ్మనండి మేము ట్రెయినింగ్ ఇస్తాము.

MR. SPEAKER : We will leave it here.

(టిడిపి సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఇష్యూస్ రావడం లేదంటున్నారు. దానికి కారణం ఎవరు? వారికి చేతకావడం లేదు. వారు సమయాన్ని సరిగా ఉపయోగించుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం . Now, we are in Zero Hour. The Minister will make a note of that. మీరు చెప్పారు, వారు చెప్పారు, the matter is closed. Please go back to your seats. కన్ఫ్యూజన్ ఏమి ఉంది?

(ఈ దశలో కాంగ్రెసు సభ్యులు తమ సీట్ల నుండి లేచి సభకు అంతరాయం కలిగించసాగారు.)

అనేక అంశాలు చర్చకు రావాలని చెప్పారు. Now, I am making it once again very clear. Go back to your seats. Yes, the matter is closed now. You have to get back to your seats. Let us not deviate further. What is that you want? You want discussion on this? You have to go back to your seats. First you go back to your seats. If you want me to conduct the business, please go back to your seats. You have to go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మీరు జీరో అవర్‌లో అవకాశం ఇచ్చారు. మేజర్ పార్టీస్ మాట్లాడిన తరువాత మిగిలిన వారికి జీరో అవర్ లేకుండా పోతుంది. పత్రికా విలేకరులకు సంబంధించి, వారి మీద జరిగిన అవమానం, వారికి సంబంధించిన అంశము. చర్చించాము. మంత్రిగారు ఆపాదించారని అన్నారు. ఆపాదించి ఉంటే వారు వాపస్ తీసుకోవాలి. ఖచ్చితంగా ఆయన క్షమాపణ చెప్పాలి. ఈ అంశానికి సంబంధించి ఏదో విధంగా ఫుల్‌స్టాప్ పెట్టించి మిగిలిన బిజినెస్ జరిగేలా చూడాలి. మా జీరో అవర్స్ అలాగే మిగిలాయి.

మిస్టర్ స్పీకర్ః యస్ గో బ్యాక్ టు యువర్ సీట్సు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః ప్రజాస్వామ్యం మీద పూర్తి నమ్మకం ఉన్న వాళ్లము. కాంగ్రెసు పార్టీ వారు ఈ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఆత్మతర్పణం, ప్రాణత్యాగాలు చేసిన వాళ్లున్నారు. మాకు ప్రెస్ అంటే గౌరవం ఉంది. మంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. వారు చెప్పిన మాట కూడా చెప్పారు. నేను అంతకుమించి మీరు ఆపాదిస్తున్నలాగ స్క్రోలింగ్‌లో వస్తున్నట్టు ఏ పేపర్‌లో ఎక్కడా కూడా రాలేదు. తను అన్న మాట కూడా చెప్పారు. ఈ రోజు క్యాసెట్సు కూడా ఉన్నాయి. మీరు తెప్పించండి. ఉంటే అన్ కండిషనల్‌గా క్షమాపణ చెప్పడానికి రెడీగా ఉన్నానని మంత్రిగారు చెప్పిన తరువాత మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. ఇది ఒక ఇష్యూ చేయాలని చూస్తున్నారు. నేను తప్పుగా అంటే క్షమాపణ చెప్పడానికి రెడీగా ఉన్నానని చాలా క్లియర్‌గా చెప్పారు.

ఉ.1150

మరొకటి ఆయన సీనియర్ మెంబర్. దాదాపు 10, 15 సంవత్సరాలుగా ఆయన అసెంబ్లీలో వున్నారు. నేరుగా, సందర్భం కాకపోయినా దివాకరరెడ్డి గారి మీద ఆయన చేసిన కామెంట్స్ ఏమిటి సర్? కరెక్టా సర్?

MR. SPEAKER: I will expunge them.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి: ఈరోజు ఆయన క్షమాపణ చెప్పాలి అని వారు (ప్రతిపక్షం) అడిగారు. ఈరోజు ప్రతిపక్ష నాయకుడు వుండి, ఆయన పక్కన ఉపనాయకుడుగా వున్న వ్యక్తి నేరుగా గౌరవ మంత్రిమీద నేరారోపణ చేయడం ఎంతవరకు కరెక్ట్ సర్? ఆయనకు సభ మీద ఏమాత్రం గౌరవం వున్నట్లు? ఈరోజు వీరు ( ప్రతిపక్షం) మొసలి కన్నీరు కారుస్తున్నారు. ప్రెస్ గురించి వీరా మాట్లాడేది? వీరు ప్రెస్‌ను ఏవిధంగా అవమానించారో ఉదాహరించే సంఘటనలు కోకొల్లలు. ఈరోజు ఒక చిన్న సంఘటనను పట్టుకొని ' మేము ప్రెస్‌కు ఆపద్బాంధవులము ' అని చెప్పడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. మాకు ప్రెస్ పట్ల పూర్తి గౌరవం వుంది. వారిని అవమానించే సమస్య లేదు. తప్పు చేస్తే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా వున్నాము. మొట్టమొదట ఈ సభ ద్వారా దేవేందర్‌గౌడ్ గారు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఆనరబుల్ స్పీకర్ గారికి మా రిక్వెస్ట్ ఒకటే. మంత్రులు మాట్లాడేటప్పుడు ఎప్పుడూ మైక్ కట్ కాలేదు. నేను అన్‌పార్లమెంటరీ వర్డ్స్ యూజ్ చేయను. దయచేసి రెండు నిముషాలు మాట్లాడడానికి అనుమతించండి. ఈ రోజు సబ్జెక్ట్ ఏమిటి అధ్యక్షా? మాకు వున్న యిబ్బందులను గురించి నేను యింతకుముందు చెప్పాను. జీరో అవర్‌లో మాకు అవకాశం వచ్చినప్పుడు ఒక ప్రధానాంశం లేవనెత్తే ప్రయత్నం మేము చేశాము. నా దగ్గర ప్రెస్ కటింగ్ లేకపోతే తెచ్చుకోవడం కోసం నేను బయటకు పోయినాను. అంతలో మీరు నరసింహారెడ్డి గారికి అవకాశం యిచ్చారు. ఆయన సేమ్ సబ్జెక్ట్ లేవనెత్తారు. జరిగిన సంఘటన పట్ల మంత్రిగారు విచారం వ్యక్తం చేస్తారని నేను అనుకున్నాను. కానీ అది వొదిలిపెట్టి వారు ఎదురుదాడి చేయడం జరిగింది. ' చీము లేదా? రక్తం లేదా? మనుషులం కాదా?' అంటూ యివన్నీ వివరిస్తూవచ్చారు. ఆ సందర్భంలో అదే సబ్జెక్ట్ తీసుకొని నేను ఏమి చెప్పాను అధ్యక్షా? ' మీరు ప్రజా జీవితంలో వున్నారు. ఇది ఎవరి జాగీరు కాదు. ఇది ప్రజలు యిచ్చిన అధికారం . ప్రజా జీవితంలో వున్నప్పుడు అనేక సమస్యలు వస్తూ వుంటాయి. పత్రికలవారు ప్రశ్నిస్తే నివృత్తి చేయవలసిన బాధ్యత వున్న వ్యక్తి వారిని పట్టుకొని ' నువ్వు గడ్డి తింటున్నావా? నీ బ్రతుకెంత? ' అని అడగడం అంత మంచిది కాదని నేను చెప్పాను. ఈరోజు తమరు బ్రేక్ యిచ్చిన తరువాత టివి 9 ద్వారా రికార్డెడ్ క్యాసెట్ వేయించుకొని విన్నాము. అధ్యక్షా నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. శాసనసభకు సంబంధించి పత్రికల కమిటీ ఒకటి వుంది. మీరు ఆ కమిటీ దృష్టికి తీసుకురండి. ఏ విధంగా, ఎంత ఎరొగెంట్‌గా మాట్లాడారనేది మీరు ఆ క్యాసెట్ వేయించుకొని చూడండి. ఆయన హావభావాలు ఏవిధంగా వున్నాయనేది , ఒక మంత్రిగా వున్న వ్యక్తి ఆ విధంగా ప్రవర్తించవచ్చునా, లేదా అనేది నేను చెప్పాను. రెండు, ఖూనీల సంగతి. నేను కొత్త విషయం చెబుతున్నానా ఈరోజు? నేను ఒక సభ్యునిగా వాస్తవాలను చెబితే , నేను క్షమాపణ చెప్పాలా? వారి యిష్టానుసారం వారు బిహేవ్ చేస్తున్నారు. ఆవిధంగా ప్రవర్తించకుండా వారిని వారు సరిచేసుకోవలసింది పోయి , మేము లేవనెత్తిన అంశానికి సంబంధించి మమ్ములను క్షమాపణ చెప్పమనడం ఎంతవరకు సమంజసం? హౌస్‌లో మంత్రుల

ప్రవర్తన ఏ విధంగా వుంది? వారి యిష్టానుసారం వారు మాట్లాడవచ్చు. పత్రికల మీద వారు ఏవిధంగా మాట్లాడారు అధ్యక్షా?

MR. SPEAKER: You leave it. Please conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ' నువ్వు ఎంత? నీ బ్రతుకెంత? రెండు వేల రూపాయలు సంపాదించే వాడివి, నీ బ్రతుకెంత' అంటారా? ఈన లెక్క కాదు. కష్టజీవులు కష్టపడి ఒక వృత్తిలో రెండు వేల రూపాయలో, రెండు వందల రూపాయలో ఎంత సంపాదించినప్పటికీ కష్టపడి సంపాదిస్తున్నారు. అంటే రెండువేల రూపాయలు , మూడువేల రూపాయలు సంపాదించే వారు ఎవరినీ ప్రశ్నించకూడదా? మంత్రులను ప్రశ్నించకూడదా? This is the question raised by the Minister.

MR. SPEAKER: You converted it into a debate. You leave it there.

SRI T. DEVENDER GOUD: I am coming to that. ఈయన తానొక మహారాజును అనుకుంటున్నారా ? తానొక నవాబును అనుకుంటున్నారా? లేక తానొక జాగీర్దారుగా భావిస్తున్నారా? ముఖ్యమంత్రికి ఏమాత్రం బాధ్యత వున్నా dismiss that man . అటువంటి మంత్రులను ముందు మంత్రివర్గం నుండి డిస్మిస్ చేయాలి.

( ప్రతిపక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు )

బాధ్యత లేని వ్యక్తులను వెంటనే మంత్రివర్గం నుండి డిస్మిస్ చేయాలి.

MR. SPEAKER: Let me set the record straight. Now, we cannot convert it into full debate.

( ఇంటరప్షన్స్ )

ప్రతిసారి ఎవరు మైక్ తీసుకుంటున్నారో వారు యిష్యూను ప్రొలాంగ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. హౌస్ ఆర్డర్‌లోకి తీసుకురావడం కోసం ప్రయత్నాలు జరగడం లేదు. It is very unfortunate. I am sorry. We cannot continue like this. We have to see that order is restored back. When senior Members are also indulging in such activities it is very difficult. An allegation has been made against the Minister and he is responding.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, యిప్పటికి మూడుసార్లు దేవేందర్ గౌడ్ మాట్లాడారు. మరలా దయచేసి ఒకమారు వినవలసిందిగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ప్రెస్ కమ్యూనిటీ గురించి నేను కామెంట్ చేయలేదు. నేను ఒక్క టివి-9 విలేకరి గురించి మాత్రమే చెప్పాను. ఆ మాట తప్ప ప్రెస్ కమ్యూనిటీ గురించి నేను మాట్లాడలేదు. రెండు, నేను మాట్లాడినటువంటి మాటలు వారు స్క్రోల్ చేస్తున్నారు. వక్రీకరించి చూపుతున్నారు. అధ్యక్షా , ప్రెస్ వారు ఏదో వ్రాసుకుంటారు. దానికి ఎవిడెన్స్ లేకుండా వుండవచ్చు. ఎవరూ చెప్పలేకపోవచ్చు. ' అనలేదు' అనవచ్చు . ' వారు అన్నారు' అని ప్రెస్ వారు వ్రాయవచ్చు. కానీ టివి అటువంటిది కాదు. ప్రతిది ప్రిజర్వ్ చేస్తుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు చూడడానికి అవకాశం వుంటుంది. అధ్యక్షా, నేను మరలా మనవి చేస్తున్నాను. నేను ' రెండు వేలు' అని కాని' వంద ' అని కాని ఎవరినీ అనలేదు. నేను ఆ విధంగా చెప్పలేదు. అధ్యక్షా, నేను మొదటి సారి సహనంతో నమస్కారం పెట్టాను. ' కాదయ్యా , నన్ను వొదిలిపెట్టండి' అన్నాను. కానీ అతను వినలేదు. ఈ ఒక్క మాట తప్ప ' రెండు వేల

రూపాయలు, వంద రూపాయలు, నువ్వు నాతో మాట్లాడే వాడివా? నువ్వు నాతో సమానమా? ' అనే మాటలు నేను అనలేదు. కష్టపడి రు. 50 కూలి సంపాదించే వాడు కూడా నాతో మాట్లాడడానికి అర్హుడే. బిచ్చగాడవుతే చెప్పలేను గాని కష్టపడి ఒక్క రాయి, ఒక్క పైసా సంపాదించేవాడు కూడా ఈ సమాజంలో గౌరవించవలసిన వాడే. ఆ విధంగా గౌరవించే యింగితం, సంస్కారం వున్న వ్యక్తిని నేను. నేను ఎవరి జీతభత్యాలను గురించి మాట్లాడలేదు. ఒకే ఒక వ్యక్తి టి.వి. నాగిరెడ్డిని గురించి తప్ప మరెవరి గురించి మాట్లాడలేదు. నేను మాట్లాడి వుంటే ( కొన్ని వార్తాపత్రికలను ఎత్తి చూపుతూ) ఈ పేపర్లలో, లోకల్ ఎడిషన్స్‌లో వచ్చి వుండాలి. ఈ నాలుగు పేపర్ల లోకల్ ఎడిషన్స్‌లో ఎక్కడా రాలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

( ఇంటరప్షన్స్ )

దయచేసి నేను చెప్పేది వినండి. నేను వచ్చేసిన తరువాత మైదుకూరులో అదే టివి వారు అడిగినప్పుడు ' నేను ఈమాట అనలేదయ్యా. అనవసరంగా బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను దీనిపైన సివిల్, క్రిమినల్ కేసులు పెట్టబోతున్నాను ' అని చెప్పడం జరిగింది. ప్రెస్ కమ్యూనిటిపైన గాని, టివి-9కి సంబంధించి నాగిరెడ్డిపై తప్ప టివి-9 గురించి కూడా నేను కామెంట్ చేయలేదు.

మ.12.00

మళ్లీ మనవి చేస్తున్నాను. నేను అన్నది ఒకే ఒక మాట. ఇవ్వాళైనా మీరు చూడవచ్చు. దేవేందర్‌గౌడ్‌గారు ఏదో చెబుతున్నారు. ప్రెస్‌వాళ్లకు, ఎంఎల్‌ఏలు, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారిని కూడా పిలిచి చూపించండి. మిగతా ఫ్లోర్ లీడర్స్ కూడా చూడాలని మనవి చేస్తున్నాను. నేను అన్న మాటలు చెబుతాను. నేను అనని మాటలు అవి. అలాంటి మాటలు ఏమైనా ఉంటే ఓపెన్‌గా క్షమాపణ చెప్పడానికి గూడా నాకు అభ్యంతరం లేదు. మీరు చేయించారు, మీరు చేయించారు అని అంటే ఎట్లా? ఇంతకు ముందే చెప్పాను, నమస్కారం చెప్పాను. అన్నం తింటున్నావా, ఏం తింటున్నావని అడిగా. దీనికి నేను కట్టుబడి ఉన్నాను. మిగతా మాటలు నేను అనలేదు. ఈ ఒక్క మాట అన్నాను. మీరు దయచేసి చూడండి . నిజంగా నేను అని ఉంటే ఈ సభ విధించేటువంటి శిక్ష ఏదైనా నేను అనుభవించేందుకు సిద్ధమని మీద్వారా మనవి చేస్తున్నాను. రెండు వేలో, మూడు వేలో .... మీరు నాతో మాట్లాడే హక్కు ఉందా అని నేను అనలేదు. నేను అన్నది అన్నం తింటున్నావా, మరేమి తింటున్నావని. దేవేందర్‌గౌడ్‌గారూ, ఇన్ని సంవత్సరాలు ఈ సభలోనే ఉండి, 5 సంవత్సరాలు హోం మంత్రిగా ఉండి మీరు ఈరకమైన వ్యాఖ్యలు చేస్తారని నేను అనుకోలేదు. ఇది చాలా అన్యాయం, అక్రమం. ప్రెస్‌కోసం, వాళ్ల మెహర్బాటఖి పొందడంకోసం ఇలా చేయడం మీకు తగదు. ఈ సభకు కూడా తగదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Now, we will leave it there.

Dr. Y.S. RAJASEKHARA REDDY: అధ్యక్షా, It is an unfortunate incident. Minister garu has made his personal explanation. I only request you to get the particular CD and whatever it is. అది తీసుకొచ్చి దానికి సంబంధించిన కమిటి ఏదో ఒకటి ఉంది. ఆ కమిటీతోబాటు మీరు, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులందరినీ కూడా పిలవండి. ఆయన అన్న మాట In any way derogatory అనుకోండి, సీక్వెన్స్‌ను కూడా చూడండి. సీక్వెన్స్‌ను బట్టి ఆయన అటువంటి రియాక్షన్ చేయడం రీజనబుల్ అనుకొంటే ఏమీ లేదు. రీజనబుల్ కాదనుకుంటే ఆయనను రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయమని చెప్పండి. He will express his regrets. కానీ, దేవేందర్‌గౌడ్‌గారికి ఒకటి మనవి చేయదలచుకొన్నాను.

ప్రెస్ అంటే సంపూర్ణమైన గౌరవం ఉన్న పార్టీ మాది. స్వాతంత్ర్య సమరంనుంచి ఇప్పటివరకు కూడా ప్రెస్ విషయంలో, ప్రెస్ యొక్క రోల్ విషయంలోగాని, ప్రెస్ ఎటువంటి రోల్ ప్లే చేసిందనే విషయంలో ఎప్పుడూ గొప్పగా చెప్పుకుంటాము. అసలు ఈ దేశానికి స్వాతంత్ర్యం రావడంలోగానీ, ఓ వైపు స్వాతంత్ర్య సమరయోధులైతే ప్రెస్‌కూడా చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసింది. ఆ రోజునుంచి ఈ రోజువరకు కూడా మాకు ఏ ఒక్క రోజు కూడా ప్రెస్ గురించి తక్కువ అంచనా లేదు, వేయాలనే ఆలోచన ఏ కోశానా లేదు. మరో విషయం దేవేందర్‌గౌడ్‌గారికి చెప్పాలి. ప్రెస్ అంటే మాకు అన్ని విధాలా గౌరవం ఉందనే విషయం మనవి చేస్తూ, దివాకరరెడ్డిగారు నేను, ప్రక్క ప్రక్క తాలూకాలకు సంబంధించిన వారము. జిల్లాలు వేరైనా. ఈ విషయం నాకే కాదు, దేవేందర్‌గౌడ్‌గారికి తెలిసు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆ రోజు ఉన్న శాసనసభ్యులందరికీ తెలుసు. దాదాపు పది సంవత్సరాల క్రితం అనుకుంటాను. ఒక మునిసిపాలిటీ ఎన్నికలో పరిటాల రవి అనే ఒక శాసనసభ్యుడు తాడిపత్రిలో నీవు పోటీ చేస్తే నీ తోలు తీస్తానంటే కనీసం పోటీ కూడా చేయించలేదు. కేవలం పరిటాల రవి బెదిరించినంత మాత్రాన అన్‌కంటెస్టెడ్‌గా ఎలక్షన్ వదలిపెట్టిన గొప్ప ధైర్యమున్న మనిషి అధ్యక్షా. అటువంటివారిని పట్టుకొని హత్యలు చేయించావని అంటే ఇది చాలా అన్యాయమైన కామెంట్ అధ్యక్షా. దయచేసి విత్‌డ్రా చేసుకోమనండి.

(శ్రీ నరసింహయ్యగారు, శ్రీ పల్లె వెంకటరెడ్డిగారు, శ్రీ కిషన్‌రెడ్డిగారు రెండు నిమిషాల సమయం అడిగారు)

(అంతరాయం)

MR. SPEAKER: Yes. We will leave it there. No more on this. The issue is closed. Let me set the record straight. The whole House has expressed about the importance of the Press. We all respect the Press. The Press is very important organ in our democracy. I will try to find a way out and settle the issue. We will leave it there. Now, I am getting on to the next subject. No more on this. నరసింహయ్యగారూ, కిషన్‌రెడ్డిగారూ, రాజయ్యగారూ. Kindly let it go. Next day I will try to give more time to you.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2006, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల మరియు సాంకేతిక విద్యా ఉద్యోగుల(వేతన క్రమబద్ధీకరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Aided Collegiate and Technical Education Employees (Regulation of Pay) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Aided Collegiate and Technical Education Employees (Regulation of Pay) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2006,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పరీక్షల (దురాచరణలు మరియు అనుచిత పద్ధతుల నివారణ ) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move:

> "That leave be granted to introduce the Andhra Pradesh Public Examinations (Prevention of malpractices and unfair means) (Amendment) Bill, 2006."

MR. SPEAKER: Motion moved. The question is:

> "That leave be granted to introduce the Andhra Pradesh Public Examinations (Prevention of malpractices and unfair means) (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Interruptions)

MR. SPEAKER: Listen to me. It is already 12.05 P.M. Kindly co-operate. We will leave it up.

## జీరో అవర్

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం భద్రాచలం నియోజకవర్గ కేంద్రం ఏరియా హాస్పిటల్‌లో ఉన్నటువంటి అవినీతిమీద ప్రభుసత్వ దృష్టికి, ఆరోగ్య శాఖామంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి సూపరింటెండెంట్ జయరామిరెడ్డిగారు గత సంవత్సర కాలంనుండి అక్కడికి వచ్చే పేషెంట్లదగ్గర వేలాది రూపాయలు వసూలుచేసి ఇబ్బంది పెడుతున్నారు. అక్కడ డబ్బులు ఇవ్వకుంటే పేషెంట్లను వారాల తరబడి, నెలల తరబడి త్రిప్పి హైదరాబాదుకో, ఖమ్మానికో రిఫర్ చేస్తున్నాను. గత నాలుగు రోజుల నుండి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ శాఖల ఆధ్వర్యంలో డాక్టర్లపై, సూపరింటెండెంట్‌పై చర్య తీసుకోమని కోరుతున్నారు. అక్కడి ఉన్న గిరిజన మరియు మారుమూల ప్రాంతాలనుండి వచ్చే గిరిజనుల నుండి, కొండకోనల నుండి వచ్చేవారి దగ్గర నుండి రెండువేల రూపాయలు వసూలు చేశారు. భద్రాచలానికి చెందిన సూర్యలత అనే మూగ, అవిటి వనిత దగ్గర 5 వేల రూపాయలు డిమాండ్‌చేసి, రెండువేల రెండు వందల రూపాయలు వసూలుచేసిన పరిస్థితి. దీనిమీద ఆ డాక్టర్‌ని వెంటనే సస్పెండ్ చేసి, విచారణ జరిపి, గిరిజన, పేద రోగులకు భద్రాచలం హాస్పిటల్‌లో వైద్యం చేయించే విధంగా చర్య తీసుకోవాలని మీద్వారా ఆరోగ్య శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రోశయ్యః అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను . తగు చర్య తీసుకుంటాను.

శ్రీ పి.వెంకటరెడ్డి: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారానికి వేలాదిమంది హైదరాబదు తరలివచ్చారు. ముఖ్యంగా ఈ వేళ గ్రామీణ రైతాంగం, చేతివృత్తులు, ఇతర కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించింది. ప్రపంచ బ్యాంకువారి నిర్ణయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని దివాళా తీయించడానికి ప్రభుత్వాలు పూనుకొంటున్నాయి.

మ 12.10

రైతాంగం ఎదుర్కొంటున్న మౌలికసమస్యలను పరిష్కరించకుండా అరకొర చర్యలతో కాలం వెళ్లదీస్తున్నారు. రైతులు కోరుతున్నట్లుగా పంటలకు గిట్టుబాటు ధరలు, సమగ్ర పంటల బీమా పథకం, తక్కువ వడ్డీతో రుణ సదుపాయం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు సరసమైన ధరలకు అందించడం లాంటి కార్యక్రమాలు అమలులో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్న ఉచిత విద్యుత్తును కొనసాగించడానికి కూడా షరతులు విధిస్తున్నారు. కనీసం 9 గంటలపాటు విద్యుత్ ఇవ్వలేని దుస్థితిలో పెట్టిన పంట చేతికి వస్తుందో లేదోనని రైతులు దిగులుపడుతున్నారు. మరొక వైపు అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడటం ఇటీవల కాలంలో కొంత తగ్గినప్పటికీ ఇప్పటికీ కొనసాగుతున్నది. అంతేకాకుండా రైతాంగ ఆత్మహత్యలకు మూల కారకమైన అప్పుల ఊబి నుండి రైతులను విముక్తి చేయడానికి వ్యవసాయ రుణాల రద్దు మినహా మరో మార్గం లేదు. ధనిక వర్గాలకు రు.3 లక్షల కోట్ల రుణాలు రద్దుపరచిన ప్రభుత్వం రైతాంగ రుణాల రద్దు విషయంలో ముందుకు రాకపోవడం శోచనీయం. అలాగే రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు వ్యవసాయానికి 18 శాతం రుణాలు అందించాల్సివుండగా నేటికి 42 జాతీయ బ్యాంకులు అమలు పరచడం లేదు. ధనిక వర్గాలు కారు కొనడానికి 6 శాతం వడ్డీకు రుణాలు ఇస్తున్న బ్యాంకులు రైతుల నుండి మాత్రం అధిక వడ్డీలు వసూలు చేయడం సిగ్గుచేటు. రైతాంగానికి నేరుగా రుణాలు అందించడం ద్వారా అధిక వడ్డీల భారాన్ని తగ్గించడానికి అవకాశముంది. వీటికితోడు పాల ఉత్పత్తిదారులు, గొర్రెల పెంపకం దారుల సమస్యలను చర్చించడానికి సైతం ప్రభుత్వానికి తీరికలేదు. మంచినీరు 1 లీటరు 12 రూపాయలు అమ్ముతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తూ పాల ఉత్పత్తిదారులకు పాలకు సగటున ఆరేటు కూడా లభించని పరిస్థితులలో గిట్టుబాటు ధర గురించి పట్టించుకోవడం లేదు. అలాగే మందులు లభించక లక్షలాది గొర్రెలు చనిపోతుంటే చూస్తూనే నిద్రనటిస్తున్న ప్రభుత్వాన్ని ఏమనాలి? అలాగే దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతులకు చట్టం కల్పించిన హక్కులను కూడా కాలరాస్తున్నారు. కావున రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ దృష్టికి తేవడానికి, వ్యవసాయ పరిరక్షణకు మార్చి 20వ తేదీన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిర్వహిస్తున్నది. వారి కోర్కెలన్నీ ప్రభుత్వం సామరస్యంగా ఆలోచించాలని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన ఇష్యూస్ ఎనిమిది, పది మంది మంత్రులకు సంబంధించి ఉన్నాయి. వాటిని అన్నిటిని ఆలోచించి ప్రభుత్వం కన్సిడర్ చేస్తాము.

جناب سید احمد پاشاہ قادری ۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر داخلہ کی توجہ اس جانب مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد اور سائبر آباد میں جوےخانے' سٹے خانے اور شراب خانے وغیرہ غیر قانونی طور پر چل رہے ہیں۔ پولیس ان کو بند کرانے میں ناکام ہوگئی ہے بلکہ ان سے پولیس کی آمدنی کا ذریعہ بن گیا ہے ۔ نیچے سے اوپر تک رشوت لیکر جوےخانے' سٹے خانے اور شراب خانے چلائے جارہے ہیں ۔ سیلولار فون پر بیٹنگ لی جارہی ہے ۔ تالاب کٹہ ' چنچل گوڑہ' ہاشم آباد ' کاروان اور دیگر علاقوں میں یہ چل رہے ہیں ۔ پولیس کا انتظامیہ شہر میں بالکل ٹھپ ہوگیا ہے ۔ رات ہوتے ہی شہر میں کرفیو جیسا منظر پیدا کیا جارہا ہے ۔ رات کے وقت انٹرنیشنل فون کم شرح میں ہوتے ہیں ۔ ایس۔ٹی۔ڈی۔ بوتھس' میڈیکل شاپس وغیرہ کو بند کروادیا جارہا ہے اور ان لوگوں کو چالانات کئے جارہے ہیں۔ بے قصور لوگوں کو بے جا چالانات کئے جارہے ہیں ۔ حکومت کی خاموشی کی وجہہ سے پولیس بے قصور لوگوں کو مارپیٹ کررہی ہے ۔ پولیس موٹر سائیکلوں کو چالانات کررہی ہے ۔اُن لوگوں کے پاس سب کچھ رکھنے کے بعد بھی انہیں چالانات کئے جارہے ہیں ۔رنگ روڈ پر چیک پوسٹ قائم کئے گئے ہیں وہاں پر رشوت خوری چل رہی ہے اُن چیک پوسٹوں کو فوری بند کردیں۔ رنگ روڈوں پر موٹروں' موٹر سائیکل والوں کو ہراساں کیا جارہا ہے ۔ شہر حیدرآباد میں ٹریفک ایک مسئلہ بنی ہوئی ہے ۔ ٹریفک کا انتظام کرنے کے بجائے صرف عوام کو ستایا جارہا ہے ۔ عوام اس سے بیزار ہوگئی ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس پر توجہہ دی جائے ۔ عوام کو پولیس پر اعتماد نہیں رہا ۔ بڑے' بڑے وعدے کئے جارہے ہیں۔ چوریوں کا سلسلہ چل رہا ہے اور ڈکیتیاں ہورہی ہیں۔ پولیس کا انتظامیہ بالکل ناکام ہوگیا ہے ۔ میں ہوم منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ شہر میں جو چالانات کئے جارہے ہیں انہیں فوری بند کردیں اور غیر قانونی طور پر چلائے جانے والے جوےخانوں' سٹے خانوں اور شراب خانوں کو بند کروادیا جائے۔ سٹےخانوں اور شراب خانوں سے پولیس کو بھاری رقم رشوت کی شکل میں آرہی ہے ۔ یہ چیزیں غیر سماجی عناصر کے اڈے بن گئے ہیں انہیں فوری بند کردینا چاہیئے ۔

శ్రీ కె. జానా రెడ్డి:- అధ్యక్షా, పూర్తిగా సమాధానం చెప్పడానికి ఇది సమయం కాదు కానీ శాంతి భద్రతలు ప్రజా రక్షణ కొరకు ప్రయత్నం చేస్తున్నాము తప్ప చట్ట విరుద్ధంగా కాదు. ఒకవేళ చట్ట విరుద్ధంగా ఉన్న అంశాలు ఏమి ఉన్నా సభ్యులు చెప్పిన విషయాలలో వాస్తవావాస్తవాలు ఉంటే ఇందులో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము. నేను నోట్ చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ ఇది జీరో అవర్.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ జి. కిషన్ రెడ్డి:– స్పెషల్ మెన్షన్ సర్.

మిస్టర్ స్పీకర్:– మీరు పంపారు. I have just received. నేను పూర్తిగా చూడలేదు. చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, ఈ దేశానికి ఒక మహిళ ప్రధానిగా పని చేసిన దేశం. ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఉన్న దేశం. 50 శాతం మహిళలు ఉన్న దేశంలో ఒలింపిక్స్‌లో పేరు నిలబెట్టిన కీర్తి మహిళది. అటువంటి మహిళను ఈ రోజు మరొక సభ్యుడిని ఆ విధంగా మాట్లాడడం ఏదైతే ఉన్నదో దానిని రికార్డుల నుంచీ తొలగించాలని కోరుతున్నాను. ఇది మహిళలను అవమానపరచడం, కించపరచడం. కాబట్టి రఘువీరా రెడ్డి గారు ఆ పదాన్ని ఉపసంహరించుకోవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– సర్. కిషన్ రెడ్డి గారికి తెలియదేమో. ఇది మామూలుగా వాడుకలో ఉండే ఒక ఉపమానం. చేతగాని వాళ్లను ఆ విధంగా అంటారు.

(తెలుగు దేశం పార్టీకి చెందిన మహిళా శాసన సభ్యుల నుంచి ఇంకా ఇతర సభ్యుల నుంచి అంతరాయం)

ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు హోమ్ మినిస్టర్‌గా ఉన్నారు. నిజంగా తప్పులు చేస్తుంటే ఆరోజు మీరు ఏం చేస్తున్నారు? అంత చాతకాని వాళ్లా మీరు, అన్నాను. అంతకన్నా ఏమీ అనలేదు. అది ఒక ఉపమానమే తప్ప ఒక మహిళ గురించి అని కాదు. మా అధ్యక్షురాలు ఒక మహిళ.

(అంతరాయం)

మా లీడర్ ఇందిరాగాంధీ. ఆమె పేరు చెప్పుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం పని చేస్తున్నాము. మహిళల పట్ల మాకు చాలా గౌరవం ఉంది. అతనికి తెలియదేమో. కొంతమంది మగ పూజార్లు పూజలు చేస్తారు. కిషన్ రెడ్డి గారికి తెలియదేమో.

(శ్రీమతి పి. అరుణ, ఎల్. లలిత కుమారి, పి. సుజాత, ఎ. ఉమా మాధవ రెడ్డి గార్లు లేడీస్‌ను అవమాన పరచే విధంగా మాట్లాడుతున్నారంటూ తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్:– వారు చెప్పారు. He has set the record straight He said that there were no ill-feelings. రాజారావు గారు మాట్లాడండి.

(అంతరాయం)

ఇప్పుడు మినిస్టర్ గారు మాట్లాడుతూ చెప్పారు. Very clearly he said.

(అంతరాయం)

మీరు ఆ విధంగా అర్థం చేసుకోకండి. నాది అటువంటి అభిప్రాయం కాదని చెప్పారు.

(అంతరాయం)

Please resume your seats.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, వారు నాకు చెల్లెళ్లు, నా సోదరులు. వారి మీద నాకు చాలా గౌరవం ఉంది. అమ్మా మిమ్ములను అడ్డం పెట్టుకుని వారు రాజకీయం చేయడానికి చూస్తున్నారు. తల్లీ మీరు ఇంకా బిజెపి ఉచ్చులోనుంచి బయటకు రాలేదు. బిజెపి వారు చాలా లిటిగెంట్స్. ఆ లిటిగెంట్స్‌తో మీరు ఎందుకు ఇరుక్కుంటారు?

(తెలుగు దేశం పార్టీ మహిళా శాసన సభ్యుల నుంచి మహిళలను వారు అవమానపరుస్తున్నారంటు అంతరాయం)

MR.SPEAKER: He has set the record straight. Kindly go back to your seats.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:- మంత్రి గారు ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలి సర్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఎటువంటి అభిప్రాయం ఆ విధంగా వారికి లేదని చెప్పారు. అమ్మా he set the record straight. Kindly go back to your seats.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- రికార్డుల నుంచి తొలగించమనండి.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు అన్‌పార్లమెంటరీ, డెరోగేటరీ, ఎవరినీ తక్కువ చూపుతో చూడాలనే ఉద్దేశ్యం కాదని he made it very clear.

(అంతరాయం)

Kinldly get back

ఇప్పుడు ఈ విధంగా అయితే ఎట్లా? It is not good.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు ఏదో అనవసరంగా లిటిగేషన్ లేపారు కానీ ఏమీ లేదు. వారి మీద గౌరవం ఉంది. వారి మీద నాకు నమ్మకం ఉంది. వారు నాకు అక్క చెల్లెళ్లు. నాకూ అక్క చెల్లెళ్లు ఉన్నారు.

(అంతరాయం)

మ.12.20

మిస్టర్ స్పీకర్ః వారి ఉద్ధేశ్యం చాలా క్లియర్‌గా ఉంది. The person's intention is to be established. అది ఏమి అయింది. వారి ఆలోచన స్పష్టంగా చెప్పారు. అటువంటిది కానే కాదు. ఎవరినీ కించపరచే ఉద్ధేశ్యం కాదన్నారు. He has made it very clear. దీనిలో ఇబ్బంది ఏమి?

(అంతరాయం )

వారు రెండు సార్లు మాట్లాడి రికార్డ్స్ సెట్ రైట్ చేశారు.

( గౌరవనీయులైన తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియంను చేరుకున్నారు. )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః తెలుగుదేశం వారికి ప్రజా సమస్యలు చర్చించాలనేది ఎక్కడా లేనే లేదు. ప్రధాన సమస్య వదిలేసి చిన్న చిన్న ఉపమానాలు కోరుతూ ఒక మంత్రిని పట్టుకొని అన్నది కాదుకానీ, దీనిని పట్టుకొని ఇలా అంటున్నారు. నాకు మహిళలంటే చాలా గౌరవ భావం ఉంది. నాకూ అక్కలూ, చెల్లెళ్లూ ఉన్నారు. మహిళలను అవమానపరచే ఉద్దేశ్యం కాదు. చేతకాని వారు అనే మాటకు ఉపమానంగా ఆ మాట అన్నాను. ఎవరికయినా ఇబ్బంది ఉంటే విత్‌డ్రా చేసుకుంటాను.

మిస్టర్ స్పీకర్ః ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో వాడతారు. అయినా కూడా కించపరచే విధంగా ఉంటే విత్‌డ్రా చేసుకుంటున్నానని వారన్నారు. He has withdrawn it. The House has the highest respect for the ladies. వారు రెండు, మూడు సార్లు క్లారిఫై చేశారు. ఏమి కావాలి. I am sorry, I cannot help. మీరు ఈ విధంగా చేయడం కాదు. వారు రికార్డ్‌లో చెప్పారు. He has withdrawn that word. He said, "If I hurt your feelings, I will withdraw it."

( అంతరాయం )

Get back to your seats. Minister has withdrawn his remarks. మైక్ ఇచ్చిన తరువాత వారు విత్‌డ్రా చేసుకున్నారు.

(Sri P.Kesav started arguing with Chair on the Podium)

విత్‌డ్రా అయిన తరువాత ఇంకేమిటి? మీరందరూ మీ మీ సీట్లలోకి వెళ్లండి. You cannot come to the Chair like this. If this is the attitude, nobody can help you. ఈ విధంగా చేయడం ఏమిటి? What is this behaviour?

( పోడియం వద్ద ఉన్న గౌరవ సభ్యులు తమ తమ సీట్లలోకి చేరుకున్నారు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇదంతా ఒక మంత్రి బిహేవియర్ మీద ప్రెస్‌లో వచ్చింది. మంత్రిగారు మాట్లాడుతూ, గాజులు తొడుక్కున్నారని అన్నారు. భారత మహిళ నా తల్లి, చెల్లెళ్లు. వారు గాజులు తొడుక్కోవడం అగౌరవం అంటే, గాజులు తొడుక్కోవడం వారికి ఇచ్చే గౌరవం అంటాను. నాకు ఆ గౌరవం దొరికితే నా జన్మ ధన్యమవుతుంది. ప్రతీ మహిళ గాజులు తొడుక్కోవడం అసమర్థతఅని వారనుకుంటే నాకు ఇప్పుడు ఇస్తే, నా చేతులకు నా భారత తల్లికి ఇచ్చే గౌరవం నాకు ఇవ్వమనండి. నేను ప్రిపేర్‌గా ఉన్నాను. ఇప్పుడే తెప్పించమనండి. నేను సిద్ధంగా ఉన్నాను. భారత మహిళలకు, మన సంస్కృతీ, సాంప్రదాయాలలో గౌరవం ఉంది. భారతీయుడిగా ఆ గౌరవం నాకు దక్కితే నిజంగా నా జన్మ ధన్యమయినట్లే. ఒక ఇద్దరు మంత్రుల్లో ఒక మంత్రి బిహేవియర్ మీద జరిగిన చర్చ. రెండవ మంత్రి ఎంత అరగెంట్‌గా బిహేవ్ చేశారో తెలుస్తుంది. ముఖ్యమంత్రిగారు కనీసం మందలిస్తారని అనుకున్నాను. ఆయన సంతోష పడుతున్నారు. మా మంత్రులు బ్రహ్మాండంగా చేశారని అనుకుంటున్నారు. ప్రజలు ఖచ్చితంగా తగిన సమయంలో వీరి నవ్వుకు అర్థం చెబుతారు. దీనికన్నా ఎక్కువగా చెప్పదలచుకోలేదు. నా తల్లులకు వచ్చే గౌరవంలో, నాకూ కొంచెం ఆ గౌరవం దక్కితే చాలని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కేవలం సభని డీవియేట్ చేసి ఏదో కార్యక్రమంలో కాలం వెళ్లబుచ్చాలనే ఏర్పాటు చేస్తున్నారు. ఆయన సామెతగా చెప్పాను అన్నారు. నాకు మహిళలంటే, ఏ కొంచెమూ అగౌరవం లేదని చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. నా అక్కలు, చెల్లెళ్లు అన్నారు. వారి ప్రాంతాల్లో పూజారులు మగవారు కూడా కొంత మంది వేసుకునే వారు ఉన్నారన్నారు. నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆ విషయంలోకి పోదలచుకోలేదు. ఆయన చాలా క్లియర్‌గా ఆడవారి గురించి కాదన్నారు. ఆడవారంతా నా అక్కలు, చెల్లెళ్లు, తల్లులుగా పోల్చుకుని మాట్లాడారు. ఏ ఒక్కరైనా తల్లి,

చెల్లెలు, అక్కలను అగౌరవ పరుస్తారా? అయినా కూడా ఎవరైనా మనసు నొచ్చుకుంటే విత్‌డ్రా చేసుకుంటానని అంటే మళ్లీ అరగంట సభను, సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఇప్పటికి 15 రోజులయింది. యల్లంపల్లి డిస్కషన్‌కి సంబంధించి ఉంది. కనీసం ఈ రోజు అవుతుందా అంటే కాదు. ఏదయినా, ఇప్పటికయినా సభా కార్యక్రమాలు జరిపితే త్వరగా కావలసిన జవాబులు చెప్పవచ్చు. చెప్పవలసింది చెప్పదలచుకోవచ్చు. దయచేసి ఇప్పటికయినా సమయం వృధా చేయకుండా ఈ సమస్యను పూర్తి చేసి మిగతా కార్యక్రమానికి వెళదాము.

( అంతరాయం )

MR.SPEAKER: Raja Rao Garu....Please leave it there. No more on this. Only Raja Rao Garu, nobody else. Raja Rao Garu, on Zero Hour.

## జీరో అవర్

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు)ః అధ్యక్షా, కొండ కుమ్మర్లను గిరిజనులుగా గుర్తించుటకు సభలో ప్రస్తావిస్తున్నాను. విశాఖ జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో కొండ కుమ్మర కులానికి చెందిన ప్రజలు షుమారు 30,000 మంది పూర్వం నుండి అక్కడ నివసిస్తున్నారు. వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా, మట్టితో కుండలు తయారు చేయు వృత్తిని ప్రధాన ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారు. మిగతా గిరిజనులు ఈ కులాన్ని గిరిజన కులాలుగా గుర్తిస్తున్నారు. గిరిజన ఆచార సాంప్రదాయాలను వీరు కూడా ఆచరిస్తున్నారు. ధింసా నృత్యం ప్రపంచంలో గిరిజనులు తప్ప ఇతర కులాల వారు చేయలేరు. కొండ కుమ్మర కులం ధింసా నృ త్యాన్ని అద్భుతంగా చేయగలుగుతారు. స్వర్గీయ ఇందిరాగాంధి గారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఢిల్లీలో రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా కొండ కుమ్మర మహిళలతోకలిసి ధింసా నృత్యం కూడా చేయడం జరిగింది. అప్పటి గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు వంటి ప్రముఖులు గిరిజన ప్రాంతాలకు వచ్చినప్పుడు వారి గౌరవానికి ఈ కులానికి చెందిన మహిళలతో ధింసా నృత్యం చెయించడం సాంప్రదాయం. అప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్న స్వర్గీయ శ్రీమతి ఇంధిరా గాంధిగారు, మంత్రులు, శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు కూడా గిరిజనులుగా గుర్తిస్తామని హామీలు ఇచ్చారు. అప్పటి నుండి నేటి వరకూ హామీలు నెరవేర్చబడలేదు. వారు బి.సిలుగానే మిగిలిపోయి దుర్భర దీవితాలు అనుభవిస్తున్నారు. స్వర్గీయ ఇందిరమ్మగారు ఇచ్చిన హామీని నెరవేర్చాలి. ద

మ.12.30

అధ్యక్షా, ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఆనాడు ఇందిరమ్మ ఇచ్చిన హామీని నెరవేర్చాలి. ప్రస్తుతం కొండ కొమరులు బి.సి. జాబితాలో ఉన్నారు. వారిని గిరిజనులుగా గుర్తిస్తూ ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, ఇది సభలో ఉన్న ప్రాథమిక విద్యాశాఖ మంత్రిణిగారికి సంబంధించినది. దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు, అదే విధంగా శాసనసభ్యులకు సంబంధించిన ఇష్యూ. డిఎస్సీ 2003కు సంబంధించిన ఉపాధ్యాయులకు అప్రెంటీస్ కాలంలో రద్దు చేసిన సెలవుల్ని వెంటనే పునరుద్ధరించాలని, అదే విధంగా ప్రస్తుతం ఆ ఉపాధ్యాయులకు వర్తింప చేస్తున్న Contributory Pension పథకాన్ని వెంటనే తొలగించి, పాత పెన్షన్ విధానాన్నే వర్తింప చేస్తూ, ఇప్పుడు గౌరవ వేతనంగా ఇస్తున్న రూ.1200 ల నుండి 3500 రూ.లకు, 1500 నుండి రూ.4500లకు పెంచాలని, అదే విధంగా ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూలును 1996 నుండి కాకుండా పి.ఆర్.సి. అమలు చేస్తున్న సంవత్సరం నుండి పెంచవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేవలం నోట్ చేసుకున్నానని మంత్రిగారు చెప్పకుండా, వెంటనే వ్రాతపూర్వకంగా మాకు రిప్లయ్ పంపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, వారు ప్రస్తావించిన సమస్యను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా వ్రాతపూర్వకంగా గౌ.సభ్యులకు సమాధానం పంపుతాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, ఇది మున్సిపల్ శాఖ మంత్రికి సంబంధించినది. తాడేపల్లిగూడెం పట్టణ డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించినది. దీని కొరకు హడ్కో రూ8.25 కోట్లు శాంక్షన్ చేశారు. అది 70:30 ప్యాట్రన్‌లో శాంక్షన్ అయింది. 2003లో శాంక్షన్ అయి, పనులు మొదలు పెట్టిన తరువాత, కొంత పని కూడా జరిగింది. జరిగిన తరువాత అక్కడ ల్యాండ్ అక్వయిర్ చేయడం కోసం ఆ ప్లాన్‌లో రూ.112 లక్షలు కేటాయించడమయింది. అయితే ప్రస్తుతం స్థలాల మార్కెట్ రేట్లు పెరిగిన తరువాత consent award తీసుకోవడం వల్ల అది రూ.3.04 కోట్లకు చేరింది. అదే విధంగా వర్క్స్ ఆలస్యం కావడం వల్ల రూ.8.25 కోట్లతో ప్రారంభించిన ప్రాజక్టు వ్యయం ర. 12.20 కోట్లకు చేరింది. ఇప్పుడు మళ్లీ హడ్కో వారు దీనిని కూడా 70:30 ప్యాట్రన్‌లో శాంక్షన్ ఇస్తామంటున్నారు. అయితే 30 శాతం కూడా తాడేపల్లిగూడెం మున్సిపాల్టీ భరించే స్థితిలో లేదు. సగం పనులు పూర్తయిపోయాయి. కాబట్టి ఈ స్కీమ్‌ను త్వరగా ఇంప్లిమెంట్ చేయడానికి గాను ప్యాట్రన్ మార్చి, దీని మీద ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప ప్రాజక్టు పూర్తయ్యేటట్లు లేదు. కాబట్టి ఈ విషయంలో గౌ.మంత్రిగారు తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, విషయం నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఆర్ వెంకట రమణ(పత్తిపాడు) : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈనాడు మైక్రో ఫైనాన్స్ సంస్థలు నిరుపేదల్ని దోచుకుంటున్నాయి. ఇప్పటికి సుమారు 50 మంది పైగా ఈ సంస్థల బారిన పడి ఆత్మహత్యలు చేసుకున్నారు. రూ.3500 కోట్ల ఋణాలు ఇస్తామంటూ నిరుపేదల్ని ఆకర్షిస్తూ, దోచుకుంటున్నారు. ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు ఇస్తున్న కార్యక్రమాల్ని కూడా వారు హైజాక్ చేసే పరిస్థితి కల్పిస్తున్నారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే 19 మంది మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడి ఆత్మహత్యలు చేసుకున్నారు. కృష్ణా జిల్లా కలెక్టరు దీని మీద ఎంక్వయిరీ వేయడమయింది. రాష్ట్ర మొత్తం మీద గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువుగా ఉంది. నిరుపేదల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తూ, శవాల్ని పక్కన పెట్టుకుని కూడా రుణాలు వసూలు చేసే పరిస్థితి చూస్తుంటే సిగ్గుపడ వలసి వస్తోంది. అంతేకాకుండా, వీరి ఇబ్బందులను గమనించి, గతంలో ముఖ్యమంత్రి గుంటూరు జిల్లా పర్యటకు వచ్చినపుడు రిప్రజెంటేషన్ ఇస్తే, దాని మీద వారు ఎంక్వయిరీ వేయడం జరిగింది. అయితే ఆ ఎంక్వయిరీ ఏమైందో తెలియదు. కాబట్టి ఇటువంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలు నిర్వహిస్తున్న వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. చర్య తీసుకుంటాము.

## అ ర్జీ ల స మ ర్ప ణ

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, నీటి సంఘాల అధ్యక్ష పదవులకు ఎన్నికలు జరిగి సంవత్సరం కావస్తోంది. అయితే నీటి సంఘాల అధ్యక్షులకు ఇంతవరకు నిధులు, విధులు లేవు. ఎటువంటి పనులు లేకుండా వారు ఊరికనే వృధాగా ఉండపోవలసిన పరిస్థితి ఏర్పడింది. నాగార్జునసాగర్ ఎడమ కాలవ పరిధికి చెందిన నీటి సంఘాల అధ్యక్షులందరూ ఈనాడు ఇక్కడకు వచ్చారు గౌ.ముఖ్యమంత్రిని, మంత్రిగారిని కలవడానికి. ముఖ్యంగా కాల్వల మరమ్మతులకు కావలసిన నిధులు ఇవ్వాలని అడుగుతున్నారు. దానికి సంబంధించిన పిటీషన్‌ను తమరికి పంపుతున్నాను.

(పిటీషన్ సమర్పించడమయింది)

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నిన్నటి రోజున శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలో కల్తీ సారా తాగి 12 మంది చనిపోయారు. ఇంకా 20 మంది హాస్పిటల్‌లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. దీనికి కారణం అక్కడి అధికారుల బాధ్యతారాహిత్యమే. వారిపైన చర్య తీసుకోవాలి. అదే విధంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ.3 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలి.

(పిటీషన్ సమర్పించడమయింది)

## ప్ర క ట న

మిస్టర్ స్పీకర్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాలలో భాగంగా, 2006, మార్చి 21వ తేది, మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు పాత అసెంబ్లీ భవనంలోని సెంట్రల్ హాల్‌లో " The Maritime Philosophy of Indian Coastal Development of the Eastern Sea Board " అనే అంశంపై

సదస్సును నిర్వహించడం జరుగుతోంది. సదస్సు అనంతరం హైదరాబాద్, జూబ్లీహాల్‌లో రాత్రి 8 గంటలకు విందు ఏర్పాటు చేయడమైనది.

గౌరవనీయ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్షనాయకుడు, శాసనసభా పక్ష నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభ్యులు ఇందులో పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, విశ్వ విద్యాలయ ప్రొఫెసర్లు , సివిల్ సర్వీస్, పోలీసు, రక్షణ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని ఈ సదస్సుకు ఆహ్వానించడమైనది.

వైస్ చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ శ్రీ వెంకట భారతన్ ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

గౌరవ శాసనసభ్యులందరూ ఈ సదస్సులో పాల్గొని విందుకు హాజరు కావలసిందిగా కోరుతున్నాను.

## సభా కార్యక్రమము

Now Short discussion. D.L.Ravindra Reddy Garu.

డా.ఎన్.జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు): ఇంకా ఎందుకు సార్?

Mr.Speaker : He will complete

డా.ఎన్.జనార్దన రెడ్డి : సార్, వారికి ఇస్తే, మాకు కూడా ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : నేను మొన్ననే చెప్పాను.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఏ పార్టీ వారు స్టార్ట్ చేస్తే, ఆ పార్టీ వైండింగ్ అప్ చేయాలి కదా!

డా.ఎల్. రవీంద్రా రెడ్డి : సార్, నేను ముందే మిమ్మల్ని అడిగాను. మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు.

(డా.ఎన్. జనార్దన రెడ్డి అంతరాయం )

**మ.12.40**

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు) : పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా. మొన్న హౌస్ కన్‌క్లూడ్ అయ్యేటప్పుడు ఒక సీల్డ్ కవర్‌ని లీడరాఫ్ ద అపోజిషన్ పంపించారు. అప్పుడు ప్యానల్ స్పీకరు గారున్నారు. అప్పుడే పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేయాలంటే అవకాశం రాలేదు.

Sir, here I am quoting Rule-296 (i) of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly. It says that " A paper or document laid on the

Table shall be duly authenticated by the Member presenting it."   Sir, I would like to have a ruling on this. Speaker's room is not a classroom to store the documents. Sir, it is considered to be a public document.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, 15 రోజుల నుంచి మొత్తుకుంటూవుంటే కూడా పబ్లిక్ డాక్యుమెంటుని మీ ముందు పెట్టలేదు. అది వేరే సంగతి. దానికి కూడా కొంచెం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. Paper is different from other documents sent to the Speaker for his perusal. అధ్యక్షా, రూల్ ప్రకారం ఏదైనా పేపర్ పెట్టాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలి. we know the rules. అందుకని ముందుగా నోటీసు ఇచ్చి హౌసులో పెడతామని చెప్పాలి. అందుకని మేము రాసిన లెటర్ కేటగారికల్‌గా రాశాము. స్పీకరు గారికి ఇస్తున్నాము, స్పీకరు గారి ముందు పెట్టండి అని. అదే విధంగా గవర్నమెంటు నుంచి ఫైల్సు వచ్చేక ఆల్ పార్టీస్‌ని పిలవండి స్పీకరు సమక్షంలో అని, ఈ విధంగా చెప్పాము. అంతే తప్ప పేపర్ 'లే' చేస్తామని, పర్మిషన్ అడగలేదు. It is not a paper laid on the Floor of the House. రూల్సు తెలిసే మాట్లాడుతున్నాము. కవర్లో తమరి వద్దకు పంపించినవి మా వద్ద ఉన్న డాక్యుమెంట్సు. మా లీడర్ సుస్పష్టంగా చెప్పారు. మేము మా వద్ద ఉన్న సమాచారం మీకు ఇచ్చాము. వారి వద్ద ఉన్న సమాచారం స్పీకరు గారి వద్ద పెట్టండి. రెండూ పెట్టేక ఆల్ పార్టీస్‌ను పిలవండి అని చెప్పేమే తప్ప, చూపించమనే చెప్పాము గాని హౌసులో పెట్టండి అని చెప్పలేదు. ఇంకొకటి కూడా తెలుసుకోవాలి. ప్రభుత్వం కాకుండా మిగతా మెంబర్సు ఎవరూ జనరల్‌గా హౌసులో పేపర్సు పెట్టరు. House is different from the Speaker's Chambers. అందుచేత, స్పీకరు ఛాంబరులో పెట్టేవి వేరుగా ఉంటాయి. We too agree that Speaker's Chamber is not a store house. అధ్యక్షా, కొన్ని సందర్భాలలో అనేక ఫైల్సు సీలు చేసి, స్పీకరు వద్ద పెట్టిన సందర్భాలు ఉన్నాయి. It is not a question of store house but for the information of all the Members of the House... ఇది అర్థం చేసుకోవలసిన అవసరం ఉంటుంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : మరొకటి సార్. I am referring to Page No.968, Observation No.17 of Kaul and Shakdhar Book. It says that " In the Constitution as well as in the Rules, both expressions namely, "Presentation" and "Laying" have been used and connote the same meaning though their use in respect of each particular document or paper has got a special significance by virtue of usage.

Sir it also says that " a paper or a document, however, not to be treated as a paper laid as such if it does not fulfil the primary condition of authentication by the Member or Minister laying it on the Table."

Therefore Sir, it is very specific. Whether laying it on the Table and giving it to the Speaker, it has become a public document. మీరు స్పీకరు గారికి ఇచ్చినా, 'లే' చేసినా ... it connotes the same meaning. It is a public document of the House. Sir, I request you to kindly give a ruling on this.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, కిరణ్ కుమార్ గారు ఎందుకు టైమ్ వేస్టు చేస్తున్నారో అర్థం కాలేదు గానీ, దానిలో ఉండేది, మెంబరు వేరు, మినిస్టరు వేరు. మినిస్టరు ఏదైనా పేపరు 'లే' చేయాలనుకుంటే it will become a public document. అధ్యక్షా, తమరు కూడా ఉన్నారు, హౌసులో. అనేక సందర్భాలలో గవర్నమెంటు ఫైల్సు పెట్టినపుడు అందరికీ ఇవ్వలేదు. There is lot of difference in between them. ఒక సజెషన్ ఇస్తాను. మీ డాక్యుమెంట్సు అన్నీ స్పీకరు గారి ముందు పెట్టండి. మీ డాక్యుమెంట్సు అన్నీ పెట్టండి. అవి, ఇవి ఓపెన్ చేయడానికి మీరు డెసిషన్ తీసుకోండి. we will oblige your ruling.

MR. SPEAKER : Ramakrishnudu Garu, the question raised by him is.... ఏదైనా సభ్యుడు సభాపతికి ఏదైనా డాక్యుమెంటు పంపిస్తే, దాని పొజిషన్ ఏమిటి? ఒకటి, will it be treated as a public document, or a private document or a conditional document ? రూల్సు ఏమి ఉన్నాయి? Rules are very clear on this point. One of the Members has submitted documents to the Speaker. Then it is definitely to be treated as public document as per the rules and provisions in our book as well as in Kaul and Shakdhar Book. దీనిలో కొంచెం యాంబిగ్యుయిటీ ఉంది. లీడర్ ఆఫ్ ద అపోజిషన్ ప్యానల్ ఛైర్మన్‌గా ఉన్నపుడు he has sent a sealed document. ఆ డాక్యుమెంట్సు, గవర్నమెంటు నుంచి తెప్పించిన డాక్యుమెంట్సు పరిశీలించండి అని. గవర్నమెంటు నుంచి తెప్పించి పరిశీలించమనే కండిషన్‌తో పంపించాము. The Hon Members are aware that.... ఈ ఇష్యూపై గతంలో కొంత చర్చ జరిగింది. మీ డాక్యుమెంట్సు పెట్టండి, గవర్నమెంటు డాక్యుమెంట్సు పెట్టండి, స్పీకరు గారి వద్ద అన్నారు. ఆ అంశంపై ఒక అవగాహనకు వచ్చేయి. మీరిచ్చిన క్వశ్చనీర్‌పై ప్రభుత్వం నుంచి సమాచారం తెప్పించి, మీ అందరికీ చూపించి, if you are not satisfied then what is the next course of action... అనుకున్నాము. But, that matter was not agreed to by the Floor Leaders and I respect their views. సరే, వాళ్ల స్పీకరు ముందు డాక్యుమెంట్సు పెడతారా, మీరు వాళ్ల పంపించిన డాక్యుమెంట్సు పెన ఫరదర్‌గా క్వశ్చన్సు వేస్తారా లేదా, ఆన్సర్ సంతృప్తికరంగా ఉంటుందా అనేది క్లోజ్ అయిపోయింది. అయిన తర్వాత ఇష్యూని సభ ముందుకి తీసుకురావడం జరిగింది. అంటే ప్రజల ముందుకు. It is a open debate which is going on in this House. దయచేసి, అందరూ కూడా గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఒకసారి చర్చ ఓపెన్ అయినపుడు స్పీకరు ముందు డాక్యుమెంట్సు పెట్టాలా వద్దా అనే ఇష్యూ క్లోజ్ అయిపోయింది. ఇష్యూ క్లోజ్ అయిపోయాక,

( తెలుగుదేశం పక్షం నుంచి అభ్యంతరాలు)

Let me straighten the records. It is the duty of the person presiding over here to straighten the records. పూర్తి అయిపోయిన తర్వాత ఇంకా అవగాహన చేయడానికి చెబుతాను. Then the Leader of the Opposition has sent me a sealed cover. He made some demand. మీ డిమాండు ఉంది. మీరు ఒక డిమాండు పెట్టారు. గత కొన్ని రోజుల నుంచి డిబేట్ జరిగింది. డిబేట్ జరిగిన తర్వాత... you have sent me a sealed cover with a condition stating that... వారివి కూడా మీరు తెప్పించి, ఈ రెండూ పరిశీలించి, సభ ముందు, ఫ్లోర్ లీడర్సు ముందు నిర్ణయం చేయమని అన్నారు. That was your demand. But that demand was not agreed to by the Government. దాని పైన వారు ఒక పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేసి, they requested for a ruling. ఇటువంటి పరిస్థితి వచ్చినపుడు గతంలో ఏ విధంగా జరిగింది? స్పీకరు ముందు ఫైల్సు పెట్టమని, మీరు ఏదైతే ఇన్ఫర్మేషను కావాలని అనుకుంటున్నారో ఈ విషయం అంతా చర్చ అయిన తర్వాత హౌస్ ముందు ఈ ఇష్యూ వచ్చింది. It came before the House. మీ డిమాండు ఉంటుంది, ప్రభుత్వ డిమాండు ఉంటుంది. But at this point of time, the highest office of the Speaker has been dragged into this thing. Firstly, Dragging the highest office of the Speaker into this whole thing is not appropriate. Secondly, the Speaker at the end of the discussion may make an observation on this. But, I can not be compelled to act in a way, which is not agreeable to the House. I can not compel you and I can not compel the Government also.

The Leader of the Opposition has sent me a sealed cover saying that I have to get similar cover from the Government and examine it. This issue is already over. Now, the issue is, as per the rules, when you send me any paper, it should be treated as a public document. If you don't want it to be treated as a pubic document, I can send back the papers to you. This is he option before you.
మ.12.50

మిస్టర్ స్పీకర్ : ఇది రూల్ ప్రకారంగా కాదు. Can you quote any rule or any procedure? You can kindly enlighten me.

డా. నాగం జనార్దన రెడ్డి : మంచి డెసిషన్ తీసుకున్నారు సార్.

MR. SPEAKER: Can you show any rule or precedent? If there is anything more kindly enlighten me. కండిషనల్‌గా స్పీకరు వద్దకు పంపించి you cannot compel the chair.

శ్రీ పై. రామకృష్ణుడు : మీ డిసిషన్‌ను నేను కాదనను గానీ ..

మిస్టర్ స్పీకర్ : నన్ను అవగాహన పరచడానికి ఏదైనా చెప్పండి.

శ్రీ పై. రామకృష్ణుడు : మీరు రెవ్యూ చేయాలని కోరే హక్కు మా మెంబర్సుకు ఉంటుంది. మీరు ఏ రూలింగు ఇచ్చినా ఆ రూలింగ్ అబ్జర్వ్ చేద్దాము. రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఇక్కడ మేము ఒక డాక్యుమెంటు పంపించాము. హిస్టరీ చూడండి. ఎవరైనా పేపర్ పంపిస్తూ ఫలానా మినిస్టరు గారికి పంపించండి అంటే వారికే పంపిస్తారు తప్ప హౌస్ అందరికీ పంపించరు. రెండవది, పిటిషన్ ఏదైనా పంపిస్తే అది పిటిషన్స్ కమిటీకి వెడుతుంది తప్ప హౌస్ అందరికీ ఇవ్వరు. There are certain incidents.

MR. SPEAKER: Can you show me any rule or precedent where a document is sent to the Speaker with some conditions.

శ్రీ పై. రామకృష్ణుడు : తమరి డెసిషన్ ఎట్లా ఉందంటే, గవర్నమెంటు పెట్టనంటున్నారు కాబట్టి, గవర్నమెంటు నుంచి నేను తెప్పించే పద్ధతి ఉండదు కాబట్టి, మీ రికార్డులు మీరు పట్టుకుపొండి అని .. .

SRI N. KIRAN KUMAR REDDY: What does he say? He cannot misuse his mike.

SRI Y. RAMAKRISHNUDU: Just wait. I have not told anything when you are speaking. అధ్యక్షా, తమరి నిర్ణయం ఎట్లా కనబడుతోంది అంటే, గవర్నమెంటు ఎట్లాగూ ఫైల్సు పెట్టలేదు, నేను కూడా పెట్టించే సందర్భం లేదు కాబట్టి, సీల్డు కవరు ఏదైతే ఇచ్చారో అది వెనక్కి తీసుకుపొండి అని అనే పరిస్థితి కనిపిస్తోంది.

MR. SPEAKER: This is not proper. You have to quote a rule. హౌసులో డిబేట్ జరుగుతోంది. You kindly quote a rule or a procedure or a precedent.

శ్రీ వై. రామకృష్ణుడు : గతంలో మెంబరుగా ఉన్నారు తమరు. నేను గాని, మరొకరు గాని స్పీకరుగా ఉన్నపుడు అనేక ఫైల్సు స్పీకరు ఛాంబరులో పెట్టిన సందర్భాలు ఉన్నాయి.

MR. SPEAKER: Did they give as per the direction of the chair or did the government place the files on its own?

శ్రీ వై. రామకృష్ణుడు : గవర్నమెంటు వాలంటరీగా పెట్టారు. స్పీకరు గారు డైరెక్షను ఇచ్చారని నేను అనడం లేదు. అంతకు ముందు నారాయణ రావు గారు ఇచ్చారని, రికార్డుల్లో ఉందని మా వాళ్లు చెబుతున్నారు. మీరు డైరెక్షను ఇచ్చినా, గవర్నమెంటు ఫైల్సు పెట్టినా అని ఛాంబరుకే పరిమితం అయ్యేయి తప్ప, ఎప్పుడూ హౌసులో కాపీలు సప్లయి చేయలేదనే విషయం గమనించాలి. It is an established tradition.

MR. SPEAKER: What is that established tradition?

SRI Y. RAMAKRISHNUDU: I am telling. ఫ్లోర్ లీడర్సు చూడటం అంటే, హౌస్‌లో మొత్తం అందరం చూడటం కింద లెక్క.

MR. SPEAKER: What is the issue before the House?

శ్రీ వై. రామకృష్ణుడు : మేము పేపర్సు మెంబర్సుగా ఇచ్చాము but not as a Government. We have got authenticated documents. ఆ విషయం తమ దృష్టికి తెచ్చాము. తమకు ఇచ్చాము. గవర్నమెంటుని కూడా రికార్డ్సు పెట్టమన్నాం. We have got every right to demand the Government to place the files before the House and before the Hon'ble Speaker.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ, మీరు డిమాండు చేస్తున్నారు. Your demand is well within your right. But the question is not about the demand. The question is only about the sealed documents, which has come before the Hon'ble Speaker. What has to be done with that?

శ్రీ వై. రామకృష్ణుడు : మేము క్లియర్‌గా మెన్షన్ చేశాము. మేము లెటర్‌లో మెన్షన్ చేయనప్పటికీ ఓరల్‌గా అపోజిషన్ లీడర్ మెన్షన్ చేశారు. డాక్యుమెంట్సు ఏవైతే మా వద్ద ఉన్నాయో అవి పెట్టాము. మేము రూలింగులో ఉన్నపుడు మా వద్ద ఉన్న డాక్యుమెంట్సు మీ వద్ద పెట్టాము. ఇవి ఒరిజినల్లా, ఫోర్జరీయా అంటే, ఒరిజినల్ డాక్యుమెంట్సు ఎవరు తేవాలి అధ్యక్షా? ఎందుకు వారు భయపడుతున్నారు? వాళ్లు డాక్యుమెంట్సు పెట్టగలిగితే మావి ఫోర్జరీ అయితే, రియల్ డాక్యుమెంట్సు ఏవో వాటిని మీ ముందు పెట్టాల్సిన అవసరం ఉంది.

మేము డాక్యుమెంట్సు పెట్టాము. మేము ఒరిజినల్సు అని చెప్పేము. వాళ్లు కాదన్నారు. ఒరిజినల్సు కాదు ఫోర్జరీ అన్నారు. అలా ప్రూవ్ చేయాలంటే, వారి వద్ద ఉన్న డాక్యుమెంట్సు పెట్టాలి.

MR. SPEAKER: Is that the procedure Ramakrishnudu garu? Let us not deviate. What is the procedure? ప్రొసీజరు ఏమిటంటే, నా వద్ద డాక్యుమెంటు ఉంది అని, దానిని సంతకం చేసి స్పీకరు గారికి పంపిస్తారు. పంపేక authenticity of the document is verified when the Speaker

sends it to the Government. And the Government will say in its reply. That is the procedure adopted. These are the rules.

శ్రీ వై. రామకృష్ణుడు : ఈ రోజు కాదు. ఈ శాసన సభ చరిత్రలో పేపర్సు ఎప్పుడైనా పెట్టినపుడు గవర్నమెంటుకు పంపించి, వెరిఫై చేసిన సందర్భాలు ఎప్పుడూ లేవు. ఈ శాసన సభలోనే జరుగుతున్నాయి.

MR. SPEAKER: I am sorry, Ramakrishnudu garu.

SRI Y. RAMAKRISHNUDU: I have got every right to tell. కావాలంటే రికార్డ్సు అన్నీ చూడండి. మన శాసన సభ చరిత్రలో ప్రిసిడెంట్సు చూడండి. ఎప్పుడైనా ప్రతిపక్షాలు పంపించిన డాక్యుమెంట్సు ప్రభుత్వం వెరిఫై చేసిన సందర్భాలు లేవు. వెరిఫై చేసి, నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారూ, వెరిఫై చేయండి, నిర్ణయం తీసుకోండి, అంటూ మీరు మెయిన్ క్వశ్చన్ నుంచి డీవియేట్ అవుతున్నారు. మెయిన్ క్వశ్చన్ సభలో ఎవరైనా గౌరవ సభ్యుడు స్పీకరు కు డాక్యుమెంటు పంపించినపుడు రూల్ పొజిషన్ ఏమిటి? రూల్ పొజిషన్ చాలా స్పష్టంగా ఉంది. You have to authenticate the documents and send it. After document reaches the Hon'ble Speaker what is the action to be taken will be decided. That is a different issue. మీ అభిప్రాయం తెలిపేటప్పుడు రూల్ గాని, ప్రొసీజరు గాని, ప్రిసిడెంట్ గాని చెప్పాలి. ప్రభుత్వమూ ప్రతిపక్షమూ ఇద్దరూ కూర్చుని పేపర్సు వెరిఫై చేసుకుంటే that is different issue. But this is not the issue before the House now. ఒకవైపు నుంచి పేపర్సు పంపించారు. ఆ పేపరు స్పీకరు వద్ద ఉంచాలని చెప్పారు. Now, the question before the chair is what would be the position of those documents? రూల్సు అనేవి very clear. మీరు పంపించినపుడు -- you have to authenticate the documents and send it. మీరు ఆథెంటిక్ చేసి పంపేరు. ఎవరూ విప్పకూడదనే కండిషన్‌తో పంపేరు. Does the rules provide for such a provision?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : రూల్ గాని ప్రొసీజర్ గాని కోట్ చేయండి.

SRI Y. RAMAKRISHNUDU: I am quoting out of my own experience. తమరు మెంబరుగా ఉన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వం సీల్డు కవర్సులో పంపించిందే తప్ప ఎప్పుడూ కూడా ఓపెన్ చేసి పంపించలేదు.

మిస్టర్ స్పీకర్ : సీల్డు కవర్‌లో ఏమి పంపించారు? అది చెబుతున్నారు. డీవియేట్ చేస్తున్నారు. హౌస్ ముందు వచ్చిన డాక్యుమెంటు సీల్డు చేసి పంపవచ్చునా, ఓపెన్‌గా పంపవచ్చునా?

శ్రీ వై. రామకృష్ణుడు : రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఇక్కడ ఉన్నపుడు పి.పి.ఎస్. ఫైల్సు పెట్టమంటే సీల్డు కవర్లో తెచ్చారు. ప్రభుత్వం గాని, ఎవరైనా తమకు ఇచ్చేటప్పుడు సీల్డు కవరులోనే ఇస్తారు. ఓపెన్ చేసి ఎవరూ ఇవ్వరు. తమరి సమక్షంలో అన్ని పార్టీల వారూ వచ్చేక ఓపెన్ చేస్తారు గానీ, మీరు కూడా

స్పీకరుగా ఓపెన్ చేయరు. అంతే గాని ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఓపెన్ చేయడం కాదు. Let me tell the facts. The rules are very clear and our tradition is very clear.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమస్యల్లా తమని రూలింగ్ ఇవ్వమని కోరడం ద్వారా ప్రారంభమైంది. ఏదైనా ఒక పేపరు ఇదివరలో సీల్ చేసి ఇచ్చారా లేదా అనేది తమరు పరిశీలించాలి. మా కిరణ్ కుమార్ రెడ్డి అడిగింది ఒకటే. ఒక రూల్ కోట్ చేసి, ఏ పేపర్ అయినా సభలో ప్రవేశపెట్టినా, స్పీకరు గారికి ఇచ్చినా ఒకటే అవుతుంది. దానికి ఆథెంటిక్ చేసి పంపాలనే మాత్రమే చెప్పారు. తమరు రూలింగ్ ఇవ్వాలని అడిగితే రామకృష్ణుడు గారు వారు సమర్పించిన తీరు, దానిని సమర్థించుకోడానికే ప్రయత్నం చేయడం సహజం. పాయింటు ఒకటే. ఇది వరలో 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి ఎప్పుడైనా కొన్ని పేపర్సు ఒక కవరులో పెట్టి, దానిని సీలు అంటారో అతికించడం అంటారో గాని, ఒక మాట సభలో చెప్పారు.
మ. 100

' అయ్యా ప్యానల్ స్పీకర్ గారికి పంపుతున్నాను. గవర్నమెంట్ ఫైల్స్ వచ్చిన తరువాత మాత్రమే రెండూ కలిపే విప్పాలి. అప్పటివరకు విప్పకూడదు' అన్నారు. ఇలాగే ప్రభుత్వం వైపు నుండి మోర్ దేన్ 100 టైమ్స్ చెప్పాము. మోర్ దేన్ హండ్రడ్ టైమ్స్, యిదే సభలో,యిదే వేదిక నుండి ' మేము ఫైల్స్ పెట్టే ప్రశ్నే లేదు' అన్నాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసిన పని వుంది. వారి సమాధానం సభలో వినవలసిన అవసరం వుంది. అది వేరు. నేను ఏమంటున్నానంటే, కండిషనల్‌గా కవర్ పంపుతున్నాము అని వారంటే , తమరు ఏమి నిర్ణయిస్తారనేది చర్చగా మారవలసిన అవసరం లేదు. రామకృష్ణుడు గారు గౌరవనీయులు, ఐదు సంవత్సరాలు సభాపతిగా పనిచేశారు. ఒకానొక సందర్భంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారు ' ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని యిప్పుడే సస్పెండ్ చేసి వచ్చాను ' అని సభలో ప్రకటించడం జరిగింది. ఆ విధంగా ఆయన ప్రకటించగా, ఆ ప్రిన్సిపల్ సెక్రటరీ సస్పెండ్ కానట్లుగా ఆ తరువాత తెలిసింది. దాని మీద ఒక ప్రివిలేజ్ నోటీస్ కూడా యివ్వడం జరిగింది. అది పరిశీలిస్తాము అన్నారు. ఆవిధంగా పరిశీలించే సంపూర్ణాధికారం, వారికి గాని, మీకు గాని, ఎవరు స్పీకర్‌గా వుంటే వారికి వుంటుంది. అందులో డిస్‌ప్యూట్ లేదు. కానీ టెరమ్ అయిపోయే లోపల దానిపైన అంతిమ తీర్పు, ' పరిశీలించి డిజ్ఎలౌ చేశాను' అని గాని ' ఎలౌ ' చేశాను అని గాని చెప్పాలా , వద్దా? ఏమీ చెప్పకుండా పదవీ కాలం పూర్తి చేస్తే ఏమనుకోవాలి? ఇలాంటి సాంప్రదాయాలు మీ వెనుక పెట్టుకున్నారు. ఇప్పుడిచ్చిన కవర్ కొత్త సాంప్రదాయం . కవర్ వుంటుంది, కానీ కవర్‌లో ఏమి వుంటుందో తెలియదు. వారు పేపర్లు వున్నాయన్నారు, వుండవచ్చు. ఈవిధంగా వాద ప్రతివాదాలు జరుగుతూ సమయం వృథా చేసుకోవడం మంచిది కాదు. ఆ కవర్‌లో ఏమి వుందో వారికి తెలిసి వుండవచ్చు. తమకు తెలియదు. గవర్నమెంట్ నుండి ఫైల్స్ వచ్చేవరకు విప్పవద్దని వారు చెప్పారు. కవర్స్ , కాగితాలు యివి కొత్త కాదు. వెనుకటికి చరిత్రలో కొన్ని సంఘటనలు వున్నాయి. శ్రీకృష్ణదేవరాయల పరిపాలనా కాలంలో, భువనవిజయంలో అష్టదిగ్గజాలు వున్నారు. ఒకనా డు పక్క దేశం నుండి ఒక వుద్దండ పండితుడు వచ్చారు. ' ఇక్కడ ఎవరైనా నన్ను ఓడించే వారుంటే పందెం కట్టండి' అని ఆయన అం టారు. అప్పుడు రామకృష్ణుడు – ఆఫ్‌కోర్స్ అష్టదిగ్గజాల్లో ఒకరైన తెనాలి రామకృష్ణుడు వేరు, ఈ రామకృష్ణుడు వేరు – ఇలా అంటారు.

( సభలో నవ్వులు )

రామకృష్ణుడు ఏమి చేస్తాడంటే బట్టతో మూట కట్టిన ఒక కట్ట తెచ్చి ' నేను ఈ ఉద్దండ పండితుడిని ఎదుర్కొంటాను' అంటాడు. అష్టదిగ్గజాల్లో మిగతా వారు ఆ పండితుని గండపెండేరాలు మొదలైనవి చూసి మెత్తపడతారు.ఆయన చాలా దేశాల్లోని పండితులను గెలిచారట. సరే ఈగుడ్డ మూటలో వున్న ' తిల కాష్ట

మహిష బంధనం' లోని  ఫలానా పేజ్‌లో ఏముంది అని అడుగుతాడు తెనాలి రామకృష్ణుడు.  ఆ పండితుడు జవాబు చెప్పలేక వెళ్లిపోతారు.  తరువాత శ్రీకృష్ణ దేవరాయల వారు రామకృష్ణుడిని ' తిలా కాష్ట మహిష బంధనం ' అనే మాట నేను కూడా వినలేదు అంటారు.  అప్పుడు రామకృష్ణుడు ఆ మూటను విప్పదీస్తే ఎండిపోయిన నువ్వుల కట్ట, ఒక చేట, ఒక చీపురు, యివన్నీ వున్నాయి.  అది ఏమిటి అని అంటే, అతని వాదనకు జవాబు చెప్పడానికి మరొక మార్గంలేదు.  అందుకని యిలా చేశాను అంటాడు తెనాలి రామకృష్ణుడు.  సీల్డ్ కవర్‌లో ఏమి వున్నాయో మాకు తెలియదు.తమరు చూసే వరకు తమరికి కూడా తెలియదు.  చూడడానికి తమకు అవకాశం లేదు, ప్రతిపక్ష నాయకులు కవర్ విప్పవద్దని చెప్పారు కాబట్టి.  ఆ కవర్ విప్పవద్దని చెప్పిన తరువాత ప్రతిపక్ష నాయకునిపై వున్న సంపూర్ణ గౌరవంతో తమరు విప్పరు కూడా.  కానీ కవర్ కాకుండా, కాగితాలు యివ్వడం ఒక పద్ధతి.  గవర్నమెంట్‌ను డిమాండ్ చేసే రైట్ మీకు వుంది.  నూరుసార్లు కాదు వెయ్యి సార్లు డిమాండ్ చేయండి, ఆ రైట్ మీకు వుంది.  గవర్నమెంట్ యాటిట్యూడ్‌ను గవర్నమెంట్ ఎక్స్‌ప్రెస్ చేస్తుంది.  గవర్నమెంట్ నుండి ఫైల్స్ వచ్చేంతవరకు  ఈ కట్టను అలాగే అట్టేపెట్టండి.  అందులో ఏముందో మీకు తెలియకూడదు, వీరికి తెలియకూడదు అనడం సరియగు వాదన కాదు.  ఇది కొత్త సాంప్రదాయం,  వితండ వాదం .  దీన్ని పట్టుకొని సమర్థించడానికి గాని, చర్చ కొనసాగించకుండా అడ్డం తగలడం గాని మంచి పద్ధతి కాదు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ ఎం . ఎ. గఫూర్:  అధ్యక్షా, మీరు రూలింగ్ యివ్వండి.  మేము బయటకు పోతాము. ఇప్పటికి గంటయింది.  ఇదంతా ఏమిటి?

శ్రీ వై. రామకృష్ణుడు:  అధ్యక్షా, రోశయ్య గారు మంచి కథే చెప్పారు.  ఆనాడు తెనాలి రామకృష్ణుడిని ఉద్దండ పండితుడు ఎదుర్కోలేని విధంగానే, ఈనాడు ప్రతిపక్ష అస్త్రాలకు తట్టుకోలేక ఆ ఫైల్స్ పెట్టలేకపోతున్నారు.  దానిలో ఏమున్నాయో తమకు తెలుస్తుంది.  రోశయ్య గారికి తెలుస్తుంది.  మంత్రిగారిని బైపాస్ చేసి ఫైల్స్ తెప్పించి  ప్రతిపక్షాల ముందు పెట్టండి.  మేమిచ్చిన సీల్డ్ కవర్‌లో  కట్టలు వున్నాయో, ఒరిజినల్ ఫైల్స్ వున్నాయో, లేక పోతే ట్యాంపర్డ్ ఫైల్స్ వున్నాయో మీకే తెలుస్తుంది.  మీ నిజాయితీ, చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే  ఆ ఫైల్స్ బయటపెట్టండి.  ఇప్పటికే 15 రోజులు తీసుకొని ట్యాంపర్ చేశారు అనే ఆరోపణ  మీపై  వుంది.  ఒరిజినల్ ఆర్ ట్యాంపర్డ్ ఫైల్స్ మీవా, మావా అనేది అప్పుడే తెలుస్తుంది.  మీకు చిత్తశుద్ధి లేక ఫైల్స్ పెట్టలేక వెనుక, ముందు చేస్తూ , సందర్భం లేకుండా సభలో కథలు చెప్పడం టైమ్ వేస్ట్ చేయడం తప్ప మరొకటి కాదు.  ఫైల్స్ పెట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్ )

శ్రీ పి. కేశవ్:  అగ్ని పరీక్షకు సిద్ధం కమ్మనండి.  వారికి దమ్ము లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, యిది అగ్ని పరీక్షో, మరొక పరీక్షో మాకు తెలియదు గాని రు. 1300 కోట్ల అంచనా గల ప్రాజెక్టు రు. 1700 కో ట్లకు మారిందని అన్నారు.  రెండు వారాలుగా చర్చలు నడుస్తున్నాయి.  ప్రజా ధనం తిన్నారా, తినలేదా?  వాస్తవమా, అవాస్తవమా?  ఇవి తేల్చడం కోసం ఫైల్స్ పెట్టండి అని అడిగాము.  ప్రతిపక్షం నుండి వచ్చిన ఫైల్స్ యిమ్మెటీరియల్.  ప్రభుత్వం బాధ్యత వహించాలి.  రు. 1300 కోట్ల నుండి రు. 1700 కోట్లు అయింది వాస్తవం అవునా, కాదా అనేది తేల్చవలసింది ప్రభుత్వం .  ప్రతిపక్షానికి సంబంధించి వారికి వుండే అనుభవం వారికి వుంది.  మీ అనుభవం చూపండని అడుగుతున్నాము.  అది

వొదిలిపెట్టి సభా సమయం తింటున్నారు. ఒకటే సర్, మమ్ములను వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాము. డిమాండ్స్ అలాగే వున్నాయి. రు. 400 కోట్ల తేడాకు సంబంధించిన వ్యవహారం యిది. ఫైల్స్ తమ ముందు పెట్టి అన్ని పార్టీల వారిని పిలుస్తే వాట్ ఈజ్ వాట్ అనేది తెలుస్తుంది. రోశయ్యగారేమో ఫైల్స్ పెట్టేది లేదు అంటున్నారు. ఎందుకు యిక? అదే వైఖరితో వారు వుంటే వెళ్లిపోదాము. ఈ చర్చ అంతా అనవసరం .

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు డిస్కషన్ మొదలు పెడదాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గత 15 రోజులుగా ఈ సమస్య మీదనే చర్చ జరుగుతోంది. ప్రధాన ప్రతిపక్షం వారు సీల్డ్ కవర్ మీకు పంపించారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ): ఫైల్స్ పెట్టే సమస్యే లేదని వారు అంటున్నారు. ఇక్కడ కూర్చోవడం అనవసరం .

( ఇంటరప్షన్స్ )

శ్రీ చాడా వెంకటరెడ్డి: ప్రధాన ప్రతిపక్షం నుండి కొన్ని ఫైల్స్‌ను తమకు దేవేందర్ గౌడ్ గారు సీల్డ్ కవర్‌లో పంపించారు.

MR. SPEAKER: Veerabhadram garu, please take your seat. ఒక రూలింగ్ కొరకు అడిగారు, చర్చ గురించి కాదు. చర్చ గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ఈరోజు కంప్లీట్ చేద్దాము. మీరు ఒక్క నిముషం కూర్చోండి. రూలింగ్‌కు ముందు మీ, మీ అభిప్రాయాలు చెప్పారు. గవర్నమెంట్ వారి వెర్షన్ చెప్పింది. The question is about placing the files before the Speaker. అది క్లియర్ అయింది. నా దగ్గరకు వచ్చిన డాక్యుమెంట్స్ పరిస్థితి ఏమిటనే దాని పైన ...

శ్రీ ఎం . ఎ. గఫూర్: ఫైల్స్ విషయం క్లియర్ అయింది అంటున్నారు.

Mr. Speaker: As far as placing the documents before the House is concerned, the Minister would reply to it in his speech. డిస్కషన్ జరుగుతోంది. The issue before the chair is what I should do with the documents. నా దగ్గరకు వచ్చిన డాక్యుమెంట్స్ పొజిషన్ ఏమిటి అనే దానిపై రూలింగ్ అడిగారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం : ఫైల్స్ పెట్టే సమస్యే లేదని గవర్నమెంట్ చెప్పింది కదా.

మిస్టర్ స్పీకర్: మీరు కావాలి అన్నారు. వారి వెర్షన్ వారు చెప్పారు. I am setting the records straight. In the first instance, any authenticated document, which has come in the House, becomes the property of the House.

మ.1.10

Once again I am reiterating it. Drawing the Highest Office of the Speaker into an issue before the House is not advisable. As regards seeking documents, when the House is debating on the issue, it is also not appropriate. So, I leave the option to the Hon'ble Leader of the Opposition whether he can make the documents open or he can take back the documents.

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, గ త గురువారంనాడు, రూల్ 297 క్రింద తమర్ని రూలింగ్ ఇవ్వాలని అడిగాము. మన ప్రభుత్వం ఏమైనా సమాధానం చెప్పనప్పుడు, ఒక సోర్సుని కోట్ చేసిన పక్షంలో, ఒక ప్రభుత్వాధికారి ఇచ్చిన డాక్యుమెంటో, ఇంకోటో, ఇంకోటో అన్నప్పుడు శాసనసభ రూల్స్ ప్రకారం స్పష్టంగా ఉంది.

(అంతరాయం)

కిరణ్‌కుమార్ రెడ్డి గారు, రూలింగ్ అడిగే హక్కు మాకు ఉంది. లేదు పెట్టాల్సిన అవసరం లేదంటే, మేము కూర్చొంటాము. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆరోపణ చేసినప్పుడు, వారినే నిరూపణ చేయమనడం అది సరైనదా, కాదా మీరే ఆలోచన చేయాలి. ఇది ఎట్లా ఉందంటే, 'దొంగ' అని ఒక వ్యక్తి చెప్పినప్పుడు మళ్లీ దొంగనే, దొంగా, కాదా అని వెరిఫై చేసుకోమని చెప్పడం సబబు కాదు. "If in Answer to a question or during Debate Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any other person or authority, he shall ordinarily lay relevant document or part of the documents containing that opinion or advice or a summary thereof." వినండి చెపుతాను. "summery thereof" అంటే ఇదే సంక్షిప్తంగా వారుచెప్పింది విని పోవడానికి మేమిక్కడకు రాలేదు. ఆ డాక్యుమెంట్స్ ఏమి చెపుతున్నాయో సభ ముందు పెట్టి, ఇది సమ్మరి అని చెప్పడం జరిగింది. ఇదే సమ్మరీ, మేము చెప్పింది విని, సినిమా చూసి వెళ్లిపోండి అంటే అది సరి కాదు. నాలుగు వందల కోట్ల విషయంలో ప్రభుత్వంతో జవాబు చెప్పించాల్సిన బాధ్యత తమరిపై ఉంది. తమరు ఈ ఇస్యూలో రూలింగ్‌ని ఉపయోగించి స్పెసిఫిక్‌గా డైరెక్షన్ ఇవ్వండి. రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :- అధ్యక్షా, కేశవ్‌గారు ఇంత అబ్జక్షనబుల్‌గా పదాలను వాడారు. అది మంచిది కాదు. చంద్రబాబునాయుడు గారు ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. కేసు విషయంలో స్టే తెచ్చుకొన్నారు. ఆ ఆరువందల కోట్లు ఆయన తినేశారా, ఆయన దొంగనా, లేక ఆయన ప్రాపర్టీలపై యిన్క్వైరీ జరగవద్దని ఆయన స్టే తెచ్చుకొన్నారు. ఆయన దొంగా ఏమిటి సార్ ఇది. When a Debate is going on మంత్రి గారి సమాధానం రాకముందే, ఈ విధంగా వారు మాట్లాడం మంచిది కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మీకు సీల్డ్ కవర్ పంపించారు. ప్రభుత్వంచే ఫైల్స్ పెట్టించమని అన్ని ప్రతిపక్షాలు కోరాయి. ప్రభుత్వం నుండి సీల్డ్ కవర్‌లో ఫైల్స్ వచ్చిన తరువాతే ఈ ఫైల్స్‌ని ఓపెన్ చేయమని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. దీని విషయంలో రూలింగ్ ఇవ్వాల్సి ఉంది. దీని విషయంలో మా అభిప్రాయం ఏమిటి, ప్రభుత్వంచే ఫైల్స్ పెట్టించమని అందరం కోరాము. దీని విషయంలో ప్రభుత్వం ఏమి చెపుతుంది. ప్రభుత్వం పై ఆరోపణలు వచ్చాయి. అవి నిజం కావని వారు ప్రూవ్ చేసుకోవాలి. ప్రభుత్వం నుండి ఫైల్స్ రాకపోతే, ప్రతిపక్షనాయకులు ఇచ్చిన సీల్డ్ కవర్‌ని మీరు విప్పలేరు, ఎందుకంటే ఆయన కండీషన్ పెట్టారు కాబట్టి. ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చాయి. కాబట్టి వారే ఆ ఆరోపణలు యధార్థం కావని ఫైల్స్ పెట్టి నిరూపించుకోవాలి. ఇప్పటికే 15 రోజులపైన చర్చ జరుగుతోంది. సభా సమయం వృధా అవుతోంది.

ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలన్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఈ అనుమానాలను, సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ నాయని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, ఈజు వారు (తెలుగుదేశం ) వీరు (కాంగ్రేస్) ఒకరు మాట్లాడితే ఒకరు రిప్లై ఇచ్చుకొంటున్నారు. మిగిలిన పార్టీల వారిని కాన్ఫిడెన్స్‌లో మీరెందుకు తీసుకోవడం లేదు. ఇది చాలా దురదృష్టకరం. నాలుగు వందల కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని హౌజ్‌లో ఆరోపణలు వచ్చాయి. ప్రతిపక్షాలుచేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం నిజాయితీతో తిప్పకొట్టాలి. అందుకని మీ దగ్గర ఫైల్స్ పెట్టి చూస్తే నిజానిజాలు తేలిపోతాయని తెలియజేస్తున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి :- అధ్యక్షా, రాయల సీమలో ఒక సామెత ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- నిన్న రవీంద్రారెడ్డి గారు ఉపన్యాసం ప్రారంభించారు. ఆయన నేడు పది నిమిషాల్లో పూర్తి చేశారు. తరువాత ప్రభుత్వం నుండి రిప్లై వస్తుంది. ప్రభుత్వం యొక్క రిప్లై వాచ్ చేయండి.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి :- అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు చెప్పింది విన్నాము. మా అభిప్రాయాలను మేము కూడా చెప్పాలి కదా. చంద్రబాబునాయుడు గారు రెండు గంటలసేపు, దేవేందర్ గౌడ్ గారు గంట సేపు మాట్లాడారు. మేము 185 మంది శాసనసభ్యులం ఉన్నాము. మా సంఖ్యను బట్టి మాకూ మాట్లాడడానికి అవకాశం ఇవ్వక పోతే ఎట్లా.

మిస్టర్ స్పీకర్ :- ప్రభుత్వం నుండి వచ్చే రిప్లై విన్నాక మీరు అడిగితే బాగుంటుంది. అప్పుడు మీ ఆప్షన్ చెప్పండి.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి :- వీరు వాస్తవాలను జీర్ణించుకొనే పరిస్థితుల్లో లేరు.

MR.SPEAKER : Minister reply will be final. The concerned Minister's reply would be final on the subject.

మ. 1.20

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అవును మీరు ఫైల్సు పెట్టాలని అన్నారు. ప్రభుత్వం పెట్టేది లేదని అందని వారు అన్నారు. ఇక చర్చ ఎందుకు అని మీరంటున్నారు. ఆ తర్వాత ఇక్కడ చర్చ వచ్చింది. అనేక అంశాలు చర్చకు వచ్చాయి. మీ మీ అభిప్రాయాలు ఇక్కడ చెప్పారు. కాబట్టి, ఇక చివరికి ప్రభుత్వం తన రిప్లై ఏమిటో చెబుతుంది. దానిని మీరు వినాలి. విన్న తర్వాత మీకు అభ్యంతరాలు ఉంటే చెప్పండి. మీరు మాట్లాడిన తర్వాతే మిగతా వారు మాట్లాడటం జరగాలి అంటే కుదరదు. . ఈ రోజు డి.ఎల్. రవీంద్రా రెడ్డి పూర్తి చేస్తారు. ఆ తర్వాత రిప్లై వస్తుంది. That is the only way out. Let him complete. Thereafter let the Minister reply. Yes, Minister for Major Irrigation.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, చర్చ ఇన్ని రోజులుగా జరుగుతూనే ఉన్నది. నేను రిప్లై ఇచ్చేందుకు 10 రోజుల నుంచి తయారుగా ఉన్నాను. ప్రభుత్వ పరంగా ఇచ్చే సమాధానం వినకుండా, ఇంకా మా నుండి సమాధానం రాకుండానే వారు ఆరోపణలు చేస్తున్నారు. నేను మీకు నా సమాధానానికి సంబంధించిన వన్నీ కూడా, డాక్యుమెంట్సు మీద కూడా ఈరోజు సమాచారం ఇచ్చాను. ఇప్పుడు ఇదంతా కూడా కాంప్లికేటెడ్‌గా ఉంది. వారనే మాటలలో ఏ మాత్రం వాస్తవం లేదు. అవాస్తవాలు చెబుతున్నారు. మరి ఉన్న వాస్తవాలను చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

(అంతారాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, 46 మంది సభ్యులున్న పార్టీ వారే మూడున్నర గంటల పాటు మాట్లాడారు. మేము 190 మంది సభ్యులం ఉన్నాము. మా పార్టీ వర్షన్ కూడా ఖచ్చితంగా మేము ఇక్కడ చెప్పాలి. కంక్లూడ్ అయిన తర్వాత మంత్రి గారు రిప్లై ఇస్తారు. కాంగ్రెసు పార్టీ తరఫున మాట్లాడవలసిన అవసరం మాకు ఖచ్చితంగా ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇప్పుడు రోశయ్య గారు అక్కడ , అందులోఏమీ లేదు, ఫైల్స్ పెట్టేది లేదని అన్న తర్వాత, ఫైల్స్ సభ ముందుకు రాకపోవడం చేతనే ఈ చర్చంతా. ఇక్కడ రెండు వారాలుగా ఈ చర్చ నడుస్తున్నది. ఫైల్స్ పెట్టేది లేదని వారు చెప్పిన తర్వాత ఇక చర్చ ఎందుకు? ఆ మాట మీదే వారు మాట్లాడుతున్నారు. మీరన్న ఆ మాటను విత్‌డ్రా చేసుకుంటున్నామని చెప్పమనండి . తర్వాత మేము వారి మాటలను వింటాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి నేను ఏమి చెప్పానో రికార్డుల్లో ఉంది. మరొకసారి వెరిఫై చేసుకోండి. ఇది వరలో అనేక సార్లు నేను ఈ విషయం చెప్పాను. చర్చ జరుగుతోంది. ముఖ్య మంత్రి గారు కూడా జవాబు చెబుతారు అనే మాట నేను చెప్పాను. నరసింహయ్య గారు రెలెవెంట్ పాయింట్ రెయిజ్ చేశారు.

(అంతరాయం )

మీ గ్రూప్ నాయకులు, నోముల నర్సింహయ్య గారు ఒక్క మాట అన్నారు. '' రోశయ్యగారు ఈ మాటన్నారు, ఆ మాటను విత్‌డ్రా చేసుకోమనండి '' అని అన్నారు. దానికి నేను లేచి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీరు లేచి అడ్డగిస్తూ ఉండటం, ఇదేమన్నా ధర్మమా? మీరు చెప్పింది ఇదివరలో అనేక పర్యాయాలు చెప్పామని నేను చెప్పాను. రెండవ విషయం ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాల్సి ఉందని కూడా చెప్పాను. మొట్టమొదటి రోజున వారు అడిగినప్పుడు ఫైల్ పెట్టి ఉంటే నర్సింహయ్య గారు ఈ చర్చ అక్కర ఉండేది కాదని అన్నారు. అది కరెక్టే. గవర్నమెంట్ స్టాండ్ , ఫైల్ పెట్టవలసిన అవసరర లేదని. దీనిలో లోపాలు జరగలేదని . పదే పదే మేము ఆ విషయాన్నే చెబుతున్నాము. సంబంధిత మంత్రి ఇంత చర్చ జరిగిన తర్వాత , మొట్టమొదటి రోజునే ఫైల్స్ పెట్టడానికి అంగీకరించి ఉంటే చర్చే అవసరం ఉండేది కాదని వారు అంటున్నారు. మరి ఇప్పుడు, ఇక్కడ ఎందుకు చర్చ చేశాము. మేము పెట్టము అన్న తర్వాతే చర్చ చేశారు కదా?

(అంతరాయం )

ఓకె. అధ్యక్షా, వారు ఫైలు పెట్టాలని కదా డిమాండు చేస్తున్నారు. వారెవరో సెలవిస్తున్నది చర్చ జరిగిన తర్వాత ఎవరో ఫైలు పెడతామన్నారు అని. సరే. ఓపిక పట్టండి. ఆయనను మాట్లాడనీయండి. మీకు ఎవరైతే ఫైల్ పెడతామని అష్యూరెన్సు ఇచ్చారో, తప్పని సరిగా ఆ హామీ ప్రకారం ఫైల్స్, అష్యూరెన్సు ఇచ్చిన వారు పెడతారు. అందుకని ముందు రవీంద్రా రెడ్డిని మాట్లాడనీయండి. వారు మాట్లాడిన దానిని వినకుండా ఎలా? రవీంద్రా రెడ్డి మాట్లాడుతున్నారు. మాట్లాడనీయండి. వారి మాటలను వినండి. ప్రతి పక్ష నాయకులు నేను మాట్లాడవలసిన అవసరం ఉంది అని అన్నారు. వారికి ప్రిఫరెన్సు ఇవ్వాలి కాబట్టి , వారి పట్ల ఉన్నటువంటి గౌరవ భావంతో వారికి ఇక్కడ అవకాశం ఇవ్వడం .......(అంతరాయం)

జనార్ధన రెడ్డికి చంద్రబాబు నాయుడి పట్ల గౌరవం వద్దు అంటున్నారు. వారికి గౌరవం ఇవ్వనక్కరలేదు అంటున్నారు. నేనన్న మాటలను విత్‌డ్రా చేసుకోవాలి అంటున్నారు. మొన్న కూడా వారికి అవకాశం ఇచ్చాము. ఇప్పుడు పాలకపక్షం తరఫున , కాంగ్రెసు పార్టీ సభ్యుడిగా ఆయన మాట్లాడవలసిన అవసరం ఉంది. మొన్న మాట్లాడటానికి అవకాశం లేదు కాబట్టి ఇప్పుడు తమ అనుమతితో వారు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. దాని తర్వాత మంత్రి గారు జవాబు చెబుతారు. మంత్రి గారి సమాధానం తర్వాత , వారి సమాధానం మీకు సంతృప్తి కలిగిస్తే సంతోషం . లేకపోతే ముఖ్యమంత్రి గారు కూడా ఇంటర్విన్ అవడానికి తయారుగా ఉన్నారు. మీరు ఇదివరలో చేసిన డిమాండు మరల మరల చేయండి. మీ రైట్‌ను కర్టెయిల్ చేయడం గాని, మీకు రైట్ లేదని చెప్పడం గానీ నేను ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఒక్క మాట కూడా అన లేదు. ఇదివరలో గవర్నమెంట్ స్టాండ్‌ను ఇలా చెప్పామనే మాట నేను చెప్పాను. అదీ, ఆన్‌ది ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్ అని చెప్పాను. నేను ఆక్షేపణీయమైన మాటలను మాట్లాడలేదు, మాట్లాడబోను. అలాగే దయచేసి మీరు అపార్థం చేసుకోవద్దు. Stand of the Government హౌస్‌ను ఇండికేట్ చేసింది తప్ప , దయచేసి డి.ఎల్. రవీంద్రా రెడ్డి ప్రసంగాన్ని అనుమతించి, వారి ప్రసంగం అయిన తర్వాత మంత్రి గారు మాట్లాడతారు, ముఖ్య మంత్రి గారు జవాబు చెబుతారు. దానిని విందాము. వారి జవాబులో సందేహాలు ఉంటే అడగ వలసిందిగా స్పీకర్ గారు పదేపదే చెప్పారు. The course is open to you. సమాధానం విన్న తర్వాత మిమ్మల్నందరినీ నిర్దేశించడం చేయడం లేదు. మీరు అనుసరించ వలసిన విధానం కాని, డిమాండు గానీ, మరొకటి గాని
మీరు చెప్పండి.

## లఘు చర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్ గురించి (కొనసాగింపు)

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, చాలా అన్యాయం . నేను చాలా ఓపికగా వాళ్ల సోదంతా విన్నాను. ఈ రోజు నేను మాట్లాడేందుకు అవకాశం వచ్చింది. మాట్లాడుతున్నాను. కానీ వారికి వినే ఓపిక లేదు నన్ను మాట్లాడనీయడం లేదు. అభ్యంతర పెడుతున్నారు.

( అంతరాయం )

శ్రీ పై. రామకృష్ణుడు : అధ్యక్షా, రవీంద్రా రెడ్డి గారు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. వారు మాట్లాడిన ఇతర్వాత జనార్దన రెడ్డి గారికి టైం ఇవ్వాలని అడిగాము. తర్వాత ముఖ్యమంత్రి గారు చెబుతారు. కన్సర్న్ మంత్రి గారు సమాధానం చెబుతారు. మేము ఏమీ అనడం లేదు. రోశయ్య గారు మాట్లాడినప్పుడు,

collective responsibility to this House under Article 164(2) అన్నాము. ఇందాక రోశయ్య గారు మాట్లాడుతూ ఏమన్నారంటే, మేము ఫైల్స్ పెట్టే ప్రసక్తే లేరు. రోశయ్య గారు ఆ మాటన్నారు. అసలు అదీ అభియోగం . అందుచేత మేము అనేది చర్చ జరగడానికి అడ్డురాము. మేమెవరం చర్చకు అడ్డు కాదు. రోశయ్య గారు ప్రభుత్వం తరవపున మేము ఫైల్సు పెట్టమని చెప్పారు. తర్వాత ప్రభుత్వం తరఫున సమాధానం ఉంటుందని అన్నారు. ఇక ఈ చర్చ ఎందుకని మేమంటున్నాము. మా ఆందోళన అదే. వారిని వారన్న ఆ మాటను విత్‌డ్రా చేసుకోమని అడుగుతున్నాను. వారు ఆ మాటలను విత్ డ్రా చేసుకుంటే మేము చర్చ పెట్టమని అడుగుతున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణుడు ఈ రోజు కొత్తగా చెప్పిన మాట ఇది, అభ్యంతరకరమైన మాట అని , దానిని విత్ డ్రా చేసుకోమని అంటున్నారు. ఇదివరలోనే చెప్పిన మాటలన్నీ రికార్డులో ఉన్నాయి. నాకు అభ్యంతరం లెదు. ఇవాళ అదనంగా పాత మాట రీటిరేట్ చేయడం , మీకు వినడానికి సొంపుగా లేకపోతే, ఇంపుగా లేకపోతే, అయిష్టంగా ఉందన్న ఆలోచన ఉంటే ఆ మాటను విత్ డ్రా చేసుకుంటున్నాను. కానీ ఇది వరలో గవర్నమెంట్ స్టాండును ఇండికేట్ చేస్తూ చెప్పిన మాటలు అలాగే రికార్డుల్లో ఉన్నాయి. ఉంటాయి.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, చంద్ర బాబు నాయుడు గారు రెండు గంటలు మాట్లాడారు. రెండు రోజులు మాట్లాడారు. అప్పుడు ఎందుకు ఎవరూ గడబిడ చేయలేదు. వాళ్లు ఎందుకో భయపడుతున్నారు. నేను మాట్లాడుతుంటే ప్రతి పక్షం వారు ఎందుకు భయపడుతున్నారో నాకు తెలియడం లేదు. నేను మాట్లాడుతుంటే ప్రతి పక్షం వారంతా భయపడుతున్నారెందుకో నాకు అర్థం కావడం లేదు. రాయలసీమలో ఒక సామెత ఉంది. '' అక్కడ ఒక బిచ్చగాడు బిచ్చం వేయమని అడుక్కోవడానికి వెళ్లాడట. అలా అడుక్కోబోతే ఒక మహా తల్లి బిచ్చం పెట్టకుండా కుక్కను వదిలిందిట '' అటువంటి సామెత తెలుగు దేశం పార్టీలో నేడు ఉంది. గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల రంగానికి జవసత్వాలు ఇచ్చి నీరు నింపడం ఈ రోజు జరిగింది. ఈ రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక పరిస్థితి మరీ దుర్భరంగా ఉంది. అలాంటి పరిస్థితి నుండి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిపరచేందుకు గాను ఒక మంచి నిర్ణయానికి ఈ ప్రభుత్వం వచ్చింది. దానికి ఉపకరణంగా జలయజ్ఞాన్ని ముఖ్యమంత్రి గారు ఎంతో శ్రమతో తీసుకున్నారు. దానిని మొదలు పెట్టగానే చంద్ర బాబు నాయుడు గారు దానికి నిధులు ఎక్కడ ఉన్నాయి? నీళ్లు ఎక్కడ ఉన్నాయని అడిగారు. ఇప్పుడు వారడిగిన స్టేజ్ దాటిపోయింది. మా ముఖ్యమంత్రి గారు ఎంతో ధైర్యం చేసి, మనోస్థైర్యంతో రూ. 31 వేల కోట్ల రూపాయలను దీనికొరకు కేటాయించారు. ఈ భారత దేశ చరిత్రలో , అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా, రూ. 31 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులకు టెండర్లును పిలవడం జరిగింది.

మ.1.30

అందులో పనులు అన్నిటికి కూడా బాగా కార్యక్రమం సాగుతున్నది, పనులు జరుగుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి ప్రజలు చూస్తున్నారు. ఈ పనలవల్ల ఎంత మేలు జరిగింది. ఎన్ని ప్రాజెక్టులలో నీళ్లు వచ్చాయి, ఎంత మేరకు మనం ప్రజలకు నీరు ఇవ్వగలమని చెప్పి, విషయం తెలుసు. ప్రతిపక్ష పార్టీ పాపం నిజంగా నాకు చాలా బాధకల్గుతుంది. ప్రధాన ప్రతిపక్షం 12వ శాసన సభలో ఇంతవరకు గణనీయమైన ప్రతిపక్షం పాత్ర పోషించలేదు. ఇవాళ 12 శాసన సభలో 6వ సమావేశంలో 23వ రోజు, ఇవాల్టివరకు మీరు ఏమి

రాలేదు. మీరు పేపర్లో చూశారు hailstormలో 100 కోట్లరూపాయలు నష్టం జరిగింది. మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాలేకపోయినా, పత్రికా వార్తలకు ముఖ్యమంత్రిగారు స్పందించి hailstormవల్ల నష్టం జరిగింది. ఆ నష్టపోయిన బాధితులకు ఏ విధంగా పరిహారం అందించాలని చెప్పి ఆలోచనచేస్తూ వుంటే మీరు ప్రతిపక్షపార్టీగా టోటల్‌గా ఫెయిల్ అయిపోయినారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇంత జరిగిన తరువాత కూడా మేము స్పెసిఫిక్‌గా ఎల్లంపల్లి గురించి ఎవరు మాట్లాడినా కూడా తమరు పర్మిషన్ ఇస్తున్నారు. మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. 15 రోజుల పైబడి ఇది డిస్కషన్ జరుగుతున్నప్పుడు వేరే విషయాలు మాట్లాడేటప్పుడు తమరు పర్మిషన్ ఇవ్వడానికి సందర్భం కూడా కాదు. ఎల్లంపల్లి మీద గంట కాదు రెండు గంటలు మాట్లాడమనండి మాకు అభ్యంతరం లేదు. ఏ విధంగా జస్టిఫై చేస్తారో చూద్దాము. అంతేకాని డివియేట్ అయి రాయలసీమ గురించి శాస్త్రాలు చెప్పారు, రాయలసీమని ఆ విధంగా చేసిన అటువంటి మీరందరూ కూడా, అందుచేత రాయలసీమ శాస్త్రాలు మాకు అక్కరలేదు కూడా ఇక్కడ ఎల్లంపల్లి గురించి మాట్లాడమనండి.

MR. SPEAKER : Let us go on to the subject.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, నేను డివియేట్ కావడం లేదు. నేను ఉదాహరణకు చెప్పాను అండీ, 2వ తేదీ భారీ నీటిపారుదల శాఖా మాత్యులు, మారుతీగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందులో కూడా మొదటి ప్రశ్నకు లేదండి, బి ప్రశ్నకు సింగిల్ పైపుతో 6. టిఎంసి నీటిని తోడివేయడం ద్వారా 1.36 లక్షల ఎకరాలకు సాగు నీటిని మాత్రమే అందించడం కోసం ప్రారంభంలో 935 కోట్ల రూపాయలతో లైన్ అంచనాలు తయారు చేయడం అయినది అని చెప్పి వివరంగా ప్రజాప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు తరువాత 1757 కోట్ల రూపాయలు పెరిగిన విషయం అన్నీ వివరంగా చెప్పారు. ఇందులో ఏమి హంకీ, ఫ్యాంకీ లేదు. ఆన్సర్ క్లియర్‌గా వున్నది. ఈ ఆన్సర్‌ను వాళ్లు జీర్ణించుకోలేక రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో జలయజ్ఞానికి సహకరించేది పోయి, దీనిని ఒక రాద్ధాంతంగా చేసి కొన్ని చిత్తుకాగితాలు తీసుకొచ్చి అథంటిక్‌లేని చెత్తకాగితాల్లోవి సభలో చెప్పి సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. వాళ్లే చెబుతున్నారు, మీరు ఒకసారి దయచేసి వారు మాట్లాడిన తీరుని పరిశీలించండి, బయట ప్రజలు పరిశీలిస్తున్నారు, అందులో క్లియర్‌గా మంత్రిగారి క్వొశ్చన్‌కు ఆన్సర్ వున్నది. డిబేట్‌లో మిమ్ములను తప్పుదోవ పట్టించారు. చంద్రబాబునాయుడుగారు, దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు, తప్పుదోవ పట్టించారు వాళ్లు కోట్ చేశారు. రిప్లైయి చాలా చక్కగా ఇచ్చారు. దేవేందర్‌గౌడ్‌గారు కోట్ చేసిన ప్రతి పాయింట్‌కు సమాధానం ఇస్తూ
Meanwhile, an estimate for 1.36 lakh acres for an amount of Rs.1366 crores was submitted signed by the Executive Engineer to the Chief Engineer as required. The Superintending Engineer has not singed the estimate. The Chief Engineer has not acted on this estimate as it is not relevant in view of the increased ayacut of 2 lakh acres.
క్లియర్ కట్‌గా వుంది. ఎందుకు వాళ్లు ఎజిటేట్ చేస్తున్నారు. ఏ విధంగా ఈ ప్రాజెక్టులకు గండీ కొట్టాలా మరీ ముఖ్యంగా బ్యాక్‌వర్డు తెలంగాణా ప్రాంతంలో వాళ్ల ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు చేపట్టలేదు, తీసుకోలేదు. దేవాదుల కూడా సగం పూర్తి కాలేదు, మేమే పూర్తి చేశాము, మళ్లీ దేవాదుల ఫేజ్ 2 తీసుకుంటున్నారు, ఎందుకు వీళ్లకు ఆ బాధ కల్గుతుందో నాకు అర్థం కావడం లేదు. టెండర్లు 1.36 లక్షల ఎకరాల ఆయకట్టుకు 1.1.2005 నాడు టెండర్లు పిల్చారు. అది టెండర్ నెం .4, తరువాత 2 లక్షల ఎకరాలకు పెంచుతూ ఎమెండ్‌మెంటు ఇచ్చారు. మొదట లైన్ ఎస్టిమేటు వాళ్లు ఊహించుకుంటున్నారు. లైన్ ఎస్టిమేట్ అది కాదు

ఈ 1366 కోట్ల రూపాయలు వాళ్లకి అర్థం కాదు. లేని పత్రాలను సృష్టించి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలి, దాని ద్వారా రాజకీయ లబ్ధిపొందాలనే ఆలోచన తప్పితే రాష్ట్రంలో ప్రాజెక్టులు రావాలనే ఆలోచన వారికి లేదు. ఈ కథకి అంతా సూత్రధారి బిగ్‌బాస్, యస్‌బాస్ ఆయనకు మంచి అధికారం ఇచ్చి సత్కరించారు చంద్రబాబునాయుడుగారు మంచిదే. ఒక చిన్న ఇతివృత్తం ఏమంటే అసలు 31.7.2005 నాడు 48 గం టల కథ అని చెప్పి ఎల్లంపల్లి ఫేజ్ 2, ఫేజ్ 1 పబ్లిష్ ఇన్ డైలీ ఈనాడు, ఆ లెటర్ మీద ఆ బిగ్‌బాస్ ఒక ఇతి వృత్తాన్ని అల్లితే , ఇతి వృత్తాన్ని వీళ్లు తీసుకొచ్చి సభలో చదువుతున్నారు. అంతకు తప్పితే దీనిలో ఎటువంటి అవకతవకలుకానీ అవాంచనీయ సంఘటనలు కానీ జరగలేదు ఈ సభ ద్వారా మనవిచేస్తున్నాను. వీరు చేసే వాదనలో కూడా ఒక లెటరు వున్నది. ఆ లెటరు వాస్తవం అవునా కాదా అనేది ధృవీకరించుకోవలసిన అవసరం వున్నది. ఆ లెటర్లో ఏమి ఉన్నాయి అన్నది, ఈసభ ద్వారా ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలి. ప్రతిపక్షం వాళ్లు ఏమి చేశారు 2, 3 వ్యాక్యాలు చదివారు. For irrigating an ayacut of 1.36 lakh acres subsequently, so many representations of the local MLAs. ఇది నాకు సి.ఇ. ఫోన్ చేశాడు, సి.ఇ. ఫోన్ చేసిన మేరకు ఐబిఎం 1344 కోట్ల రూపాయలకు పెంచానని చెప్పి ఎస్.ఇ. చెప్పాడని చెప్పి అంటున్నారు. ప్రతిపక్షం వారికి మనవి దయచేసి ఆ లెటరు పూర్తిగా చదవండి ఇంగ్లీష్ మీకు అర్థంకాలేదా ఇంగ్లీష్ వచ్చినా నాకు తెలియదు కాని 2వ పేరాలో The IBM value adopted in the Internet based on the estimates submitted by this office for Rs. 1344 crores to the Chief Engineer, GLIS . But the instructions have been received. నేను ఎస్.ఇ. మెంట ల్, పిచ్చోడు అన్నట్లుగా ప్రతిపక్షం వాళ్లు రకరకాలుగా చెబుతున్నారు. మీరు ఈ లెటరు చదివితే ఇతను ఏమి చెబుతున్నాడో అంటే The corrected IBM value will be communicated. Accordingly, the IBM value so adopted has been cancelled. This IBM value has been decided by the S.E. himself. Without sending the estimate to the Government, he himself came to a conclusion that this Rs. 1344 crores is the estimate. The IBM value of Rs. 725.05 crores suggested was adopted in the internet and the tenders have been processed accordingly and submitted to the High Power Committee. Further due to frequent changes of ayacut, the present provision made in the estimate is also found to be not sufficient. దయచేసి ఈ వ్యాక్యం చదవాలి. Further due to frequent changes of ayacut, the present provision made in the estimate is also found to be not sufficient as the lining to the canal is completely deleted and the provision made for the improvements of Medaram Tank is not sufficient. . మీరు ఏదో దీనిని మరుగునపెట్టి మీరు ఏదో మొదటి పేరాలో ఉన్న 2,3 వ్యాక్యాలు చదివి ప్రజలను తప్పు దోవ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అది చాలా తప్పు. మంత్రిగారు ఇచ్చిన థర్డ్ క్వొశ్చన్‌లో ఇచ్చిన సమాధానాన్ని మీరు 1344 కోట్ల రూపాయలని మంత్రిగారు చెప్పారు అని అన్నారు. మంత్రిగారు ఎక్కడ చెప్పలేదు, మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పింది పేజి రెండులో స్పెసిఫిక్‌గా చాలా చక్కగా వుంది, దయచేసి అది కూడా పరిశీలించండని నేను కోరుతున్నాను.

మ.1.40

క్రోనలాజికల్ ఈవెంట్స్‌గురించి చాలామంది చెప్పారు. కాబట్టి సమయం వృధా చేయకుండా ముగిస్తాను. ప్రతిపక్షంవారు వారికి కన్వీనియెంట్‌గా వారికి అవసరమైన ఆ అక్షరమో, ఆ లైనో, ఆ పేరానో క్వోట్ చేస్తున్నారుగాని మిగతావి అన్నీ కోట్‌చేయటంలేదు. వారు ముఖ్యంగా ఈ ఎస్టిమేట్ రూ.1757 కోట్లకు అప్రూవ్ కాలేదని అన్నారు. కాని ముఖ్యమంత్రిగారి సంతకంతో ఈ ఫైల్ ఈ సభలో పెట్టిన తరువాత వారికి అర్థం అయినది, ఈ ఫైల్ సక్రమంగా ఉందని వారికి అర్థం అయినది. ఏ ఆలోచనా లేకుండా వారు మాట్లాడుతున్నారు. 12-03-2005 నాడు ఎస్.ఇ.గారు సి.ఇ.గారికి లెటర్ వ్రాశారు. ఈ అంచనాలు తక్కువలో ఉన్నాయి, లైన్ ఎస్టిమేట్ అయిపోయింది, ఫైనల్ ఎస్టిమేట్ రూ.1757 కోట్లని వ్రాశారు. మంత్రిగారు

సమాధానంలో చెప్పారు. Dated, 12-3-05, ఇందులో I am herewith enclosing the cost estimate of Phase-I, Stage-II Scheme for providing Lift Irrigation to irrigate 2 lakh acres of ayacut in upland areas of Karimnagar duly considering the needs of drinking water for enroute villages for an amount of Rs.1757 crores అని ఎస్.ఇ.గారు వ్రాశారు. వీరు సి.ఇ.గారు ఎస్.ఇ.గారిని కొట్టి సంతకర పెట్టించారని అంటున్నారు. సభ్య సమాజం ఒప్పుకుంటుందా? మీరు చెప్పేదాంట్లో ఏదైనా పస ఉందా? ప్రతిపక్ష పార్టీలవారు అట్లా మాట్లాడారు. Based on the procedure, he has followed the procedure and he wrote a letter through C.E. to the Government. దురదృష్టకరమేమంటే వారు చేయలేని పనిని మేము చేశామని వారికి చాలా బాధగా ఉన్నది. వారు మార్చి రెండున డిస్కషన్ మొదలుపెట్టారు. ఈరోజుకీ డిస్కషన్ జరుగుతోంది, చాలా అన్యాయమని అంటున్నారు. మార్చి రెండున డిస్కషన్ మొదలుపెడితే అందులో వారే మూడున్నర గంటలు మాట్లాడారు.

(అంతరాయం)

మీరు 10 సంవత్సరాలపాటు దోపిడిచేసి వెళ్లారు. ప్రజలవద్ద, ప్రభుత్వంవద్ద ఏముంది? మొత్తం 10 సంవత్సరాలు దోపిడి చేశారు. 12వ శాసనసభ మొదలైనప్పటినుండి వారు మాట్లాడింది ఒక్కటే. జలయజ్ఞం జరగనీయకూడదు, ప్రాజెక్ట్‌లు కట్టనీయకూడదు, నీరు రాకూడదు, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని తప్పితే వేరేది కాదు. ఈ చిన్న ఇష్యూను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేస్తున్నారు.

మా మిత్రపక్షాలు ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు ఎలక్షన్స్‌లో మాతో కలసి పోటీచేశాయి. నాకు వారంటే ప్రత్యేకమైన గౌరవం. మా ముఖ్యమంత్రిగారికి మరికాస్త ఎక్కువ గౌరవం. మా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురులేనప్పుడు ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలే చొరవ తీసుకుని రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారిపోతుంది, నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలని ఫైట్ చేశారు. అటువంటి చరిత్ర ఉన్నవారు కమ్యూనిస్ట్ పార్టీలు. మా జిల్లాలోగాని, రాయలసీమ జిల్లాలోగాని కమ్యూనిస్ట్‌లంటే చాలా పెద్ద గౌరవం. వారు అధికారంలోకి రారు, అధికారం కావాలని కోరుకోరు. కాని నేనైతే తెలుగుదేశం ట్రాప్‌లో పడుతున్నారని చెప్పనుగాని they were mislead by Telugu Desam Party.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, డి.ఎల్. రవీంద్రారెడ్డిగారికి ఒక మంచి దోస్తు ఉండేవారు. ఆయనే పాపం బిగ్‌బాస్, లిటిల్ బాస్ అని చెప్పారు. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారికి చెప్పేదేమంటే కమ్యూనిస్ట్ పార్టీకి సంబంధించి మీరు కామెంట్ చేయటం అంటే ఆకాశం మీద ఉమ్మి వేస్తే ఏమౌతుంది? దయచేసి అటుపోకండి. మీరు మాట్లాడేది మాట్లాడండి. మీకు పాలించిన చరిత్ర ఉంది. మీరు పాలించి ఖరాబుచేసిన చరిత్ర ఉంది, కొంత చేసిన చరిత్ర ఉంది. కమ్యూనిస్ట్‌లకు సంబంధించినంతవరకు నాగార్జునసాగర్ ఎవరి పోరాటం? నాగార్జునసాగర్ ఎవరి పోరాటంతో వచ్చింది? ఎవరివల్ల వచ్చిందో తెలియకుండా చరిత్రగురించి మాట్లాడితే ఎట్లా?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: అధ్యక్షా, నేనేమి కమ్యూనిస్ట్ పార్టీలను విమర్శించలేదు. ఆకాశంపై ఉమ్మివేయాలని ప్రయత్నించను. నామీదే పడుతుందని తెలుసు. మా మిత్రపక్షాలు ఎమ్.ఐ.ఎమ్., సి.పి.ఐ., సి.పి.ఐ. (ఎమ్), టి.ఆర్.ఎస్.లు కలిసి పోటీ చేశాము. దురదృష్టకరం అని ఎందుకు అంటున్నానంటే రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్ట్‌ల కోసం పోరాటం చేసిన వారు, అటువంటి వ్యక్తులు వారే మిస్‌లీడ్ చేయబడుతున్నారు. ఒక చిన్న అచ్చుతప్పును పట్టుకుని ఇంత రాద్ధాంతం చేస్తున్నారనే బాధ తప్ప వేరే

బాధలేదు. వీరభద్రంగారు మాట్లాడుతూ మహాత్మాగాంధీగారు చెప్పిన మాటలను క్వోట్ చేశారు, "అనతలి పక్షం ఏమి చెబుతుందో వినటానికి మనం సిద్ధంగా లేకపోతే ప్రజాస్వామ్యం పరిఢవించదు. అసహనం అలవాటుగా మారితే వాస్తవాన్ని కానక చిక్కుల్లో పడక తప్పదు. వీరభద్రంగారు పెద్దలు, పార్లమెంట్ సభ్యులుగా కూడా పనిచేశారు. వారికి నా రిక్వెస్ట్ ఒక్కటే. జవహర్‌లాల్ నెహ్రూగారు శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ఫౌండేషన్ వేసినప్పుడు ఒక మాట చెప్పారు. Projects are modern temples అని వారు చెప్పారు. అప్పుడే జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంగురించి విస్తృతంగా చర్చ జరుగుతున్న ఆ రోజుల్లో పుచ్చలపల్లి సుందరయ్యగారు కూడా ప్రస్తావించారు. Where there is development, there is bound to be some wastage అని జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పారు. రూ.31,000 కోట్ల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూట్ చేసేప్పుడు ఈ టెండర్స్ పిలవటం అనేది జరుగుతుంది. నిజంగా ఈ కార్యక్రమం జరుగుతుందా అనే ఆలోచన వారికి ఉంది. ఆ కార్యక్రమం అయిపోయింది, గ్రౌండ్ అయిపోయాయి. పనులు దాదాపు పూర్తయ్యాయి. అటువంటి పరిస్థితుల్లో ఇటువంటి ఆరోపణలుచేసి అధికారులు ఆత్మస్థైర్యం దెబ్బతీయటానికి ప్రయత్నించటం తప్ప మరొకటి కాదు. వీరభద్రంగారు మహాత్మాగాంధీగారిని క్వోట్‌చేశారు కాబట్టే నేను జవహర్‌లాల్ నెహ్రూగారిని క్వోట్‌చేయవలసి వచ్చింది. డెవలప్‌మెంట్ ఎక్కడ ఉంటే అక్కడ వేస్టేజ్ కొంత ఉంటుందని జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పారు. దయచేసి అది దృష్టిలో పెట్టుకోండి. ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదు. చిన్న పొరపాటు మాత్రమే అయినది, అచ్చుతప్పు జరిగింది. అచ్చుతప్పుకు బాధ్యులైన ఎస్.ఇ.గారు రెక్టిఫై చేసుకున్నారు తప్ప మరొకటి కాదు. ఏదో పెద్ద రాద్ధాంతంచేసి ప్రాజెక్ట్‌లను అడ్డుకోవటానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఎల్లంపల్లి అవినీతి కథ అని మొదలుపెట్టారు. ముందే చెప్పాను. వృత్తాంతం అంతా వారు మాట్లాడారు. ఇట్లా చర్చించాలనే ప్రయత్నం చేశారు. దీనిని రాద్ధాంతం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని ముందే చెప్పాను. ఇందులో కొన్ని ప్రశ్నలకు సమాధానం లేదని చాలామంది అనుకోవచ్చు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదనేది ఒక ప్రశ్న. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు, ఎన్.టి. రామారావుగారు తెలుగుగంగ పథకం ప్రారంభించినప్పుడు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదనే ఉదాహరణ ఇచ్చాను. మామూలుగా గవర్నమెంట్‌లో ప్రొసీజర్ ఏమంటే లైన్ ఎస్టిమేట్‌కు నార్మల్‌గా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తారు.

మ.1.50

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు Without giving any administrative sanction to KC Canal modernization విషయంలో కాని, లేకపోతే తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో కాని, ఎస్ ఆర్ బి సి కాని, ఎ ఎం ఆర్ ప్రాజెక్టు కానిపనులు జరిగాయి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ గురించి అది ఒక ప్రశ్న వాళ్లు వేశారు. ఇంకొకటి అధ్యక్షా, ఎస్ ఇ లెటర్ ఆధారం చేసుకొని ఏదో ట్విస్ట్ చేయాలని చేశారు కాని ఆ ప్రయత్నం ఫలించనప్పుడు నెక్స్ట్ డే ఒక బుక్ తీసుకొచ్చారు. ఆ బుక్‌లో ఏవో రహస్యాలున్నాయని, ఆ బుక్ బయటపడితే ప్రభుత్వం పడిపోతుందన్న ఆలోచన చేశారు. వారి ఆలోచన తప్పు. అధ్యక్షా, మనం స్పీచ్ తయారుచేసుకునేటప్పుడు చిత్తు కాగితాల్లో రాసుకొని ఫైనల్‌గా కన్సాలిడేట్ చేసుకొని చిత్తు కాగితాల్నిపడేస్తాము. అలాంటి చిత్తు కాగితాల్ని వాళ్లు ఎస్టిమేట్స్‌గా ఊహించుకొని దానిలోనే ఈ రు. 1344 కోట్ల ఎస్టిమేట్ వుందని చెప్పి ఆ చిత్తు కాగితాల్ని బైండ్ చేయించుకొచ్చి ఈ చిత్తు కాగితాలబుక్కే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎస్టిమేట్ అంటూ రు. 1344 కోట్లని చూపించే ప్రయత్నం చేశారు. అది చాలా దురదృష్టకరం. అధ్యక్షా, ఒక ఎస్టిమేటేమో రు. 936 కోట్లకు లైన్ ఎస్టిమేట్‌తో వుంది. ఇంకొక ఎస్టిమేట్ రు. 1757 కోట్లది వుంది. వారు దాని తేడా తెలియక వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు కాని అందులో ఎటువంటి ఆధారాలు లేవని నేను వారికి విన్నవించుకుంటున్నాను. అధ్యక్షా,EPC is a system. ఇ పి సి సిస్టంలో ..... సాధారణంగా ఏ ఇ

ఎస్టిమేట్ వేయడం జరుగుతుంది. ఆ ఎస్టిమేట్ వేయడానికి ఏ ఆరు నెలలకో, తొమ్మిది నెలలకో పూర్తవుతుంది. వేసిన తరువాత దానికి అప్రూవల్ ఇచ్చి టెండర్లు పిలవాలంటే రెండు మూడు సంవత్సరాలు పడుతుంది. దాదాపు 45 లక్షల నుండి 65 లక్షల ఎకరాలకు ఈ ఐదు సంవత్సరాల్లో ఆయకట్టు కల్పించడం కోసం రు. 46 వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు తీసుకురావాలన్న ఉద్దేశంతో వున్నప్పుడు ఇప్పుడు పెద్దయెత్తున ప్రాజెక్టులు తీసుకుంటున్నప్పుడు ఇ పి సి కావాలని ప్రభుత్వం సెలెక్ట్ చేసింది. ఈ ఈ పి సి కూడా గతంలో తెలుగుదేశం హయాములోనే వుండింది. ఆ ఈ పి సి లో కొంత అసౌకర్యం వుంది. కొంత మంచితనం వుంది. అంతేకాకుండా రివైజ్డ్ ఎస్టిమేట్స్ వుండవు. తరువత ఎస్కలేషన్ వుండదు. ఇవన్నీ వుంటాయని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. వారు ఎన్నో ఆరోపణలు చేశారు. అందులో ఒకటి ఎంత నవ్వు వస్తుందంటే సబ్ కాంట్రాక్టర్స్ వ్యవస్త గురించి వారు మాట్లాడారు. తెలుగుదేశం హయాములో చంద్ర బాబు నాయుడు గారి ప్రభుత్వమే ఒక జి ఒ సృష్టించి, ఆ జి ఒ ద్వారా మెయిన్ కాంట్రాక్టర్ దగ్గర ఏ సబ్ కాంట్రాక్టర్ అయినా పని చేస్తే అందులో 50 శాతం వర్క్ సబ్ కాంట్రాక్టర్‌కు దఖలు పరుస్తూ..... అంటే అతనికి ఎక్స్‌పిరియన్స్ వచ్చే విధంగా ఆర్డర్ ఇచ్చారు. అలాంటి వారు సబ్ కాంట్రాక్టర్ వ్యవస్త గురించి మాట్లాడుతున్నారు. అట్లానే అధ్యక్షా, చాలా బాధాకరం. నిధులు లేకపోయినా ముఖ్య మంత్రి గారు చాలా దృఢచిత్తంతో వున్నారు. నిధుల లేమి వుందన్న వుద్దేశంతో మా ఆర్థిక మంత్రి గారు ముఖ్య మంత్రి గారు పదేపదే డెప్యూటీ చైర్మన్, ఫైనాన్స్ కమీషన్ గారిని, తరువాత ఫైనాన్స్ మినిస్టర్ గారికి AIBP క్రింద నిధులు ఇవ్వండని రెప్రజెంట్ చేశారు. ఎంతో సిగ్గు చేటైన విషయమంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు సిగ్గుతో తలవంచుకోవాలి. రావుల చంద్ర శేఖర్ రెడ్డి గారు రాజ్యసభలో మాట్లాడుతూ AIBP క్రింద ఈ రాష్ట్రానికి నిధులు ఇవ్వవద్దని కేటగేరికల్‌గా చెప్పారు. దయచేసి మీరు ఒకసారి పార్లమెంటు రికార్డులు చూడండి. మీ పార్లమెంటు సభ్యుడు ఈ రాష్ట్రానికి నిధులు ఇవ్వవద్దని చెప్పాడండీ..... మీ ఊహ ఏ విధంగా వుందంటే ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలనుకుంటున్నారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్పీకర్‌సర్, మా యొక్క గౌరవ సభ్యులు రాజ్యసభలో రెయిజ్ చేసినప్పుడు మీరుఏవిధంగా రెయిజ్ చేస్తున్నారు? Under what rules? Why are you raising this issue in Parliament? ఇది స్టేట్‌సబ్జెక్ట్ కాబట్టి ఇక్కడ ఏ విధంగా రెయిజ్ చేస్తారన్న దానికి క్లారిఫికేషన్ ఇవ్వడానికి AIBP ఫండ్స్ కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయి వున్నాయనిఅందువల్ల I am raising this issue అని వారు చెప్పారు తప్ప ఇవ్వకూడదని చెప్పి ఎన్నడూ అనలేదు. ఎప్పుడూ అనం కూడా. మేము కూడా కావాలనే కోరుకుంటాము. AIBP ఫండ్స్‌లో కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క ఫండ్స్ ఇన్‌వాల్వ్ అయి వున్నాయి కనుక I am rising this issue అని వారు చెప్పిన దానిని మిస్‌కోట్ చేస్తున్నారు. This is what I want to clarify this House సార్.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సార్, AIBP మాట వచ్చింది కాబట్టి నేను చెప్పకతప్పదు. మేము ఈ మధ్య ముఖ్యమంత్రి గారితో పాటు ఢిల్లీ వెళ్లి నప్పుడు తెలిసిందేమిటంటే గత ప్రభుత్వ నిర్వాకం వల్ల 1997 నుండి కూడా ఈ రాష్ట్రానికి వచ్చిన AIBP గ్రాంటు వాడకపోవటం వల్ల ప్లానింగ్ కమీషన్ మన రాష్ట్రం యొక్క ప్లాన్ సైజ్‌ను కట్ చేసింది. ఇరిగేషన్ మీద, వ్యవసాయం మీద, వ్యవసాయదారుల మీద ఈ ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యం కారణంగానే వాళ్ల ప్రభుత్వంలో AIBP గ్రాంటును పూర్తిగా వాడుకోలేకపోవడం జరిగిందనడానికి ఇది ఒక చక్కని నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇంతకంటే నిదర్శనం మరొకటి అక్కర లేదు. వాళ్లు ఏమి చెప్పారంటే

మళ్లీ మీరు కాని, ఏ.ఐ.బి.పిని రివైవ్ చేసుకోవాలంటే ..... ముఖ్యమంత్రి గారు ప్లానింగ్ కమీషన్‌ను కలిసిన తరువాత ఎ.ఐ.బి.పిని రివైవ్ చేస్తామని చెప్పారండి.

ఈ రాష్ట్రంలో వారు అధికారంలో ఉండగా నిధులు రాబట్టలేకపోయారు. ఇంతెందుకు సార్ దరిద్ర్యం ఏమిటంటే 75 కోట్ల రూపాయల ఫండ్స్ రాష్ట్రానికి వస్తే (మైక్ కట్ చేయబడింది)

డా.డి.ఎల్. రవీంద్రా రెడి: సార్, రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టి ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖ మంత్రి గారు పెద్ద ఎత్తు న కేంద్రప్రభుత్వం నుండి నిధులు తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంటే మీరేమో మీ రాజ్యసభ సభ్యుల ద్వారా పార్లమెంట్‌లో ఏ.ఐ.బి.పి నిధులు రాకుండా ప్రయత్నం చేస్తున్నారంటే ఇంతకంటే సిగ్గుచేటైన విషయం, ఇంతకంటే ఘోరమైన విషయం దయచేసి ఇంకొక ఉంటుందేమో ఆలోచించవలసిన అవసరం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: He is completing.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్ః దేవేందర్‌గౌడ్ గారూ.... మీరు మాట్లాడండి. కాని సబ్జెక్ట్‌డీవియేట్ కాకుండా మాట్లాడండి. ఇంతకు ముందు మినిస్టర్ గారు AIBP గురించి ప్రస్తావిస్తే అలౌ చేశాను. ఆ తరువాత వారు డీవియేట్ అయినప్పుడు మినిస్టర్ అయినప్పటికీ మైక్ కట్ చేయడం జరిగింది. కాబట్టి డీవియేషన్ లేకుండా మాట్లాడండి.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Devender Goud garu, before you get on to the subject you kindly advise your members at the back that when they address the Chair let them be in a more restrained manner. Otherwise, you will compelling me to name them. I have been observing it for a while. As and when opportunity is there I am giving it to all the members. But, you cannot force the Chair. It is only cautioning all of them. It is not proper. You cannot compel the Chair like that. Devender Goud garu, this is what I want to impress upon them. You please advise your Members that it is not proper. As far as AIBP funds are concerned I allowed. When he deviated the mike was cut even for the Minister. The mike was disconnected even for the Minister. Do not get into argument with the Chair.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్, ఏ.ఐ.బి.పి ఫండ్స్ గురించి కొంత చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కొత్తగా ఇవ్వాళ రాలేదు. 1989-94 లో ఒకసారి చూడమనండి. ఇదే ఏ.ఐ.బి.పి, వరల్డ్ బ్యాంక్ యాడెడ్ ప్రాజెక్ట్స్ అన్నీ లాప్స్ అయిపోయాయని చెబితే అవి తీసుకొచ్చి మళ్లీ మేము ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్.2 కంప్లీట్ చేశాము. అధ్యక్షా, ఇవ్వాళ వీరు ఈవిధంగా మాట్లాడుతున్నారు. ఇవ్వాళనే వీరు వచ్చి సర్వం అంతా వారే చేసినట్లు మాట్లాడుతున్నారు. Let them go back. ఇవ్వాళ అన్ని ఫండ్స్ కూడా దానికి డైవర్ట్ చేస్తున్నారు. ఎందుకంటే, కరెప్షన్ కొరకు. దీనిలో హాయిగా డబ్బులు ఉన్నాయని చెప్పి ప్రాజెక్టుల ముసుగులో మీరు చేస్తున్న తతంగం ఇది.

మ.2.00

మీరు ఇవన్నీ చేశారా? is it the first time? ఈరోజు కొత్తగా మాట్లాడుతున్నారు. ఎఐబిపి ఫండ్స్‌కు సంబంధించి వరల్డ్ బ్యాంకు కూడా కామెంట్ చేసింది, అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా కామెంట్ చేసింది. ఇవన్నీ ల్యాప్స్ అయిపోతున్నాయంటే , వాటిని మేము రివైజ్ చేసుకుని ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ – 2 ను కంప్లీట్ చేశాం . ఆ కాలువలు అవన్నీ చేసిందెవరు? వీళ్లు ఈరోజు కొత్తగా మాట్లాడుతున్నారు.

MR. SPEAKER: You made your point. Let D. L. Ravindra Reddy speak.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నా సమాధానంలో అన్ని విషయాలు పూర్తిగా, వివరంగా చెప్పాలని అనుకున్నాను. మధ్యలో ఈ ప్రస్తావన వచ్చింది. ఈ ప్రస్తావన రాగానే మిత్రులు దేవేందర్‌గౌడు గారు మాట్లాడుతూ, అదేదో రాష్ట్ర సబ్జెక్ట్ కాబట్టి పార్లమెంటులో ప్రస్తావించడానికి అవకాశం లేదు కాబట్టి మా వాళ్లు ఎఐబిపి గురించి మెన్షన్ చేసి ఈ మాట చెప్పారని వారే ఒప్పుకుంటున్నారు. It is on record. Please go into that. That is what I exactly wanted to say in this august House. వాళ్లు ఏమి చేశారు - There is a letter by the Members to the Speaker. What did they mention? They mentioned the Hon'ble Chairman, Rajya Sabha about large-scale corruption in tendering process of irrigation projects in Andhra Pradesh. It says. Respected Sir, the funds provided by Government of India to the Government of Andhra Pradesh for irrigation projects are being misused and there are irregularities and corruption in AIBP funds are part apart from the funds received from the external agencies with the guarantee provided by Government of India are involved. In view of large-scale corruption and misuse of public money and blatant misuse of the power and urgency in this matter we may be permitted to raise this issue in the House by suspending the Question Hour.

(Interruptions)

Yes. I am coming to that. I am coming to that. This is not supposed to be. ఏమి నోటీసు ఇచ్చారు , ఎఐబిపి ఫండ్స్ మిస్యూజ్ అయినట్లుగా నోటీసు ఇచ్చారు. ఈరోజు పత్రికలలో వచ్చిందేమంటే ఎల్లంపల్లిపై పార్లమెంటులో ప్రతిధ్వని అని వచ్చింది. వీళ్లు ఏ స్థాయికి దిగజారి మాట్లాడారో చెప్పడానికే నేను నిలబడ్డాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయం పార్లమెంటులో ప్రస్తావించడానికి అవకాశం రాదు కాబట్టి ప్రభుత్వం ఎఐబిపి క్రింద తీసుకునే నిధులు మిస్యూజ్ అవుతున్నాయనే నెపంతో అనవసరమైన ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా నోటీసు ఇవ్వడం చాలా దారుణం . అసలు ఎల్లంపల్లి ప్రాజెక్టును ఇంతవరకు ఎఐబిపి క్రింద పెట్టలేదు . ఎల్లంపల్లికి ఇప్పటివరకు అయిన ఖర్చును ఏ ఎక్స్‌టర్నల్ ఏజన్సీ నుంచీ తీసుకోలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇప్పటి వరకు అయిన ఖర్చుకు కేవలం రాష్ట్ర ప్రభుత్వమే తమ నిధులను కేటాయిస్తే , దాన్ని వక్రీకరించి, దీన్ని అవకాశంగా తీసుకుని ప్రచారం చేయడానికి ఈ రకమైన కార్యక్రమాలు చేస్తే ఇది రాష్ట్ర ప్రయోజనాలకు కూడా వెన్నుపోటు పొడిచే విషయం కాదా అని అడుగుతున్నాను. They should not do like this. ఈ రకంగా పార్లమెంటులో ప్రస్తావిస్తూ రాష్ట్రానికి నిధులు రాకుండా ప్రయత్నం చేస్తున్నారు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : సార్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టును కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అది మీకు కూడా తెలుసు, రూ. 600 కోట్ల తో ఆ ప్రాజెక్టును కట్టాం . అయితే గౌడుగారు మాట్లాడుతూ దానికి ఎఐబిపి క్రింద రూ. 900 కోట్లు తెచ్చి లైన్ చేశామంటున్నారు. అసలు వాళ్లు దేంట్లో కూడా శ్రద్ధ తీసుకోలేదు. ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులకు సంబంధించి ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తప్ప ఎవరి వల్లా

జరగలేదు. ఒక్క ఎన్.టి.ఆర్ గారు మాత్రం తెలుగు గంగ ప్రాజెక్టును మొదలుపెట్టారు గాని దానికి చంద్ర బాబు నాయుడు గారు గండికొట్టారు.

అధ్యక్షా, 30వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణం అమలు జరిగే తీరుతెన్నులు, ప్రోగ్రెస్ ఎలా వుంది, అందులో ఏమైనా లోటుపాట్లున్నాయా, క్వాలిటీవైజ్ ఏవైనా సమస్యలున్నాయా అని మన ముఖ్యమంత్రి గారు తరచూ రెవ్యూ చేస్తున్నారు. ఆ రెవ్యూ చేసే కార్యక్రమంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయం వచ్చింది. ఎల్లంపల్లికి ప్రాజెక్టుకు సంబంధించి 31.7.2005 నాడు ఈనాడు పేపర్లో వచ్చింది. తర్వాత వివిధ రకాల ఆరో పణలు కూడా వుంటే వాటన్నింటినీ కలిపి ఎంక్వైరీ చేయడానికి ఎంక్వైరీ ఆఫీసర్ గా రాజశేఖర్, డైరెక్టర్-ప్రాజెక్ట్స్ ను వేశారు. రాజశేఖర్‌గారు ఎంక్వైరీ చేసి ముఖ్యమంత్రిగారికి ఒక రిపోర్టును సమర్పించారు. ఈ రిపోర్టును చదివిన తర్వాత కూడా ఇంకా ప్రతిపక్ష నాయకులకు అనుమానాలు వస్తున్నాయంటే నాకు ఆశ్చర్యంగా వుంది. ఎస్.ఇ. ఇంటర్నల్ బెంచ్ మార్క్ కంప్యూటర్‌లో పెట్టారా, ఎంత పెట్టారు అనే తదితర విషయాల గురించి వాళ్లు అనుమానాలు వ్యక్తం చేస్తుంటే నిజంగా నాకు ఆశ్చర్యంగావుంది. The Circle Office is in a totally chaotic state with no distribution of work among the staff because of rivalry between the S.E, Mr. Visweswara Rao and the Superintendent, Mr. Satyanarayana. ఇంకొకటి కూడా చెప్పారు. The rivalry has come to such a stage where one member filed a complaint against a colleague to the A.P. Commission for SCs/STs on the grounds of physical harassment and abuse in the caste name. The Superintendent and the S.E who hailed from the same village, Manthani fell into dispute because of the personal episode అని కూడా వుంది. ఈ ఎస్.ఇ. గారికి ఫైళ్లను సంకలో పెట్టుకుని పోయే అలవాటుందని అంటున్నారు. ఆయన మనస్తత్వం ఏమిటో మనకు తెలియదు the present S.E, Mr. Visweswara Rao - Even during the inspection it was very evident that Mr. Visweswara Rao still bore grudge against the five staff members especially so, against the Superintendent. On the day of inspection too there are open arguments between the two.. అని ఈవిధంగా అన్నీ డీటెయిల్డ్‌గా రాజశేఖర్‌గారు ఎంక్వైరీ చేసి సి.ఎం . గారికి ఒక రిపోర్టు సబ్‌మిట్ చేశారు. అందులో క్లియర్‌కట్‌గా చెప్పారు, ఆఫీసులో కంట్రాడిక్షన్స్ వున్నాయి, ఒకరంటే ఒకరికి పడకపోవడం వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతు న్నాయి, ప్రాజెక్టు అభివృద్ధిలో తప్పులు జరుగుతున్నాయని చెబితే ముఖ్యమంత్రిగారు సంబంధిత ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అధ్యక్షా, మీ దృష్టికి, ఈ సభ దృష్టికి మరి కొన్ని విషయాలను తీసుకరావాలనుకుంటున్నాను. 31.7.2005 నాడు ఎలా పేపర్‌లో వచ్చిన దాని మీద స్పందించి ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారో , పులిచింతల విషయాన్ని తమ్మినేని వీరభద్రం గారు రెఫర్ చేశారు, అలాగే ఈ పులిచింతల మీద ఈనాడు పేపరులో వచ్చిన వార్తల ఆధారంగా స్పందించి ముఖ్యమంత్రిగారు ఒక ఎంక్వైరి ఆఫీసర్‌ను వేశారు. వాస్తవాలు ఏమిటి, అక్కడి పరిస్థితులను పరిశీలించి రిపోర్టు ఇవ్వమని చెప్పారు. అందులో ఎంక్వైరీ ఆఫీసర్ పరిశీలించి ఇపిసి సిస్టంలో the contractor has every right to change the design అని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఆవిధంగా డిజైను ఛేంజ్ చేయడం వల్ల ప్రాజెక్టుకు ఎటువంటి నష్టం, ముప్పు వాటిల్లదని చెప్పడం జరిగింది. అది ఒక్కటే కాదు, గండికోట టన్నెల్ విషయం పేపర్లో వస్తే ముఖ్యమంత్రిగారు స్పందించి ఒక ఎంక్వైరీ ఆఫీసరును వేసి రిపోర్టు తెప్పించుకుని ఆ టెండర్లను క్యాన్సిల్ చేసిన ఘనత మా ముఖ్యమంత్రిగారికి, మా ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిగారు 11వ శాసనసభలో సభ్యులుగా వున్నారు. మా కెసి కెనాలు ఆధునీకరణలో భాగమైన అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, అలాగే

లింక్ కెనాలు లో  ఎస్టిమేట్స్‌ను రూ. 70 కోట్ల నుంచి రూ. 120 కోట్లకు రివైజ్ చేయడమే గాకుండా అప్పటి సదరు శాసనసభ్యుడు రూ. 20 కోట్లు  ముడుపులు తీసుకున్నారని చెప్పి వివిధ వార్తా పత్రికలలో వచ్చింది.  ఆ డబ్బులతో  సదరు శాసనసభ్యుడు ఊటీలో బంగ్లా కూడా కట్టాడని వివిధ వార్తా పత్రికలలో వచ్చింది.   అధ్యక్షా, మా బాధ ఏమంటే మేము  కె సి కెనాలు ఆయకట్టు క్రింద వుండే వాళ్లం  . కెసి కెనాలు క్రింద వున్న ఆయకట్టు కు నీరు రావాలంటే అలగనూరు రిజర్వాయర్‌లో నీళ్లుండాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి ః  సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ .

మిస్టర్ స్పీకర్ ః  జనార్ధన్ రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అవసరం లేదు.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి ః  అధ్యక్షా,  తెలుగుదేశం ప్రభుత్వం తన పది సంవత్సరాల కాలంలో  నీటిపా రుదల రంగంలో అప్పుడున్న ఇపిసి సిస్టంను అడ్డం పెట్టుకుని  ఏవిధంగా దోపిడీ చేసి కోట్లు గడించారన్నది ఎవి డెన్స్‌తో సహా వున్నాయి.  ఇప్పుడు దాని లోతుల్లోకి పోవడం లేదు.

మ .2.10

(అంతరాయం)

ఇంకా ప్రతిపక్ష నాయకులు ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా  అధికారులను తప్పు పట్టే విధంగా ప్రాజెక్టులు రాకుండా అడ్డుకోవాలని మాట్లాడారు.  ఒక సభ్యుడు మాట్లాడుతూ సండే అగ్రిమెంట్ చేయవచ్చా అని అన్నారు. The contract is between the contractor and the S.E. క్లియర్‌కట్‌గా ఉంది.  S.E. can do it on Sunday.  There is nothing wrong.  Even the S.E. can ask his staff to be present on Sunday if he desires to do so.  దానిని ఒక ఇష్యూగా  చేసి ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మాట్లాడారు.   ఏ అధికారి కాని ఉన్న రూల్ ప్రకారం పని చేస్తూ ఉంటే పని చేయవద్దని చెప్పే పద్ధతిలో  వీరు ఉన్నారంటే చాలా బాధాకరము.   ఇంకొక సభ్యుడు  29వ తేది స్టాంప్ పేపర్ కొనడం తప్పు అని అన్నారు. మామూలుగా నెట్‌లో ఎల్ 1 వచ్చిన తరువాత న్యాచురల్‌గా..........

(అంతరాయం)

MR.SPEAKER: Let there be order in the House.  Please sit down. మీరు ఈ విధంగా ఇంటరప్ట్ చేస్తూ పోతే ఎలా? He is on the subject.  There is no deviation. Floor Leaders may kindly advise their members.  It is not proper.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డిః జనరల్‌గా టెండర్సు, మాన్యువల్ టెండర్స్, ఇ – ప్రొక్యూర్‌మెంట్ ఎల్ 1కు తెలుస్తుంది.   ఎల్1 తెలిసినప్పుడు  స్టాంప్ పేపర్సు కొంటే తప్పు ఏమిటి?   ఎందుకు కొనకూడదని ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నాను.  దీనిని భూతద్దంలో చూపే ప్రయత్నం చేస్తున్నారు.    కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా  గత పదిహేను రోజులుగా చర్చ చేస్తున్నారు.   లేని డాక్యుమెంట్‌ను ఒక చెత్త కాగితం తీసుకువచ్చి రు.1344 కోట్లకు ఎస్టిమేటు ఉంది.  ఈ రు.1757 కోట్లకు ఏమి మార్పులు లేకుండా  ఎస్టిమేటు పెట్టారని అన్నారు.   చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఔకు రిజర్వాయరు 1 టిఎమ్‌సి కెపాసిటీ  రు.100 కోట్లు ఖర్చుతో చేపట్టారు.  రు.8 కోట్లు  ఎస్టిమేటులో ఉంది. రు.80 కోట్లు ఎలా చేశారని అన్నారు.  1 టిఎమ్‌సికి రు.100 కోట్లు ఖర్చు అయితే  16 ట్యాంక్సుకు, వేరియస్ ప్లేసులలో వేరియస్ ఫ్లోస్ రావాలంటే

రు.83 కోట్లు ఖర్చు కాదా? దీనిని అర్థం చేసుకోవాలి. డయామీటరు పైపు మందం ఎలా పెరుగుతుంది? 16 ఎమ్ఎమ్ నుండి 22 ఎమ్ఎమ్ వరకు స్లోగా పెరుగుతుంది. దానికి అయ్యే ఖర్చు రు.78 కోట్లు ట్యాంక్సు అని అన్నారు. కెనాల్ సిస్టమ్‌కు రు.38 కోట్లు సెర్ఫ్ ప్రొటెక్షన్ కు రు. 22 కోట్లు , బేసిక్‌గా కాంటెంప్లేటెడ్ 1లక్షా 36 వేల ఎకరాల దానిని 2 లక్షల ఎకరాలకు పెంచారు. దానికి పవర్ ప్రొవిజన్ పెట్టాలి. 113 మెగావాట్సు నుండి 134 మెగావాట్సు కావాలని అన్నారు. దీనికి రు.40 కోట్లు అవుతుంది. ఇవన్నీ కలిపి రు.359 కోట్లు అవుతుంది. దీనిలో ఎటువంటి తప్పులు లేవు. లేని ఎస్టిమేటు ఊహించుకొని ప్రాజెక్టు రాకూడదని, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతానికి రాకూడదని తప్పు వారు చేసే ఆరోపణలో ఎటువంటి పస లేదు. చంద్రబాబుగారు ఇంకా అధికారంలో ఉన్నట్టుగా ఊహించుకుంటున్నారు. ఆయన ఇంకా అధికారంలో ఉంటే మనందరం త్రాగడానికి నీళ్లు లేక చనిపోయే పరిస్థితి ఉండేది. 2002-3లో వాటర్ రెగ్యులేషన్ చేతకాక శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో, కృష్ణా , డెల్టాలకు నీళ్లు ఇచ్చే విధంగా పరిస్థితులు కల్పించే ఆయకట్టుకు నీళ్లు ఇస్తూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. కాని విద్యుత్ ఉత్పత్తి చేసిన ఇరిగేషనుకు ఉపయోగించకుండా ఆ నీటిని సముద్రంలోకి వదిలారు. 2004లో వర్షపాతం తక్కువైనా అన్ని రిజర్వాయర్‌ల నుండి నీరు మూడు ప్రాంతాల వారికి పంపిణీ చేస్తూ న్యాయం కలిగేలా చేసిన ఘనత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారికే దక్కుతుంది. Probably Telugu Desam people may not digest it. చరిత్రలో ఎప్పుడూ లేదు. శ్రీశైలం రిజర్వాయర్‌లో 860 అడుగుల నీరు ఉంది. బెటర్ వాటర్ మేనేజ్‌మెంట్ తెలుసుకోవాలి. నీటిపారుదల రంగంలో , విద్యుచ్ఛక్తి రంగంలో అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది. మంత్రిగారు డీటెయిల్డు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దురదృష్టవశాత్తు మా మిత్ర పక్షాలు కూడా వారి ప్రధాన ప్రతిపక్షం యొక్క చిత్తు కాగితాలకు కొంత భ్రమ పడ్డారేమో. మా మంత్రిగారు రిప్లైలో క్లియర్‌గా ది ఆనరబుల్ మెంబర్ అంటే దేవేందర్‌గౌడ్‌గారు
relied heavily on the letter written by S.E. to Principal Secretary.

(అంతరాయం)

SRI D.NARENDRA KUMAR: Sir, point of order.

మిస్టర్ స్పీకర్: నేను ఒకసారి చెప్పాను. It is not allowed. You are not allowed, Narendra Kumar Garu. I do not see any deviation here. There is no need for point of order. In the time given to him, he is completing.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి: 217 దయచేసి పేరా 8లో మంత్రిగారి రిప్లై చదవండి. దానిలో క్లియర్‌గా చెప్పారు. "The Hon'ble Member relied heavily on the letter written by the S.E....this is in the background of a news item appeared in Eenadu newspaper on 31.7.2005. Even a cursory glance at the contents of the letter reveal many inconsistencies." నేను ముందే చెప్పాను. The estimate for Rs.1344.5 crores does not exist at all. ఊహాజనితంగా సైకోపెడిక్, మెగలోమానిస్‌లాగా ఊహించుకొన్న ప్రశ్నలకు ప్రభుత్వం జవాబు ఇవ్వాలంటే ఎలా ఇస్తుంది. టెండర్ డాక్యుమెంట్‌కు.......

(అంతరాయం)

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

MR.SPEAKER: He is raising an issue as a party member. It is not Government version. If you have your objections, you can speak after Government's reply.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డిః వారు అవకాశం ఇవ్వమని అడిగారు ఎలాగూ ఇస్తారు. అప్పుడు మాట్లాడమనండి.

మ.2.20

DR. N.JANARDHAN REDDY: Let them place the record in the House, Sir.

MR. SPEAKER: I have made the issue very clear. It is not the Government version. It is only a party member who is speaking. Wait for the Government version to come. I have set the record very straight now. He is speaking as a member of the party. ప్రభుత్వ వర్షన్ అయితే దాంట్లో మీరు అబ్జక్షన్ చెప్పవచ్చు. మెంబర్ టు మెంబర్ క్లారిఫికేషన్ అంటే ఎట్లా? Let him complete. There cannot be a point of order when he is talking on the subject. గవర్నమెంట్ మాట్లాడేటప్పుడు మీకు అభ్యంతరాలుంటే చెప్పవచ్చు. ఈ విధంగా కంటిన్యూ చేస్తే the debate will not go on. I am sorry. Please resume your seats. డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు పూర్తి చెయ్యండి మీరు.

DR. N.JANARDHAN REDDY: I am on a point of order, Sir.

MR.SPEAKER: What is this? ఇటూ అటూ ఇటూ అటూ.... ఇలాగే ఈ హౌస్ కొనసాగాలా? Let him complete his version. Minister will reply. It cannot go on this.

(INTERRUPTIONS)

This is not a good practice. వారి వర్షన్ వారు చెబుతున్నారు. ఆ తరువాత ప్రభుత్వం చెబుతుంది. తరువాత if you have any objection, you raise it. I cannot go on explaining the same thing to each and every member. ఒకసారి సభకు చెబితే అందరికీ చెప్పినట్లే whether your or somebody else. He is talking as a member of the Congress Party. వారి వర్షన్‌ని చెప్పనివ్వండి. మీ వర్షన్ మీరు చెప్పారు. గవర్నమెంట్ వర్షన్ వచ్చాకా you will definitely have opportunity for clarifications. మీకు సమయం వస్తుంది. మీ అభ్యంతరాలు, ఆబ్జెక్షన్స్ అప్పుడు చెప్పండి. Your cannot go on interrupting. There cannot be a debate between a member and a member, and clarifications between a member and a member. I am making myself so clear.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి: అధ్యక్షా, నిజం చెబితే వారికి ఉలుకెందుకో నాకు అర్థం కావడం లేదు. నిజం చెబితే ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. సార్, బేసిక్‌గా some of the arguments ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: I am making the records so clear. మీకు ఏమైనా అభ్యంతరాలుంటే మినిస్టర్ గారి రిప్లై తరువాత చెప్పండి. Member to Member, we cannot go on like this. He is putting his argument. Wait for the Government's reply. After that you will be given an opportunity.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి: సార్, బేసిక్‌గా ఈ శాసనసభలో దాదాపు పది, పన్నెండు గంటలు సభా సమయాన్ని దుర్వినియోగానికి కారకులు తెలుగుదేశం పార్టీ వాళ్లు. ఈ శాసనసభలో సమయాన్ని సద్వినియోగం చేసుకోవలసింది పోయి దుర్వినియోగం చేసుకొని మొత్తం మీద వాళ్లు .....

మిస్టర్ స్పీకర్ : పూర్తి చెయ్యండి.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి : ఓన్లీ 2 పాయింట్స్ సార్. ఒకటేమో, they have relied mainly on one letter written by S.E. on 31.7.05 based on a newspaper report. దాని నుండి రు. 1344 కోట్లకు టెండర్ డాక్యుమెంట్ ఇచ్చారు. ఈ రెండు పాయింట్లు తప్పితే ఇంకేమి పాయింట్స్ లేవు. ఆ రు. 1344కోట్లు అని వాళ్లు చూపించే డాక్యుమెంట్ కవర్‌లో పెట్టారో, ఎక్కడ పెట్టారో నాకు తెలియదు కాది ఏ స్టేజ్‌లో ఎస్టిమేట్ లేదని ప్రభుత్వం చెబుతుంటే, దానిని ఆధారం చేసుకొని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఎప్పుడైనా న్యూస్ పేపర్‌లో వచ్చిన దానిపై ఎంక్వయిరీ చేయించారా? నీటిపారుదల రంగంలో పది సంవత్సరాలలో ఎన్నో కథనాలు వచ్చాయి. ఎన్నో వేల కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని పేపర్లలో వచ్చాయి. ఎప్పుడూ కూడా వాళ్లు ఎంక్వయిరీ చేయించలేదు. అదే మా ముఖ్యమంత్రి గారు తక్షణమే ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకున్నారు. అధ్యక్షా, నేను ఒకటే పాయింట్ చెబుతున్నాను. వాళ్లు ఫైల్స్ చూడాలని అంటున్నారు. ఫైల్స్‌లో ఏమి ఉంది? Letter written by the S.E. to the Principal Secretary. It had to be routed through the C.E. అది కూడా చెయ్యలేదు ఆ ఎస్.ఇ. The letter is purported to have been written to the Principal Secretary. లెటరు ఒక చిత్తు కాగితంలో రు. 1344 కోట్ల మేరకు ఎస్టిమేషన్ వేసిన డాక్యుమెంట్ తప్పితే వారి దగ్గర ఏ ఆధారాలు లేవు. ఊరికే సభా సమయాన్ని వృధా చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రాజెక్టులకు ఎందుకు అడ్డం పడుతున్నారని వారిని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వ హయాంలో సి.యం రిలీఫ్ ఫండ్ ....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

సి.యం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం అయితే ఎంక్వయిరీ చేసిన పాపాన్న పోలేదు. సి.యం ఆఫీసు నుండి పేద ప్రజలకిచ్చే సి.యం రిలీఫ్ ఫండ్ నుండి డబ్బు దుర్వినియోగం చేస్తే దాని మీద ఎంక్వయిరీ చేయించలేదు. పి.యం రిలీఫ్ నుండి డబ్బు రాకుండా పోయింది మన రాష్ట్రానికి Because of the mistake committed by the then Government, మనకు పి.యం ఆఫీసు నుండి డబ్బు రాలేదు. మళ్లీ మా ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తే ఇప్పుడు వచ్చింది. అంత దరిద్ర్యంగా పేద పేషెంట్లకు ఇచ్చే డబ్బును దుర్వినియోగం చేసి వాళ్ల పొట్టలను పెంచుకున్నారంటే అది వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎటువంటి అవకతవకలు లేవు. ఈ ప్రాజెక్టులో అన్ని రూల్స్ ప్రకారంగా జరిగాయి. అగ్రిమెంట్ ఎంటర్ కావడంలో, అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్‌లో, టెండర్ పిలవడంలో, ఆయకట్టును పెంచిన విలువ ఇవన్నీ ఐ.బి.యంలో పెట్టడం జరిగింది. దీనిని ప్రతిపక్షాలు మరొకసారి ఇష్యూ చెయ్యవద్దని మనవి చేస్తున్నాను. వారు చెప్పిన పాయింట్లు రెండే. అందులో పస లేదు. ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి ఫైల్స్ సభలో పెట్టవలసిన అవసరం లేదు. టెండర్లలో ఎటువంటి తప్పులు జరగలేదు. సి.యం రిలీఫ్ ఫండ్ మీద ఎంక్వయిరీ చేయలేని వ్యక్తులు మా మీద బురదజల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.

ప్రాజెక్టులు మనకు కావాలి. వారు వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నారు, నేను వెనుకబడిన ప్రాంతంలో ఉన్నాను. మూడు, నాలుగు సంవత్సరాలు పైర్లు లేక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడ్డాము. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం రాయలసీమ, తెలంగాణా, కోస్త ఆంధ్రా ప్రాంతాలని తేడా లేకుండా ఎక్కడ గ్రావిటీతో నీళ్లు వస్తాయో అక్కడ గ్రావిటీతో, ఎక్కడ లిఫ్ట్‌తో నీళ్లు వస్తాయో అక్కడ లిఫ్ట్ తో అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ ప్రయత్నంలో వారు *( తెలుగుదేశం పార్టీ సభ్యులు) భాగస్వాములు కాకపోయినా ఒక సామెత లాగ .. కనీసం వాళ్ల కుక్కను అయిన కట్టేసుకోమనండి. మేము అడుక్కునే వాళ్లము, వాళ్ల కుక్కను మా మీద ఎందుకు వదులుతున్నారని అడుగుతున్నాను. వారు సహకరించకపోయినా మేము ప్రాజెక్టులు చేస్తాము. దయచేసి అడ్డుపడవద్దు అని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 8,30 a.m. tomorrow, Tuesday the 21st Day of March, 2006.

(The House adjourned at 2.28 p.m.)